# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 328 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 12-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




ఆళ్లగడ్డలో గోవుల అక్రమ రవాణా గుట్టురట్టు



మహిళల గౌరవం, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది

## నటుడు విజయ్‌కు సీబీఐ సమన్లు.. ప్రచార వాహనం సీజ్

కరూర్ సభలో తొక్కిసలాట ఘటనపై సీబీఐ దర్యాప్తు ముమ్మరం



నటుడు విజయ్‌కు సమన్లు జారీ..

12న ఢిల్లీలో విచారణ

ఇప్పటికే పలువురు టీవీకే నేతలు, జిల్లా కలెక్టర్‌ను ప్రశ్నించిన సీబీఐ

## గుజరాత్‌లో ప్రధాని మోదీ పర్యటన.. ఆధ్యాత్మికత, అభివృద్ధి మరియు దౌత్యనీత



తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో మూడు రోజుల పాటు పర్యటన

## మదురోలా పుతిన్‌ను కూడా పట్టుకుంటారా?.. జెలెన్‌స్కీ వ్యాఖ్యలపై ట్రంప్ ఏమన్నారంటే..!



పుతిన్‌కు కూడా ఇదే గతి పట్టాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సూచన

జెలెన్‌స్కీ వ్యాఖ్యలను తోసిపుచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

# ఇకపై ఏటా ఉద్యోగాల జాతర.. జాబ్ క్యాలెండర్‌పై శ్రీధర్ బాబు ప్రకటన

తెలంగాణలో త్వరలోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ

ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న మంత్రి

గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని వెల్లడి

ఏటా ఏ నోటిఫికేషన్ ఎప్పుడొస్తుందో తెలిపేలా సమగ్ర క్యాలెండర్ ఉంటుందని స్పష్టీకరణ

తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని, అధికారిక ప్రకటనలనే విశ్వసించాలని నిరుద్యోగులకు సూచన



హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కీలక హామీ ఇచ్చారు. త్వరలోనే

# వరల్డ్ ఎకనామిక్ ఫోరం -2026 సదస్సులో తెలంగాణ రైజింగ్ 2047 విజన్

జనవరి 19 నుంచి 23 వరకు దావోస్‌లో జరగనుంది

"స్పిరిట్ ఆఫ్ డైలాగు అనే థీమ్‌తో వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2026 సమ్మిట్



హైదరాబాద్:రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పెట్టుబడులను సాధించడమే ధ్యేయంగా దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం (ప్రపంచ ఆర్థిక సదస్సు)-2026 సదస్సులో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను, దానికి అనుగుణంగా రూపొందించిన క్యూర్ , ప్యూర్ , రేర్ ప్రణాళికలను ప్రపంచానికి పరిచయం చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు నిర్దేశించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ముందుకు సాగుతోందని పునరుద్ఘాటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గడిచిన రెండేళ్లలో దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా రాష్ట్రానికి లభించిన పెట్టుబడి హామీలు, ప్రతిపాదనల పురోగతితో పాటు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2025లో ఆకర్షించిన పెట్టుబడులు ఇప్పటివరకు ఏ స్థాయిలో అమలయ్యాయనే అంశాలను ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణకు ఇప్పటికే ఉన్న బలాలు, సామర్థ్యాలను మరింతగా వినియోగించుకొని, మూడంచెల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసేలా రూపొందించిన క్యూర్ CURE, ప్యూర్ PURE, రేర్ RARE ప్రణాళికలను తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్ వేదికగా ప్రపంచానికి వివరిస్తుందని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. "స్పిరిట్ ఆఫ్ డైలాగు అనే థీమ్‌తో వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2026 సమ్మిట్ జనవరి 19 నుంచి 23 వరకు దావోస్‌లో జరగనుంది. గతంలో పెట్టుబడిదారులతో చేసుకున్న ఒప్పందాలను పునఃసమీక్షించి, వాటి అమలుపై ఫాలోఅప్ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ఇన్వెస్ట్మెంట్ గ్రౌండింగ్‌లో ఏవైనా సమస్యలు లేదా అడ్డంకులు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచిన ఆర్థిక వృద్ధి ప్రణాళికలు, ప్రతిపాదనలను ప్రపంచ దేశాల పెట్టుబడిదారులకు సమర్థవంతంగా చేరవేసేందుకు తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో విస్తృత స్థాయి సమావేశాలు, చర్చలు నిర్వహించనుంది.

## ఐ-ప్యాక్‌పై ఈడీ దాడులు 'రాజకీయ గూఢచర్యం' కేంద్రంపై మహువా మోయిత్రా నిప్పులు

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతిపక్షాలను భయపెట్టేందుకే సోదాలంటూ ధ్వజం

పార్టీ అంతర్గత సమాచారం దొంగిలించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారని ఆరోపణ

ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చర్యను సమర్థించిన టీఎంసీ ఎంపీ





## తమిళనాడుకు ఆరెంజ్ అలర్ట్.. ఏపీకీ వర్ష సూచన

నేటి మధ్యాహ్నం శ్రీలంక తీరం దాటనున్న వాయుగుండం

## సంక్రాంతి రష్... హైదరాబాద్-విజయవాడ మధ్య 10 స్పెషల్ రైళ్లు



సంక్రాంతి పండగ రద్దీ దృష్ట్యా 10 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, విజయవాడ మధ్య నడవనున్న సర్వీసులు

జనవరి 11 నుంచి 19 వరకు పలు తేదీల్లో రాకపోకలు

రిజర్వేషన్ లేని వారి కోసం అధికంగా జనరల్ బోగీలు

## నారా భువనేశ్వరికి మరో విశిష్ట పురస్కారం... గర్విస్తున్నానంటూ సీఎం చంద్రబాబు స్పందన



నారా భువనేశ్వరికి 'అవుట్‌స్టాండింగ్ డెయిలీ ప్రొఫెషనల్ల అవార్డు

మహిళా సాధికారతకు చేస్తున్న సేవలకు ప్రశంసలు

# నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియని వ్యక్తి జగన్: సీఎం చంద్రబాబు

- దేశంలోనే ఉద్యానవన రంగంలో అగ్రస్థానంలో ఉన్నాం
- నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా
- ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు
- 'ఏపీలో రానున్న రెండేళ్లలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించాం
- రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలను కోవడం తప్పా?



అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరును మరోసారి తప్పుబట్టారు సీఎం చంద్రబాబు. నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలు నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారని జగన్ పై నిప్పులు చెరిగారు చంద్రబాబు. 'ఏపీలో రానున్న రెండేళ్లలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించాం. దేశంలోనే ఉద్యానవన రంగంలో అగ్రస్థానంలో ఉన్నాం.

## అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు.. ఎవరూ లేని ప్రాంతంలో కడుతున్నారనే చెప్పారు



★ రాష్ట్ర ప్రయోజనాలను కూటమి ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న సజ్జల

★ లక్ష కోట్ల బడ్జెట్ సాధ్యం కాదని 2019లోనే జగన్ చెప్పారని వెల్లడి

★ అమరావతి టెండర్లను కొన్ని కంపెనీలకే ఇచ్చారని ఆరోపణ

అమరావతి: వైసీపీ అధినేత జగన్ ఎప్పుడూ అమరావతిని వ్యతిరేకించలేదని... అమరావతి రైతుల పక్షానే ఆయన మాట్లాడారని ఆ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను ఎలా దెబ్బతీస్తోందో ప్రజలు గమనించాలని కోరారు. చంద్రబాబు పాలన వల్ల ముఖ్యంగా రాయలసీమ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని

## బెంగళూరులో జగన్ బ్యాక్ ఆఫీస్.. కుట్రల కోసమేనన్న యనమల



- బెంగళూరును కుట్రల కేంద్రంగా మార్చారంటూ జగన్‌పై యనమల ఆరోపణలు
- అవినీతి కార్యకలాపాలకు బెంగళూరు ప్యాలెసే అడ్డా అని విమర్శ
- ఏడీఆర్ నివేదిక ప్రకారం వైసీపీ నేతల ఆస్తులు 600 శాతం పెరిగాయని వెల్లడి
- ఐదేళ్ల అవినీతితోనే వైసీపీ నేతలు సూపర్ రిచ్ క్లబ్‌లో చేరారని ఎద్దేవా

అఖండ భూమి

సోమవారం 12-01-2026

# సంక్రాంతి రష్... హైదరాబాద్-విజయవాడ మధ్య 10 స్పెషల్ రైళ్లు

## సంక్రాంతి పండగ రద్దీ దృష్ట్యా 10 ప్రత్యేక రైళ్లు

అమరావతి: సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. పండగ కోసం సొంత ఊళ్లకు వెళ్లేవారి సౌకర్యార్థం హైదరాబాద్ – విజయవాడ మధ్య మొత్తం 10 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రైళ్లు పండగకు ముందు, తర్వాత రోజుల్లో రాకపోకలు సాగించనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లలో ఛైర్ కార్ బోగీలతో పాటు జనరల్ బోగీలు కూడా ఉంటాయి. ముఖ్యంగా, రిజర్వేషన్ లేకుండా ప్రయాణించే వారిని దృష్టిలో ఉంచుకుని సగానికి పైగా జనరల్ బోగీలను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ఛైర్ కార్ బోగీలలో ప్రయాణించాలనుకునే వారు ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా ముందస్తుగా టికెట్లు రిజర్వేషన్ చేసుకోవచ్చు.

రైళ్ల షెడ్యూల్ వివరాలు:

హైదరాబాద్ నుంచి విజయవాడకు జనవరి 11, 12, 13, 18, 19 తేదీల్లో ఉదయం 6:10 గంటలకు రైలు బయలుదేరుతుంది. అదేవిధంగా, విజయవాడ నుంచి హైదరాబాద్‌కు జనవరి 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2:40 గంటలకు రైలు అందుబాటులో ఉంటుంది. సంక్రాంతి సమయంలో సాధారణ రైళ్లపై ఒత్తిడి తగ్గించేందుకే ఈ అదనపు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు.

# నారా భువనేశ్వరికి మరో విశిష్ట పురస్కారం... గర్విస్తున్నానంటూ సీఎం చంద్రబాబు స్పందన

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా భువనేశ్వరిపై ప్రశంసలు కురిపించారు. ఆమెకు మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాడి రైతుల అభ్యున్నతి, మహిళా సాధికారత కోసం భువనేశ్వరి చేస్తున్న కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ పురస్కారం ఆమెకు, ఆమె బృందానికి దక్కాల్సిన సరైన గుర్తింపు అని పేర్కొన్నారు. ఈ గౌరవం వెనుక ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది మంది పాడి రైతుల కృషి ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇండియన్ డెయిరీ అసోసియేషన్ (సౌత్ జోన్) నారా భువనేశ్వరికి 'అవుట్‌స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ల అవార్డును ప్రకటించింది. డెయిరీ రంగంలో ఆమె అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ అవార్డు అందుకోవడంపై భువనేశ్వరి స్పందించారు. తనకు ఈ గౌరవాన్ని అందించిన ఇండియన్ డెయిరీ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది మంది పాడి రైతులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. భారత డెయిరీ రంగం అభివృద్ధి, శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె మరోసారి స్పష్టం చేశారు.

# బెంగళూరులో జగన్ బ్యాక్ ఆఫీస్.. కుట్రల కోసమేనన్న యనమల

అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బెంగళూరులో మకాం వేయడంపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏపీలో కుట్రలు అమలు చేసేందుకే జగన్ బెంగళూరులో ఒక బ్యాక్ ఆఫీస్ ఏర్పాటు చేశారని, తన అవినీతి కార్యకలాపాలకు ఆ ప్యాలెస్‌ను కేంద్రంగా చేసుకున్నారని ఆరోపణలు చేశారు. జగన్ ప్రస్తుతం ఉంటున్న బెంగళూరు ఆయన జన్మస్థలం కాదని, సొంత నియోజకవర్గం అంతకంటే కాదని యనమల అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం లేదా హైదరాబాద్‌లోని లోటస్ పాండ్ నివాసం కానప్పుడు, యలహంక ప్యాలెస్‌లో ఎందుకు మకాం పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా జగన్ బెంగళూరు కేంద్రంగానే అనేక కుట్రలు, అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని యనమల ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అవినీతికి పాల్పడటం వల్లే జగన్ తో పాటు, వైసీపీ నేతల ఆస్తులు అమాంతం పెరిగిపోయాయని ఆయన విమర్శించారు. ఏడీఆర్ తాజా నివేదిక ప్రకారం వారి ఆస్తులు 600 శాతం పెరిగాయని ఆయన పేర్కొన్నారు. ఐదేళ్ల పాలనలో కూడబెట్టిన అవినీతి సంపద వల్లే వైసీపీ నేతలు 'నియో రిచ్ క్లబ్ల నుంచి 'వరల్డ్ సూపర్ రిచ్ క్లబ్ల స్థాయికి ఎదుగుతున్నారని యనమల ఎద్దేవా చేశారు. జగతి పబ్లికేషన్స్, భారతీ సిమెంట్స్ వంటి సంస్థలు జగన్ అవినీతికి పుట్టినవేనని ఆయన అభివర్ణించారు. ఈ అవినీతి సంపదతో బడుగు బలహీన వర్గాలను అణగదొక్కుతూ, ప్రజాస్వామ్యాన్ని కలుషితం చేస్తున్నారని యనమల ఆవేదన వ్యక్తం చేశారు.

# అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు.. ఎవరూ లేని ప్రాంతంలో కడుతున్నారనే చెప్పారు

మొదటి పేజి తరువాయి

కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను ఎలా దెబ్బతీస్తోందో ప్రజలు గమనించాలని కోరారు. చంద్రబాబు పాలన వల్ల ముఖ్యంగా రాయలసీమ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు చంద్రబాబు వద్ద సరైన సమాధానం లేదని విమర్శించారు. అదే సమయంలో జగన్ అమరావతి అంశంపై లేవనెత్తిన ప్రశ్నలకు ఇప్పటికీ ప్రభుత్వం సమాధానం చెప్పలేదని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో తొలి దశలో 50 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు సరైన న్యాయం చేయలేదని సజ్జల పేర్కొన్నారు. మొదటి దశ రైతుల సమస్యలను పరిష్కరించకుండానే రెండో దశ భూసేకరణకు వెళ్లడంపై ఆయన మండిపడ్డారు. ఇది తప్పుకాదా? అని ప్రశ్నించారు. రైతులకు ఇప్పట్లో రిటర్న్ ప్లాట్లు కనీస మౌలిక వసతులు కూడా లేవని, ఆ ప్లాట్ల వద్దకు వెళ్లేందుకు సరైన రోడ్డు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన ఆరోపించారు. 50 వేల ఎకరాల్లో రాజధానిని అభివృద్ధి చేయాలంటే లక్ష కోట్ల రూపాయలు అవసరమవుతాయని, అప్పటి పరిస్థితుల్లో అంత భారీ పెట్టుబడి సాధ్యం కాదని జగన్ 2019లోనే చెప్పారని అన్నారు. ఇప్పుడు మరో 50 వేల ఎకరాలు సేకరిస్తే మొత్తం రెండు లక్షల కోట్లు వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రాధాన్యతల ప్రకారం రైతులకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. సచివాలయ భవనాలు 50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తామని చెబుతున్నారని, కానీ తెలంగాణ అసెంబ్లీ కేవలం 10 లక్షల చదరపు అడుగులు మాత్రమే ఉందని, పార్లమెంట్ కూడా సుమారు 7 లక్షల చదరపు అడుగులే అని పోల్చి చెప్పారు. ఒక్కో చదరపు అడుగుకు 12 వేల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారని, ఇది ప్రజాధనాన్ని వృథా చేయడమేనని సజ్జల వ్యాఖ్యానించారు. అమరావతి పేరుతో తమవాళ్లకు లాభాలు చేకూరుస్తూ దోచిపెడుతున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రతిపక్ష పాలన వల్ల మాకు ఇతర అంశాలపై మాత్రమే ప్రభుత్వం ప్రశ్నలు ఎదుర్కొంటోందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ గురించి అడిగితే సమాధానాలు లేవని, కానీ అమరావతిపై రైతుల పక్షాన మాట్లాడితే ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అమరావతిని 'మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్'గా మార్చారని వ్యాఖ్యానించారు. జగన్ అమరావతిలో స్థలం కొనుగోలు చేసి ఇల్లు కట్టుకున్నారని... చంద్రబాబు మాత్రం పదేళ్ల తర్వాత ఇప్పుడు ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారని సజ్జల ఎద్దేవా చేశారు. జగన్ అమరావతిని పూర్తిగా వదిలిపెట్టలేదని... ఆయన మాటలను కూటమి నేతలు కావాలని వక్రీకరిస్తున్నారని అన్నారు. అమరావతి టెండర్లలో కూడా కొన్ని కంపెనీలకే ప్రాధాన్యం ఇస్తున్నారని, గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న సంస్థలకే మళ్లీ టెండర్లు కట్టబెడుతున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఉండే అవకాశం ఉన్నప్పటికీ... హడావుడిగా అమరావతికి వచ్చారని అన్నారు. చేసిన తప్పులు బయటపడతాయనే భయంతోనే ఇలా చేశారని వ్యాఖ్యానించారు. ఎవరూ లేని ప్రాంతంలో రాజధాని కడుతున్నారని... వైజాగ్ అయితే వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందుకే అక్కడికి వెళ్లాలని జగన్ చెప్పారని సజ్జల అన్నారు. వైజాగ్‌ను గ్రోత్ ఇంజిన్‌గా అభివర్ణించిన జగన్ మాటలు ఇప్పుడు నిజమవుతున్నాయని, కూటమి ప్రభుత్వం కూడా వైజాగ్‌లో పనులు చేస్తూనే ఉందని చెప్పారు.

# ఇకపై ఏటా ఉద్యోగాల జాతర.. జాబ్ క్యాలెండర్‌పై శ్రీధర్ బాబు ప్రకటన

మొదటి పేజి తరువాయి

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలే హైదరాబాద్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నియామక ప్రక్రియను వేగవంతం చేసిందని శ్రీధర్ బాబు తెలిపారు. ఇప్పటివరకు గ్రూప్స్‌తో సహా వివిధ నోటిఫికేషన్ల ద్వారా సుమారు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు గుర్తుచేశారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన 2 లక్షల ఉద్యోగాల భర్తీ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ నియామక ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో పాటు టీజీపీఎస్సీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేశామని మంత్రి స్పందించారు. గత పదేళ్ల పాలనలో నిరుద్యోగుల సమస్యలను విస్మరించిన వారే ఇప్పుడు తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. గతంలో జరిగిన పేపర్ లీకేజీలు, న్యాయపరమైన చిక్కుల వంటివి పునరావృతం కాకుండా టీజీపీఎస్సీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేశామన్నారు. దీనివల్ల నియామక ప్రక్రియలో కొంత జాప్యం జరిగినట్లు కనిపించినా, అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రతి ఏటా ఏ నెలలో ఏ నోటిఫికేషన్ వస్తుంది, పరీక్షలు, ఫలితాల తేదీలతో కూడిన సమగ్ర జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామని మంత్రి తెలిపారు. సోషల్‌మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, కేవలం ప్రభుత్వ అధికారిక ప్రకటనలనే విశ్వసించాలని యువతకు ఆయన సూచించారు.

# నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియని వ్యక్తి జగన్: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్-1గా నిలుస్తాం. దేశంలో ప్రతి రాష్ట్రం మనల్ని చూసి నేర్చుకునేలా ముందుకు సాగుతాం. నీటి విషయంలో గొడవలకు పోతే నష్టపోయేది తెలుగు ప్రజలే. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనుకోవడం తప్పా?. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్న విషయం ఆయనకి అర్థం కావడం లేదు. రాయలసీమకు నీరు అందించామనడానికి పట్టిసీమే ప్రత్యక్ష ఉదాహరణ. పట్టిసీమ ద్వారా రాయలసీమపై మాకున్న చిత్తశుద్ధిని చాటుకున్నాం. అందుకే ప్రజలు మా పాలన కోరుకున్నారు. పట్టిసీమ వల్లే రాయలసీమలో ఉద్యానరంగం అభివృద్ధి పూర్తి చేయకుండా 2020లోనే నిలిపివేశారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు.

# మాది ట్రిపుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్..

రాయవరం: భూమితో రైతులకు భావోద్వేగ బంధం ఉంటుందని, ప్రాణాలు పోయినా దానిని వదులుకోడానికి సిద్ధపడరని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భూములపై సమగ్ర హక్కులు, భద్రత కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరంలో శుక్రవారం నిర్వహించిన 'మీ భూమి.. మీ హక్కు' సభలో ఆయన మాట్లాడారు. ఆధునిక, సాంకేతిక పద్ధతులతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని వెల్లడించారు. దీనిపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూమి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. వాటిని ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా రూపొందించామన్నారు. కొవిడ్ సమయంలో అందరూ విశ్రాంతి తీసుకున్నా.. రైతు మాత్రం పని చేశాడని గుర్తు చేశారు. ప్రతి నెలా 2 నుంచి 9 వరకు గ్రామసభలు నిర్వహించి భూ వివరాలన్నీ చదివి వినిపిస్తారని, భూయజమానులు సంతృప్తి చెందితేనే ఈకేవైసీ చేసి, 9న పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తారని చెప్పారు. ఆ రోజు కార్యక్రమానికి తాను హాజరవుతానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలో 6,688 చోట్ల రీసర్వే పూర్తవగా 4,783 గ్రామాలకు సంబంధించి 22.33 లక్షల పాస్ పుస్తకాలు సిద్ధం చేశామని ఆయన తెలిపారు. 1.18 లక్షల పుస్తకాల్లో లోపాలు గుర్తించామని, వాటిని సరి చేసి పంపిణీ చేస్తామని చెప్పారు.

# మనమే పరిష్కరించుకుందాం

హైదరాబాద్: 'తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య జల వివాదాలను శాశ్వతంగా పరిష్కరించుకుందాం.. ఈ అంశాలపై పంచాయితీలు, న్యాయస్థానాలు వద్దు.. మనమే కూర్చుని చర్చిద్దాం' అని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఫ్యాబ్‌సిటీలో సుజెన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ సంస్థను శుక్రవారం ప్రారంభించిన ఆయన..అనంతరం అక్కడి సభలో మాట్లాడారు. "నీళ్ల వివాదాలపై పదేపదే చర్చలు జరుగుతున్నాయి. ఈ విషయంలో రాజకీయాలకతీతంగా మాట్లాడుకుందాం. న్యాయస్థానాల వద్దకు, పెద్దమనుషుల పంచాయితీలకు వెళ్లాల్సిన అవసరం లేదు. కృష్ణా నదిపై ఉన్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, డిండి, ఎస్ఎల్‌బీసీ, నెట్టెంపాడు వంటివి ఉమ్మడి రాష్ట్రంలోనే మంజూరైన ప్రాజెక్టులు. వీటికి అభ్యంతరాలు వ్యక్తం చేయకండి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నా.. నీటి అంశాలు, నీళ్ల వివాదాల ముసుగులో రాజకీయ ప్రయోజనాలను కోరుకోవద్దు. కృష్ణా జలాల అంశాన్ని రాజకీయ లబ్ధికి వినియోగించుకోవద్దు. దానివల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉండవు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంజూరైన సాగునీటి ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం అడ్డు పడడం వల్ల మాకు పర్యావరణ, ఇతర అనుమతులు రావడం లేదు. తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్స్ సైతం ఆగిపోయాయి. సాగునీటి ప్రాజెక్టులకు 60 శాతం నిధులు కేంద్రం నుంచి రాకపోవడంతో.. రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. మనకు తగినన్ని నీళ్లు లేవు... ఓడరేవు లేదు.

# అక్రమంగా సరిహద్దు దాటేందుకు యత్నించిన చైనా మహిళ అరెస్ట్

హైదరాబాద్: భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఓ చైనా మహిళను సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) సిబ్బంది పట్టుకున్నారు. సరైన వీసా, పాస్‌పోర్టు వంటి ప్రయాణ పత్రాలు లేకుండానే ఇండో--నేపాల్ సరిహద్దు దాటేందుకు ఆమె ప్రయత్నించడంతో ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లాలో చోటుచేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో భారత్--నేపాల్ సరిహద్దుకు సమీపంలో ఉన్న నౌటన్వా ప్రాంతంలోని బైరియా బజార్ వద్ద కాలిబాట మార్గంలో ఒక మహిళ భారత్‌లోకి వస్తున్నట్లు ఎస్ఎస్‌బీ సిబ్బంది గమనించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆమెను ఆపి పరిశీలించగా, ఆమె వద్ద ఎలాంటి వీసా లేదా పాస్‌పోర్టు పత్రాలు లేవని తేలింది. దీంతో వెంటనే ఆమెను అదుపులోకి తీసుకున్న సిబ్బంది, స్థానిక పోలీసులకు అప్పగించారు. పోలీసులు ఆమెను విచారించి కేసు నమోదు చేశారు. ఆమె వద్ద లభించిన ఒక చిన్న చీటి ఆధారంగా, సదరు మహిళ చైనాకు చెందిన హుజియా జీగా గుర్తించినట్లు నౌటన్వా పోలీసులు తెలిపారు. అయితే ఆమె చైనాలోని ఏ ప్రాంతానికి చెందినదన్న విషయం ఇంకా స్పష్టతకు రాలేదని, అలాగే భారత్‌లోకి రావడానికి గల అసలు ఉద్దేశం ఏమిటన్న దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను మరింత కఠినతరం చేసినట్లు సమాచారం.

# చరిత్రలో మన ఆలయాలపై దాడులు చేశారు కానీ మనం ఎవరికీ హానీ చేయలేదు: అజిత్ దోవల్

ఢిల్లీ: చరిత్రలో ఇతర దేశాలు మనపై దాడులు చేసి ఆలయాలను, గ్రామాలను ధ్వంసం చేసినప్పటికీ, మన పూర్వీకులు ఏ దేశ ప్రజలకూ ఎటువంటి హాని చేయలేదని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేర్కొన్నారు. 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ల కార్యక్రమంలో ఆయన యువతను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మన దేశ చరిత్ర నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ప్రతీకారం ఎప్పుడూ మంచిది కాదని, దానిని ప్రేరణ శక్తిగా మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అయితే, దేశ చరిత్రపై గతంలో జరిగిన అణిచివేతకు మనం ప్రతీకారం తీర్చుకోవాలని... అది ఎలాగంటే... మనం దేశీయ సైనిక, ఆర్థిక, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవడం ద్వారా ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, గాంధీ వంటి వారి ధీరత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. చరిత్రలో మనపై దాడులు చేసి, ధ్వంసం చేసిన ఘటనలు ఉన్నాయని, కానీ మనం ఎవరికీ హానీ చేయలేదని ఆయన అన్నారు. ఆ సంఘటనల నుంచి మనం పాఠాలు నేర్చుకుని, మనం కూడా ఇతరులను ఇబ్బంది పెట్టకుండా ప్రగతిశీల సమాజం వైపు అడుగులు వేయాలని సూచించారు. దేశం అభివృద్ధి బాటలో నడవడానికి సరైన నాయకత్వం అవసరమని అన్నారు. ఈ సందర్భంగా నాయకత్వం యొక్క గొప్పతనం గురించి చెబుతూ, ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు భయపడను కానీ సింహం నేతృత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ అన్న మాటలను గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. కేవలం పదేళ్లలో ఎన్డీయే ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిందని అన్నారు. మరికొన్నేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం వంటి విషయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిబద్ధత, కృషి, నాయకత్వ భావాలు, అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.

# ఆళ్లగడ్డలో గోవుల అక్రమ రవాణా గుట్టురట్టు

నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డలో గోవుల అక్రమ రవాణా ముఠా గుట్టురట్టయింది. స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అర్ధరాత్రి సమయంలో స్వయంగా రంగంలోకి దిగి ఐదు కంటైనర్లలో అక్రమంగా తరలిస్తున్న వందలాది గోవులను రక్షించారు. ఈ ఘటన జాతీయ రహదారిపై తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే, తెలంగాణ నుంచి కడప జిల్లాకు భారీ కంటైనర్లలో గోవులను అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం ఎమ్మెల్యే అఖిలప్రియకు అందింది. దీంతో ఆమె వెంటనే స్పందించి, అర్ధరాత్రి ఆళ్లగడ్డ సమీపంలోని అల్ఫా ఇంజనీరింగ్ కాలేజీ వద్ద జాతీయ రహదారిపై కాపుకాశారు. వేగంగా వస్తున్న ఐదు కంటైనర్లను తన సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. ప్రతి కంటైనర్‌లో సుమారు 70కి పైగా గోవులను ఒకదానిపై ఒకటి పడేలా, ఊపిరాడకుండా అత్యంత దారుణంగా కుక్కి తరలించడం చూసి ఆమె చలించిపోయారు.

# మహిళల గౌరవం, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది

తెలంగాణలో మహిళా ఐఏఎస్ అధికారులపై అసభ్య, అనుచిత ప్రచారంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. మహిళల గౌరవం, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.మంత్రి సీతక్క తాజాగా మాట్లాడుతూ..'మహిళా అధికారుల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. బాధ్యతాయుతంగా పనిచేస్తున్న మహిళా ఐఏఎస్‌లను లక్ష్యంగా చేసుకోవడం ఆందోళనకరం. మహిళలు ఉన్నత స్థాయికి చేరితే తట్టుకోలేని ఫ్యూడల్ మానసిక స్థితే.. దుష్ప్రచారాలకు కారణం. మహిళా అధికారుల వ్యక్తిత్వాన్ని కించపరిచే ప్రచారాన్ని సహించబోము. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలనే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉంది.మహిళా ఐఏఎస్ అధికారులు ధైర్యంగా, నిబద్ధతతో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మహిళా అధికారుల వెనుక రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా నిలుస్తుంది. అసభ్య వ్యాఖ్యలు, దూషణలు చేసిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయి. మహిళలపై ద్వేషపూరిత ప్రచారానికి సమాజం మొత్తం వ్యతిరేకంగా నిలవాలి. మహిళల గౌరవం, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది' అంటూ వ్యాఖ్యలు చేశారు.

# నటుడు విజయ్‌కు సీబీఐ సమన్లు.. ప్రచార వాహనం సీజ్

ఢిల్లీ: తమిళ సినీ నటుడు, రాజకీయ నేత విజయ్ చుట్టూ కరూర్ తొక్కిసలాట కేసులో ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఈ నెలఅబశ్రీశ్రీ 12న ఢిల్లీలోని తమ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) ఆయనకు సమన్లు జారీ చేసింది. గతేడాది జరిగిన ఈ దుర్ఘటనలో 41 మంది మృతి చెందిన నేపథ్యంలో సీబీఐ దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో భాగంగా విజయ్ ఎన్నికల ప్రచారానికి ఉపయోగించిన బస్సును కూడా సీబీఐ అధికారులు తాజాగా స్వాధీనం చేసుకున్నారు. సభ జరిగిన రోజు వాహనం ప్రయాణ వివరాలు, అనుమతులు, సమయపాలన వంటి అంశాలను నిర్ధారించుకునేందుకు వాహనాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బస్సు డ్రైవర్‌ను కూడా ప్రశ్నించి వివరాలు సేకరిస్తున్నారు. గతేడాది సెప్టెంబర్ 27న కరూర్‌లో విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) నిర్వహించిన బహిరంగ సభలో అపశ్రుతి చోటుచేసుకుంది. భారీగా జనం తరలిరావడం, జన నియంత్రణ ఏర్పాట్లలో వైఫల్యం కారణంగా తీవ్ర తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. నిష్పక్షపాత విచారణ కోసం ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి బదిలీ చేసింది. అప్పటి నుంచి దర్యాప్తు ముమ్మరం చేసిన సీబీఐ, నవంబర్ 25న పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, ఇతర ముఖ్య నేతలను విచారించింది. డిసెంబర్ 4న కరూర్ జిల్లా కలెక్టర్ తంగవేలంను కూడా రెండు గంటల పాటు ప్రశ్నించి, సభకు ఇచ్చిన అనుమతులపై ఆరా తీసింది. ఇప్పుడు నేరుగా విజయ్‌ను విచారించడం ద్వారా సభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై కీలక సమాచారం రాబట్టి, బాధ్యులను గుర్తించాలని సీబీఐ భావిస్తోంది.

# గుజరాత్‌లో ప్రధాని మోదీ పర్యటన.. ఆధ్యాత్మికత, అభివృద్ధి మరియు దౌత్యనీత

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలిరోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ నేరుగా ప్రసిద్ధ సోమనాథ్ ఆలయానికి చేరుకుంటారు. ఈ రాత్రి సరిగ్గా 8 గంటలకు ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొని, ఓంకార మంత్ర పఠనం చేస్తారు. ప్రధాని రాక దృష్ట్యా సోమనాథ్ ఆలయ పరిసరాల్లో ఇప్పటికే భారీ భద్రతను ఏర్పాటు చేశారు. పర్యటనలో రెండో రోజైన నేడు మోదీ అత్యంత కీలకమైన కార్యక్రమాల్లో పాల్గొంటారు. చారిత్రక కాలంలో సోమనాథ్ ఆలయ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులర్పిస్తూ నిర్వహించే 'శౌర్య యాత్ర'లో ఆయన భాగస్వామ్యం అవుతారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన చేసే ప్రసంగంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అదేవిధంగా రేపు మధ్యాహ్నం కచ్ మరియు సౌరాష్ట్ర ప్రాంతాల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన మెగా ట్రేడ్ షోను ప్రధాని ప్రారంభిస్తారు. స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఈ ప్రదర్శనను రూపొందించారు. ఈ ట్రేడ్ షో ద్వారా ఆయా ప్రాంతాల వ్యాపారవేత్తలకు, కళాకారులకు కొత్త అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కార్యక్రమం అనంతరం ఆయన వివిధ అభివృద్ధి పనులను కూడా సమీక్షించే అవకాశం ఉంది. పర్యటన చివరి రోజైన జనవరి 12న అంతర్జాతీయ దౌత్య సంబంధాలకు సంబంధించి కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ భేటీలో భారత్-జర్మనీ దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ మరియు సాంకేతిక రంగాలలో సహకారంపై కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. తద్వారా ఈ గుజరాత్ పర్యటన అటు ఆధ్యాత్మికతను, ఇటు దేశాభివృద్ధిని మరియు అంతర్జాతీయ సంబంధాలను ప్రతిబింబించేలా సాగనుంది.

# మదురోలా పుతిన్‌ను కూడా పట్టుకుంటారా?.. జెలెన్‌స్కీ వ్యాఖ్యలపై ట్రంప్ ఏమన్నారంటే..!

ఢిల్లీ: వెనెజువెలా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా బలగాలు అనూహ్య రీతిలో అరెస్ట్ చేయడం అంతర్జాతీయ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కారకాస్‌లోని ఆయన నివాసంపై గత వారం మెరుపుదాడి చేసి, మదురోను పట్టుకుని న్యూయార్క్ జైలుకు తరలించారు. ఈ ఘటన అమెరికా-రష్యా సంబంధాలపై కొత్త చర్చకు దారితీసింది. మదురో అరెస్ట్‌ను ఉద్దేశించి, "ఒక నియంతతో ఇలాగే వ్యవహరించాలి, తదుపరి ఏం చేయాలో అమెరికాకు తెలుసు" అంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అయితే, జెలెన్‌స్కీ అభిప్రాయంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విభేదించారు. పుతిన్‌ను అరెస్ట్ చేయాల్సిన అవసరం రాదని స్పష్టం చేశారు. "పుతిన్ విషయంలో నేను చాలా నిరాశకు గురయ్యాను. కానీ, ఆయనతో మాకు ఎప్పుడూ మంచి సంబంధాలే ఉన్నాయి. ఆయన్ను బలవంతంగా పట్టుకోవాల్సిన అవసరం వస్తుందని నేను అనుకోవడం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ఆపలేకపోయినందుకు విచారం వ్యక్తం చేస్తూ, తాను ఇప్పటికే 8 యుద్ధాలను పరిష్కరించానని గుర్తుచేశారు. "గత నెలలోనే 31,000 మంది చనిపోయారు. వారిలో చాలామంది రష్యా సైనికులే. రష్యా ఆర్థిక వ్యవస్థ కూడా బలహీనపడింది. ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని భావిస్తున్నాను" అని ట్రంప్ తెలిపారు. గత వారం అర్ధరాత్రి కారకాస్ నగరంపై అమెరికా యుద్ధ విమానాలు ఆకస్మికంగా వైమానిక దాడులు జరిపాయి. ఆ వెంటనే రంగంలోకి దిగిన అమెరికా అత్యంత రహస్య దళం 'డెల్టా ఫోర్స్ల, నిద్రిస్తున్న మదురోను అదుపులోకి తీసుకుంది. అక్కడి నుంచి ఆయన్ను యూఎస్ఎస్ జిమా అనే భారీ యుద్ధ నౌక ద్వారా న్యూయార్క్‌కు తరలించారు. ప్రస్తుతం ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ వెనెజువెలా అధ్యక్ష బాధ్యతలు చేపట్టగా, ఆ దేశ చమురు ఎగుమతులపై పట్టు సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోంది.

# తమిళనాడుకు ఆరెంజ్ అలర్ట్.. ఏపీకీ వర్ష సూచన

అమరావతి: నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర వాయుగుండం మరింత బలపడి వాయవ్య దిశగా కదులుతోంది. దీని ప్రభావంతో తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఈ వాయుగుండం శనివారం మధ్యాహ్నం లేదా సాయంత్రం లోపు శ్రీలంకలోని ట్రింకోమలి – జాఫ్నా మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. తీరం దాటే క్రమంలో ఇది బలహీనపడి సాధారణ వాయుగుండంగా మారవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. తీవ్ర వాయుగుండం ప్రభావంతో తమిళనాడులోని తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తిరువారూర్, నాగపట్నం, మయిలాడుతురై, కడలూరు జిల్లాలకు వాతావరణ శాఖ 'ఆరెంజ్ల అలర్ట్ జారీ చేసింది. రాజధాని చెన్నైతో పాటు చెంగల్పట్టు, కాంచీపురం, విల్లుపురం సహా 10 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున 'ఎల్లో' అలర్ట్ ప్రకటించారు. గంటకు 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ వాయుగుండం ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై కూడా కనిపిస్తోంది. ముఖ్యంగా దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలైన నెల్లూరు, చిత్తూరు, తిరుపతి ప్రాంతాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో చలి తీవ్రత విపరీతంగా పెరగగా, తాజా వర్ష సూచనతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తెలంగాణలో వర్షం కురిసే అవకాశం లేకపోయినప్పటికీ, పొడి వాతావరణం, పొగమంచుతో కూడిన చలి గాలులు కొనసాగనున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు స్పష్టం చేశారు. జనవరి మాసంలో ఇలాంటి తీవ్ర వాయుగుండాలు రావడం అరుదని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజలు వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు జారీ చేసే హెచ్చరికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఐ-ప్యాక్‌పై ఈడీ దాడులు 'రాజకీయ గూఢచర్యం' కేంద్రంపై మహువా మొయిత్రా నిప్పులు



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ ఐ-ప్యాక్, దాని చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంపై ఈడీ జరిపిన సోదాలపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ మహువా మొయిత్రా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలను అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను 'ఆయుధాలు'గా వాడుకుంటోందని ఆమె ఆరోపించారు. బీజేపీ సాగిస్తున్న 'దోపిడీ, గూండాయిజం'ను ఎదుర్కొంటున్న ఏకైక నాయకురాలు మమతా బెనర్జీ మాత్రమేనని ఆమె కొనియాడారు. ఈడీ దాడులు జరుగుతున్న ప్రదేశానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్వయంగా వెళ్లడాన్ని మహువా మొయిత్రా సమర్థించారు. "ముఖ్యమంత్రి మా పార్టీకి కూడా అధినేత. ఇంట్లో దొంగతనం జరుగుతున్నప్పుడు మన వస్తువులను కాపాడుకునే హక్కు మనకు ఉంటుంది" అని ఆమె పేర్కొన్నారు. ఈ సోదాలను 'రాజకీయ దొంగతనం, గూఢచర్యం'గా అభివర్ణించిన ఆమె, ఎన్నికల వ్యూహాలు, అభ్యర్థుల జాబితా వంటి రహస్య డేటాను దొంగిలించేందుకే ఈడీని పంపారని దుయ్యబట్టారు. ఆరు, ఏడేళ్ల నాటి బొగ్గు కుంభకోణం కేసును ఇప్పుడు ఎన్నికల ముందు తెరపైకి తీసుకురావడంలో ఆంతర్యమేమిటని ఆమె ప్రశ్నించారు. బీజేపీలో చేరిన అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న నేతల కేసులన్నీ ఏమయ్యాయని మహువా నిలదీశారు. అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ, అజిత్ పవార్ వంటి నేతల పేర్లను ప్రస్తావిస్తూ.. కేవలం ప్రతిపక్ష నాయకులనే లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని భయపెట్టాలని చూస్తే బెంగాల్ పులి (మమతా బెనర్జీ) తగిన బుద్ధి చెబుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ దాడులకు నిరసనగా మమతా బెనర్జీ కోల్‌కతాలో భారీ పాదయాత్ర నిర్వహించగా, ఢిల్లీలో నిరసన చేపట్టిన టీఎంసీ ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు, తమ దర్యాప్తును ముఖ్యమంత్రి అడ్డుకున్నారని ఈడీ, తమ పార్టీ సమాచారాన్ని అక్రమంగా సేకరించారని టీఎంసీ కలకత్తా హైకోర్టును ఆశ్రయించాయి. కోర్టులో గందరగోళ పరిస్థితుల కారణంగా ఈ కేసు విచారణను న్యాయస్థానం జనవరి 14కు వాయిదా వేసింది.

అఖండ భూమి
సోమవారం 12-01-2026

## శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న నంద్యాల ఎంపీ డాక్టర్.బైరెడ్డి.శబరి దంపతులు

నల్లమల అభయారణ్యంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ అమ్మవారికి నంద్యాల ఎంపీ డాక్టర్.బైరెడ్డి. శబరి.దంపతులు ప్రత్యేక పూజలు.



**నందికొట్కూరు జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లకు, నల్లమల అభయారణ్యంలోని శ్రీ ఇష్టకామేశ్వరీదేవీ అమ్మవారికి ఆదివారం బహుళ అష్టమిని పురస్కరించుకొని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు విశేష పూజలు చేసి స్వామి, అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. దట్టమైన నల్లమల అభయారణ్యంలో అటవీశాఖ అధికారుల అనుమతితో అటవీశాఖ ఏర్పాటు చేసిన కమాండర్ జీపులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు, కుటుంబ సభ్యులు అడవిలో రోడ్డు మార్గం సక్రమంగా లేకపోయిన అతి కష్టంపై శ్రీ ఇష్టకామేశ్వరీ దేవీ అమ్మవారికి ఆదివారం బహుళ అష్టమిని పురస్కరించుకొని విశేష పూజలు చేశారు. అనంతరం సాయంత్రం శ్రీశైలం చేరుకొని శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు, కుటుంబ సభ్యులు చేరుకోగానే శ్రీశైల దేవస్థానం ఈ ఓ శ్రీనివాసరావు, ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులకు స్వాగతం పలికారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు ధ్వజ స్థంభంకు, శనగల బసవన్నకు, రత్నగర్భ గణపతి దేవుళ్ళతో పాటు శ్రీ మల్లికార్జున స్వామి వార్ల దర్శనం, అర్చకులచే ఆశీర్వచన, అనంతరం శ్రీ భ్రమరాంబ అమ్మవారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులకు వేద ఆశీర్వచనంతో సన్మానం చేసి తీర్థ ప్రసాదం అందజేసి, స్వామి, అమ్మవార్ల పటం బహుకరించారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ



**నర్సీపట్నం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జనసేన పార్టీ ఆధ్వర్యంలో మరో సేవా కార్యక్రమం చేపట్టారు. నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో ఆదివారం నర్సీపట్నం కేంద్రంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ తెలుగు వారికి సంక్రాంతి అతిపెద్ద పండుగ అని, ఈ పండుగ ప్రతి ఇంట్లో ఆనందం నింపాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ముఖ్యంగా మహిళలకు గౌరవం కల్పించాలన్న లక్ష్యంతో చీరల పంపిణీ నిర్వహించామని తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో కూడా జనసేన పార్టీ ఆధ్వర్యంలో పేదలు, మహిళలు, యువతకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జనసేన కార్యదర్శి పంచాడ హరినాథ్, నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శేఖర్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోహార్.. జోహార్.. కామ్రేడ్...

సిపిఎం( ఎంఎల్) లిబరేషన్ పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయింది.. పిక్కిలి. వెంకటేశ్వర్లు (రాష్ట్ర కమిటీ సభ్యుడు)



**నందికొట్కూరు జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** జలకనూరు గ్రామము . వడ్డే తులసమ్మ.నిన్నటి దినమున హార్ట్ ఎటాక్తో చనిపోయిన సందర్భంగా ఈరోజు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని పూలమాలవేసి. జలకనూరు గ్రామ సర్పంచ్ కురువ ఎల్లయ్య. సిపిఐ ( ఎంఎల్) లిబరేషన్ పార్టీ. రాష్ట్ర కమిటీ సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు. కాడెపోగు. సోమన్న. నివాళులర్పించారు. అనంతరం. పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జలకనూరు గ్రామానికి చెందిన వడ్డె రమణయ్య భార్య వడ్డే తులసమ్మ ఆయన భార్య పేద కుటుంబంలో జన్మించిన ముగ్గురు ఆడపిల్ల సంతానంతో భార్యాభర్త ఇద్దరు గత 30 సంవత్సరములుగా కమ్యూనిస్టు పార్టీకి అండగా ఉంటూ ఆకుటుంబం ఇంటికి.ఎప్పుడు వెళ్లిన ఆప్యాయతతో పలకరించి పార్టీ నాయకులకు భోజన పెట్టేదన్నారు. ఆమె భర్త రైతు సంఘంలో పనిచేస్తున్న ఆమె ఆదరించేదని గ్రామంలో అధికార పార్టీ వాళ్లు ఎన్ని ఇబ్బందులు గురిచేసిన కమ్యూనిస్టు పార్టీ కొరకు వారి కుటుంబం అండగా నిలబడిందని అలాంటి వారికి సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ. ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారిని ఓదార్చి సంతాపం తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి విలేకరు,సుబ్బయ్య,లిబరేషన్ పార్టీ మండల నందికొట్కూరు కార్యదర్శి సామన్న,అలేఖ్యం రైతు సంఘం నాయకులు రామకృష్ణ, బోయ రవి, బాలన్న,రామకృష్ణ, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

## ఆళ్లగడ్డ వద్ద అక్రమ పశు రవాణా

197 పశువుల రక్షణ.. ఐదు కంటైనర్లు పట్టివేత..




**నందికొట్కూరు జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ సమీపంలోని ఆల్ఫా కాలేజీ వద్ద అక్రమంగా తరలిస్తున్న పశు రవాణాను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భగ్నం చేశారు. శనివారం రాత్రి నిర్వహించిన తనిఖీల్లో ఐదు కంటైనర్లను పట్టుకుని, అందులోని మొత్తం 197 పశువులను రక్షించారు. పట్టుబడిన పశువుల్లో 171 ఎద్దులు, 17 ఆవులు, 9 బర్రెలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ పశువులను పెబ్బేరు నుంచి కడపకు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం. రక్షించిన పశువులను మిడుతూరు మండలం జలకనూరు గ్రామ సమీపంలోని శ్రీకృష్ణ గోశాలకు తరలించారు. పశు సంరక్షణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అధికారులను ఆదేశించారు. ఈ ఘటనలో ఎనిమల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు యాదవ్, ఉయ్యాలవాడ ఎస్సై రామిరెడ్డి, వెటరినరీ డాక్టర్ సాయినాథ్ రెడ్డి పాల్గొని పరిస్థితిని పర్యవేక్షించారు. అనుమతులు లేకుండా పశువులను తరలిస్తున్న యజమానులు, కొనుగోలుదారులపై ఎనిమల్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. అలాగే గోశాలలో పశువులకు తగిన నీటి వసతి లేనందున తక్షణమే నీటి సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## సంక్రాంతి సంబరాల పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటలో జనవరి 12వ తేదీ సోమవారం కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సంక్రాంతి సంబరాల పనులను ఆదివారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పర్యవేక్షించారు. అధికారులను పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు అనంతరం జగ్గంపేట ఎస్ ఐ టి రఘునాథరావు తో ట్రాఫిక్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ట్రాఫిక్ ను మళ్ళించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేకి ఎస్సై ట్రాఫిక్ ఆంక్షలు ఎమ్మెల్యేకి వివరించారు. ఈ ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు టిడిపి ప్రభుత్వంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించే వారిమని తరువాత వైసిపి ప్రభుత్వం సంక్రాంతి సంబరాలు నిర్వహించడం మర్చిపోయిందని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండో సంవత్సరం కూడా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అధికారులను అన్ని రకాలుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడప భారత్, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఉప్పలపాటి బుల్లబ్బు, దాపర్తి సీతారామయ్య, సిడిపిఓ పూర్ణిమ, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం ఎంపీడీవోలు, అధికారులు, కుటమి నాయకులు పాల్గొన్నారు.

# నల్లరాయి క్వారీ ముసుగులో ఎర్రమట్టి
# అక్రమ రవాణా ఓజుబందులో ఆదివాసీల ఉగ్ర నిరసన








**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా గంగవరం మండలం ఓజుబంద గ్రామంలో నల్లరాయి క్వారీల ముసుగులో ఎర్రమట్టి, గ్రావెల్ అక్రమ రవాణా జోరుగా సాగుతుండటంతో ఆదివాసీ ప్రజలు ఒక్కసారిగా భగ్గుమన్నారు. అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ లోడ్ లారీలను గ్రామస్థులు అడ్డుకొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికే నల్లరాయి క్వారీల కారణంగా తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు వాపోయారు. భారీ వాహనాల రాకపోకలతో గ్రామ రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, పంటపొలాలు నాశనం అవుతున్నాయని, ఇళ్లకు బీటలు పడుతున్నాయని, ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అడవులు నాశనం కావడంతో జీవనాధారాలు కోల్పోతున్నామని పేర్కొన్నారు. ఈ సమస్యలపై పలు మార్లు పీఓ, కలెక్టర్, మైనింగ్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని, పైగా మైనింగ్ శాఖ అధికారులు క్వారీ నిర్వాహకులకు కొమ్ము కాస్తున్నారని ప్రజలు ఆరోపించారు. తక్షణమే అక్రమ క్వారీలను మూసివేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై కూర్చొని నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ తీవ్రంగా మండిపడ్డారు. ఓజుబందులోని నల్లరాయి క్వారీలపై ప్రజలతో పాటు ఆదివాసీ సంక్షేమ పరిషత్ కూడా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందజేశామని తెలిపారు. అయితే మైనింగ్ ఏడీ క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా, గ్రామ ప్రజలతో మాట్లాడకుండా క్వారీ వద్ద ఫోటోలు తీసుకుని వెళ్లిపోయి, "అక్కడ ఎలాంటి సమస్యలూ లేవు" అంటూ ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు పంపుతున్నారని ఆరోపించారు. ఇలాంటి వ్యవహారాల వల్లే ఏజెన్సీ ప్రాంతంలో మైనింగ్ మాఫియా రెచ్చిపోతోందని, దీనికి మైనింగ్ ఏడీ ప్రధాన కారణమని ఆయన విమర్శించారు. రంపచోడవరం మండలం నరసాపురంలో ఉన్న నల్లరాయి క్వారీల విషయంలో కూడా ఇదే తరహా తప్పుడు నివేదికలు ఇస్తూ మైనింగ్ మాఫియాను పెంచి పోషిస్తున్నారని, ఫలితంగా రెండు గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్, ఐటిడిఏ గ్రీవెన్స్‌లలో ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా, పాత నివేదికలనే తిరిగి ఇస్తూ కాలం గడుపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రంప నియోజకవర్గంలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్ పూర్తిగా మూసివేసే వరకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రజల పక్షాన ఉద్యమాన్ని కొనసాగిస్తుందని కుంజా శ్రీను స్పష్టం చేశారు. తప్పుడు కేసులు, బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్న మైనింగ్ మాఫియాకు, వారికి అండగా ఉన్న అధికారులకు, రాజకీయ నాయకులకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ అంశంపై సోమవారం ఐటిడిఏ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన ప్రకటించారు.

# శ్రీశైలం శివ హెూమ్ టెంపుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో లేడీస్ సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ క్యాంపు








**శ్రీశైలం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల మహా క్షేత్రంలో ఐదవ తరగతి మొదలుకొని పదవ తరగతి విద్యార్థినియులకును, నిరంతరము జరుగుతున్నటువంటి, భారతదేశంలోని అనేకచోట్లలో, స్త్రీల పట్ల అసభ్యంగా మరియు వివిధ రూపాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి సందర్భాన్ని తీసుకొని, ఈనాడు స్త్రీలను కాపాడుకునే బాధ్యత మన అందరిదీ గా, శివోహం టెంపుల్ ట్రస్ట్ వారు శ్రీశైలంలోని హై స్కూల్ గ్రౌండ్ లో తేదీ 11,జనవరి నుండి ప్రారంభం చేయడం జరిగింది. ఉదయము రెండు గంటలు, ఉదయము 8 గంటలకు మొదలుకొని 10 గంటల వరకు తిరిగి ప్రతిరోజు సాయంత్రం 4:30 నుండి 6:30 వరకు, ఈ కార్యక్రమంలో సుమారుగా ఐదవ తరగతి మొదలుకొని పదవ తరగతి వరకు విద్యార్థినీలు విజయవంతంగా పాల్గొనడం జరిగింది. వీరికి ఏకాగ్రత, తల్లిదండ్రుల పట్ల గౌరవం, పెద్దవారిపట్ల వినయము, గురువుల పట్ల పూజనీయమైనటువంటి మనోధైర్యాన్ని నింపుటకు, ఈ కార్యక్రమాన్ని చేపట్టి, అదేవిధంగా ఈనాడు జరుగుతున్నటువంటి స్త్రీలపై అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నటువంటి సందర్భంగా సెల్ఫ్ డిఫెన్స్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు మొదటిరోజు సందర్భంగా 200 మంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం శ్రీశైలంలో విజయవంతం చేసి, ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ నలుమూలల స్థానికమైనటువంటి, విద్యార్థుల కుటుంబాల అనుమతితో, స్కూల్స్ యజమాన్యం అనుమతితో ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్లో విస్తృత స్థాయికి తీసుకువెళ్లాలని, లేడీస్ సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తోటకొండ సౌజన్య సంకల్పించడం జరిగింది. ఈ విషయంపై మధ్యప్రదేశ్ నుండి ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు బల్వంత్ సింగ్ దేవుడా, త్రీడీ డాన్ బ్లాక్ బెల్టు, మార్టియల్ ఆర్ట్స్ ట్రైనర్, వరల్డ్ రికార్డ్ హెూల్డర్ వీరి ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరుగుతున్నది. ఈ మహాకార్యానికి సహకారంగా శివోహం టెంపుల్ ట్రస్ట్ నిర్వాహకులైనటువంటి అంతిరెడ్డి అరవింద్ రెడ్డి పూర్తి బాధ్యతను స్వీకరించి ఈ మహాకార్యాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్త్రీలకు యూనిఫామ్ మరియు షూ, ఉత్తీర్ణత పత్రాన్ని ఆయా పెద్దల సమక్షంలో, అందజేయడం జరుగుతుందని తెలియపరుస్తున్నాము అని,శ్రీశైలం శివోహం టెంపుల్ ట్రస్ట్ నిర్వాహకులు అంతిరెడ్డి అరవింద్ రెడ్డి తెలిపారు.

## సంక్రాంతి జాతర దృష్ట్యా ప్రాతకోటలో కార్డెన్ అండ్ సెర్చ్..... ముచ్చుమర్రి..ఎస్ఐ.. నరేంద్ర



**నందికొట్కూర్ జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాతకోట గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ఆదివారం నిర్వహించినట్లు ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేంద్ర తెలిపారు. రాబోయే సంక్రాంతి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి బాల్య వివాహాల నివారణ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే రికార్డులు లేని వాహనాలను తనిఖీ చేసి నిబంధనల ప్రకారం జరిమానాలు విధించినట్లు ఎస్ఐ ముచ్చుమర్రి వెల్లడించారు.

## ఆవాస ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ చల్లా



**ఆలమూరు, జనవరి 11(అఖండ భూమి న్యూస్):** కాకినాడలో జరిగిన ఆవాస ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ సందర్భంగా జరిగిన సంగీత విభావరిలో గాయని గాయకులు కృష్ణ, గీతామాధూరి పాడిన పాటలు శ్రోతలను అలరించాయి. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ బాబు,మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి,మెట్ల రమణబాబు, అమలాపురం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ నల్లా విష్ణు,నల్లా పవన్,సంకు స్వరూప్, అంజలి దంపతులు,చల్లా నానాజీ, చల్లా లక్ష్మీభూషణం, ఎలుగుబంటి సాయిబాబు,నామని దుర్గా ప్రసాద్ రావు(డిపిరావు), నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో వేణు రెస్టారెంట్ ప్రారంభించిన జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం రోడ్డులోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎదురుగా వేణు రెస్టారెంట్ ప్రారంభించిన జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు అత్యంత ఆప్తులు మా సోదర సమానులు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖ బుల్లి రాజు గారి సోదరుడు రేఖ వేణుగోపాల్ నూతనంగా ప్రారంభించిన వేణు రెస్టారెంట్లో బిర్యానీస్, ఫాస్ట్ ఫుడ్స్, వివాహాది శుభకార్యాలకు క్యాటరింగ్ అండ్ మీల్స్ సరసమైన ధరలకే అందించేందుకు ఈ వేణు రెస్టారెంట్ ప్రారంభించారని వీరి రెస్టారెంట్ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, రేఖ బుల్లి రాజు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, జగ్గంపేట రాజపూడి సొసైటీ చైర్మన్ లు బుర్రి సత్తిబాబు, ఉప్పలపాటి వెంకటేశ్వరరావు (బుల్లబ్బు), గోవిందపురం సర్పంచ్ కమ్మెల వెంకటేశ్వరావు, వియ్యపు అప్పలస్వామి, కేసిరెడ్డి శ్రీను, గల్లా శ్రీను, కందుల సీతారాం, ముమ్మన దుర్గాప్రసాద్, గని శెట్టి సన్యాసిరావు, బత్తుల వెంకన్న, గుడివాడ రాజారావు, గల్లా బాబ్జి, బాలెం బాబురావు, మంచాల హేమాద్రి, పెదగాడ శ్రీను, గెడ్డం అచ్చిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 11:** జగ్గంపేటలో జనవరి 12వ తేదీ సోమవారం కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సంక్రాంతి సంబరాల పనులను ఆదివారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పర్యవేక్షించారు. అధికారులను పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు అనంతరం జగ్గంపేట ఎస్ ఐ టి రఘునాథరావు తో ట్రాఫిక్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ట్రాఫిక్ ను మళ్ళించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేకి ఎస్సై ట్రాఫిక్ ఆంక్షలు ఎమ్మెల్యేకి వివరించారు. ఈ ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు టిడిపి ప్రభుత్వంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించే వారిమని తరువాత వైసిపి ప్రభుత్వం సంక్రాంతి సంబరాలు నిర్వహించడం మర్చిపోయిందని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండో సంవత్సరం కూడా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అధికారులను అన్ని రకాలుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడప భారత్, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఉప్పలపాటి బుల్లబ్బు, దాపర్తి సీతారామయ్య, సిడిపిఓ పూర్ణిమ, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం ఎంపీడీవోలు, అధికారులు, కుటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తుల విరాళం



**శ్రీశైలం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు కె. బాబురావు, అవనిగడ్డ వారు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,000/-లను పథకానికి అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## కామ్రేడ్ మాదల వలసరావు సేవలు చిరస్మరణీయం

సిపిఐ పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ



**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు మాదలవలసరావు గిరిజన ప్రాంతానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అల్లూరి జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. సిపిఐ పార్టీ 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఎం మాకవరం నడిం పాలెం లో మాదలవలసరావు స్థూపాన్ని మాసాడ సోమరాజు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పుట్టుక సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతం సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ అనేక ఉద్యమాల్లో పాల్గొని ప్రజల సమస్యలు పరిష్కరించిన మహెూన్నతమైన వ్యక్తి మాదలవలస రావని కొనియాడారు ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రవాడ దేముడు మాజీ సర్పంచ్ పొడుగు సూరిబాబు ఎం మాకవరం సూపర్ సర్పంచ్ కోడ రాజబాబు ధన్యం రాజు కనకరాజు జీలుగు అచ్చిరాజు కుర్రు సత్యనారాయణ బంటు పెంటయ్య మాదలవలసరావు కుటుంబ సభ్యులు మాదల సన్యాసమ్మ కుమారుడు జగదీష్ తో పాటు పంచాయతీలో ఉన్న సానుభూతిపరులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీశైలం దేవస్థానంలో మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**శ్రీశైలం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంలో మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలుమకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకొని జనవరి 12వ తేదీ నుండి 18,వ తేదీ వరకు సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పంచాహ్నికదీక్షతో ఏడురోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 18,వ తేదీన ముగియనున్నాయి. సంప్రదాయాన్ని అనుసరించి శ్రీ మల్లికార్జునస్వామివారికి ఏటా రెండుసార్లు అనగా మకర సంక్రమణం సందర్భంగా సంక్రాంతిబ్రహ్మోత్సవాలు మరియు మహాశివరాత్రి సందర్భంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఈ బ్రహ్మోత్సవాల ప్రారంభంగా 12,వ తేదీ ఉదయం 9.15 గంటలకు శ్రీస్వామివారి యాగశాల ప్రవేశ కార్యక్రమం నిర్వహించబడుతుంది. తరువాత వేదపండితులు చతుర్వేద పఠనాన్ని చేయడం జరుగుతుంది. అనంతరం లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠిస్తారు. సంకల్ప పఠనం తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడుతుంది. గణపతి పూజ తరువాత వృద్ధి, అభ్యుదయాల కోసం స్వస్తి పుణ్యాహవాచనం జరిపించబడుతుంది. ఈ కార్యక్రమాల తరువాత బ్రహ్మోత్సవ నిర్వహణకు అధ్వర్యం వహించే శివపరివార దేవుడైన చండీశ్వరునికి విశేషపూజలు జరిపించబడతాయి. అనంతరం కంకణధారణ, ఋత్విగ్వరణం, అఖండదీపారాధన, వాస్తుపూజ, వాస్తుహోమం, మండపారాధనలు, కలశస్థాపన, పంచావరణార్చనలు, జపానుష్ఠానములు, పారాయణలు నిర్వహించ బడతాయి. 12,వ తేదీ సాయంకాలం 5.00, గంటల నుండి అంకురారోపణ, అగ్నిప్రతిష్ఠాపనల కార్యక్రమాలు జరిపించబడుతాయి. తరువాత సాయంత్రం 7.00గంటల నుండి



ధ్వజారోహణ, ధ్వజపటావిష్కరణ ఆయా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ముక్కోటిదేవతలను, సకల సృష్టిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకుగాను ఈ ధ్వజారోహణ కార్యక్రమం జరిపించబడుతుంది. బ్రహ్మోత్సవాలలో భాగంగానే ప్రతిరోజు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు, మండపారాధనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం, చండీహోమం, నిత్యహవనాలు జరిపించబడతాయి. బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు నుండి అనగా 13,వ తేది నుండి శ్రీస్వామిఅమ్మవార్లకు వాహన సేవలు నిర్వహించబడుతాయి. 15,వ తేది మకరసంక్రాంతి రోజున బ్రహ్మోత్సవ కల్యాణం జరిపించబడుతుంది. 17,వ తేదీ ఉదయం యాగపూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం నిర్వహించబడుతాయి. సాయంత్రం సదస్యం, నాగవల్లి, ధ్వజావరోహణ నిర్వహించబడుతాయి. బ్రహ్మోత్సవాలలో చివరిరోజైన 18,వ తేది రాత్రి జరిగే పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవలతో ఈ ఉత్సవాలు ముగియనున్నాయి.

తేది వాహన సేవ, విశేష కార్యక్రమము

12.01.2026,ధ్వజారోహణ

13. 01.2026,భృంగివాహనసేవ




14. 01.2026,కైలాసవాహనసేవ,

15. 01.2026,నందివాహనసేవ, బ్రహ్మోత్సవ కల్యాణం,

16. 01.2026,రావణవాహనసేవ

17. 01.2026,పూర్ణాహుతి, త్రిశూలస్నానం, సదస్యం,నాగవల్లి,, ధ్వజావరోహణ

18. 01.2026,అశ్వవాహన సేవ, పుష్పోత్సవం, శయనోత్సవం

కొన్ని ఆర్జిత సేవలు నిలుపుదల

ఉత్సవాల సందర్భంగాఈ నెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆర్జిత మరియు ప్రత్యక్ష పరోక్షసేవలైన రుద్రహోమం, మృత్యుంజయహోమం, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి కల్యాణం మరియు శ్రీ స్వామిఅమ్మవార్ల కల్యాణం, ఏకాంతసేవ మరియు గణపతి హోమం పరోక్షసేవ,ఉదయాస్తమానసేవ, ప్రదోషకాల సేవ, ప్రాత: కాల సేవలను నిలపుదల చేయబడ్డాయి.

# 'మహనీయుల విగ్రహాలకు 'వినతి పత్రాలను' అందజేసిన, వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ'




మహనీయులకు నీరాజనాలు' కార్యక్రమం చేపట్టిన జేఏసీ







**రాజమహేంద్రవరం; జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు తక్షణం ఎన్నికలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ వివిధ రకాలుగా ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తున్న 'వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ' ఆదివారం 'మహనీయులకు నీరాజనాలు' కార్యక్రమం చేపట్టింది. దీనిలో భాగంగా నగరంలోని వివిధ ముఖ్య కూడళ్ళ వద్ద నెలకొల్పిన మహనీయుల విగ్రహాలకు 'వినతి పత్రాలను' అందజేశారు. గణేష్ చౌక్ వద్దనున్న రాజమండ్రి ప్రెస్ క్లబ్ నుంచి ప్రదర్శనగా బయల్దేరి తొలుత స్థానిక గోకవరం బస్టాండు వద్దగల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందజేశారు. అటు తర్వాత జాంపేట జంక్షన్ మహాత్మా గాంధీ విగ్రహానికి, నందం గనిరాజు జంక్షన్ వద్ద మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, గోదావరి గట్టున జ్యోతిరావు పూలే, డీలక్స్ సెంటర్ వద్ద పొట్టి శ్రీరాములు, చర్చిపేట ఎదురుగా బాబూ జగజ్జీవన్ రామ్, ధవళేశ్వరం లో వంగవీటి మోహనరంగా విగ్రహాలకు వినతి పత్రాలు అందజేసి వినూత్న తరహాలో జేఏసీ తమ నిరసనను తెలిపింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ చేబోలు రాజు, కన్వీనర్ డీ అబ్రహం లింకన్, కో కన్వీనర్ వీ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎంతగానో పాటుపడిన మహనీయుల స్ఫూర్తితో.. కొంతమంది స్వార్థపరుల కోరల్లో చిక్కి భ్రష్టుపట్టిన రాజమండ్రి ప్రెస్ క్లబ్ ను ఎలాగైనా కాపాడాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. న్యాయం కోసం, తమ ప్రధానమైన డిమాండ్ల సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో రిలే దీక్షలకు ఉపక్రమించిన విషయం తెలిసిందే అన్నారు. అయితే అధికారుల కోరిక మేరకు రిలే దీక్షలను తాత్కాలికంగా వాయిదా వేశామని చెప్పారు. తమ ఆందోళనను మాత్రం విరమించలేదని స్పష్టం చేశారు. తదుపరి కార్యాచరణలో భాగంగా "మహనీయుల కు కలం వీరుల నీరాజనాలు" కార్యక్రమం నిర్వహించామన్నారు. ఎవరికైనా బైలా అంటే ఒక పవిత్రమైన గ్రంథం వంటిదని, అటువంటి బైలాలోని నిబంధనలను తుంగలోకి తొక్కి..ఆరేడేళ్ళుగా ఎన్నికలు నిర్వహించకుండా గుత్తాధిపత్యం వహించడం దారుణం, క్షమించరాని నేరమే అన్నారు. ఏటా నిర్వహించాల్సిన ఎన్నికలను ప్రజాస్వామ్య బద్ధంగా జరపకుండా.. ఒకరిద్దరు పెత్తందార్లుగా




వ్యవహరిస్తూ మొత్తం మీడియా విలువలకు ఉప్పు పాతరేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్న లోపాలను ప్రభుత్వానికీ పాలకులకు ఎత్తి చూపే..పాత్రికేయ వ్యవస్థలోనే భరించరాని దుర్గంధం వస్తే ఎవరికి చెప్పాలని ప్రశ్నించారు. ప్రెస్ క్లబ్ పేరిట జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలకు అడ్డుకట్ట వేయకుంటే..కొన్నాళ్ళకు ప్రెస్ క్లబ్ నాదని కబ్జా చేసినా ఆశ్చర్యం లేదని, అంత వరకూ సమస్య శృతిమించకూడదనే ఉద్దేశంతో వర్కింగ్ జర్నలిస్టులు జేఏసీగా ఏర్పడి ఉద్యమ బాట పట్టాల్సి వచ్చిందని చేబోలు రాజు, డీ అబ్రహం లింకన్, వీ రవికుమార్ తెలిపారు.

## న్యాయం కోసం ఆమరణ దీక్షలకైనా సిద్ధమే..

ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, న్యాయమైన తమ డిమాండ్ల సాధన కోసం అవసరమైతే ఆమరణ దీక్షలు చేయడానికైనా సిద్ధమే అన్నారు. అయితే అధికారుల స్పందన చూస్తుంటే.. పరిస్థితి అంత వరకూ రాదనే అనుకుంటున్నామన్నారు. ఏది ఏమైనా.. వారం పది రోజుల్లో సమస్యకు పరిష్కారం లభిస్తుందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. జాప్యం చేయకుండా.. పరిస్థితి చేజారకుండా ప్రెస్ క్లబ్ ను వెంటనే అధికారులు స్వాధీనం చేసుకోవాలన్నారు. లేకుంటే ప్రెస్ క్లబ్ కు, క్లబ్ పర్యవేక్షణలో ఉన్న నాలుగు దుకాణాలకు తాళాలు వేసి, ప్రత్యేక అధికారిని వెంటనే నియమించాలని డిమాండు చేశారు. ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కార్యకలాపాలు కొనసాగాలని, అర్హులైన పాత్రికేయులు అందరికీ సభ్యత్వాలు ఇవ్వాలని, రద్దుచేసిన సభ్యత్వాలను పునరుద్ధరణ చేయాలని, ఏడేళ్ళ జమా ఖర్చులపై సమగ్ర విచారణ చేయాలని జేఏసీ ప్రతినిధులు కోరుతున్నారు. ఈ నెల 18వ తేదీలోగా తమకు అధికారుల నుంచి స్పష్టమైన హామీ, ప్రక్షాళన దిశగా చర్యలు చేపడతారని ఆశిస్తున్నామని అన్నారు. లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని, ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదని జేఏసీ చైర్మన్ చేబోలు రాజు, కన్వీనర్ డీ అబ్రహం లింకన్, కో కన్వీనర్ వీ రవికుమార్ తెలిపారు.

# మీ నమ్మకాన్ని గుండెల్లో పెట్టుకుని ఈ నగరాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ చేస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను,"

నగరాన్ని అభివృద్ధి చేయడం... ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

- పుష్కరాల రేవులో అంబరానంటిన సంక్రాంతి సంబరాలు

- ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం







**రాజమహేంద్రవరం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** ఇతర నగరాలకు ధీటుగా నగరాన్ని అభివృద్ధి చేయడం... ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నగర టీడీపీ ఆధ్వర్యంలో పుష్కరాల రేవు వద్ద జరిగిన సంక్రాంతి సంబరాలు అంబరానంటాయి. భోగి మంటలు, హరిదాసులు, కోడి పందాలు, పల్లెటూరు సెట్టింగులు.. సంక్రాంతి శోభ పుష్కరాల రేవు వద్ద పల్లెటూరు వాతావరణం తలపించింది. అలాగే సంక్రాంతిని పురస్కరించుకుని నగరంలోని 42 డివిజన్లలో భవాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నిర్వహించిన ముగ్గుల పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పుష్కరాల రేవులో భోగి మంటలు వెలిగించారు. ముగ్గుల పోటీలు... ఈ సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న నా ఆడపడుచులందరికీ మీ తమ్ముడి హృదయపూర్వక నమస్కారాలు. ఈ జనసందోహం చూస్తుంటే ఒకటి అర్థమవుతోంది.. మన కూటమి ప్రభుత్వంపై మీకు ఎంత నమ్మకం ఉందో, నాపైనా మీకు ఎంత మమకారం ఉందో ఈ ముగ్గులే సాక్ష్యం!. మాట ఇచ్చాం.. నిలబెట్టుకుంటున్నాం.. మీ ఎమ్మెల్యేగా ఈ 18 నెలల్లో నేను చేసిన పనులు మీ కళ్లముందే ఉన్నాయి!" అని పేర్కొన్నారు. పట్టుబట్టి కేవలం 18 నెలల్లోనే సుమారు రూ. 290 కోట్లతో నగరాభివృద్ధి, వివిధ సంస్థల సిఎస్ఆర్ నిధులు రూ.7 కోట్లు తెచ్చి విద్యా సంస్థలు, ప్రభుత్వ వైద్యాలయాలు, పార్కుల్లో సౌకర్యాలు సమకూర్చాడు మీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అంటూ వివరించారు. రివర్ ఫ్రంట్ నిర్మాణాన్ని పూర్తి చేస్తూ, రాజమండ్రిని క్రీడా రాజధానిగా మార్చడానికి ఖేలో ఇండియా ద్వారా రూ.14 కోట్ల నిధులు తీసుకురావడం జరిగింది. యువతకు ఉద్యోగాల కోసం నగరానికి రూ.100 కోట్ల భారీ పెట్టుబడులు తీసుకువచ్చాం. మహిళల భద్రతకు 'మీ భద్రత – మా బాధ్యత' అంటూ అండగా నిలబడి, రౌడీ షీటర్లు, గంజాయి మూకలను ఆటకట్టి నగరంలో ఉక్కుపాదం మోపుతున్నారు. »»Say No to Drugsμμ కార్యక్రమాన్ని తీర్చిదిద్దుతూ, అనారోగ్యంతో ఉన్న పేదలకు జవీ=ఖీ ద్వారా సుమారు 3,72,00,000 కోట్ల రూపాయల సాయం అందించాం. పబ్లిసిటీ కోసం ఫ్లెక్సీలు వేయడం తనకు చేతకాదని, సాయం అంటూ వచ్చే వారికి నిరాశ పరచకుండా వారికి కావాల్సిన సాయం చేయడం తమకు ఆనవాయితీ అని అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు వెంటనే ప్రయోజనాలు అందేలా చూస్తాము" అని పేర్కొన్నారు. రాజమండ్రి అభివృద్ధి, ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం! అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాజమండ్రి అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. నగర టీడీపీ అధ్యక్షులు మజ్జి రాంబాబు అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, గౌతమీ జీవ కారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు, ఆర్యాపురం బ్యాంక్ చైర్మన్ చల్లా శంకరరావు, పందిరి మహా దేవుడు సత్రం చైర్మన్ రెడ్డి మణేశ్వరరావు, నగర టీడీపీ అధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, కోటిలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొయ్యల రమణ, నగర బిసి సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి, నగర కార్యనిర్వాహక కార్యదర్శి మొకమాటి సత్యనారాయణ, కోశాధికారి శెట్టి జగదీష్, క్లస్టర్ ఇంచార్జ్ లు కొల్లి బుజ్జి, కంటిపూడి శ్రీనివాస్, మైనారిటీ నాయకులు అబ్దుల్లా, జిల్లా అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, మహిళ నాయకురాళ్లు మాలే విజయలక్ష్మి, ద్వారా పార్వతి సుందరి, కోసూరి చండిప్రియ, కప్పుల వెలుగు కుమారి, అప్సరి, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్న రాజు, నగర టీడీపీ కార్యదర్శి ఎం డి అస్లాం తదితరులు మాట్లాడారు. అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బ్లోఔట్ కంట్రోల్ టీమ్ ను అభినందించిన ఎంపీ హరీష్ బాలయోగి





**జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో బ్లోఔట్ ను అదుపు చేసి మూసివేసిన కంట్రోల్ టీమ్ ను అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి అభినందించారు. తొలుత ఘటన వద్ద వెల్ ను మూసివేతకు అమర్చిన బీఓపి ని పరిశీలించారు. అతి తక్కువ సమయంలోనే ప్రాంతీయ సాంకేతికతో బ్లోఔట్ ను కంట్రోల్ చేసిన బ్లోఔట్ కంట్రోల్ టీమ్ ను ఎంపీ హరీష్ బాలయోగి దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# జిన్నో సమ్మిట్ ను యువత సద్వినియోగం చేసుకోవాలి

ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**ప్రత్తిపాడు జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25 వ తేదీన ఏలేశ్వరం వేదిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న జిన్నో సమ్మిట్ కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు.జిన్నో సమ్మిట్ ఎక్స్ట్రీమ్ ఇన్ ఇన్నోవేషన్ ?2026 కు సంబంధించిన అధికారిక పోస్టర్ను ముద్రగడ గిరిబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ,"గ్రామీణ ప్రాంతాల్లో టెక్నాలజీ, ఇన్నోవేషన్ను ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న జిన్నో సమ్మిట్ 2026 లో ముఖ్య అతిథిగా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు, యువ పారిశ్రామికవేత్తలు, ఇన్నోవేటర్లతో నేరుగా కలుసుకుని వారి ఆలోచనలను తెలుసుకోవడం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నానన్నారు.ఈ భారీ సమ్మిట్ను గ్రామీణ ఆంధ్రప్రదేశ్లో నిర్వహించేందుకు ముందుకు వచ్చిన స్పార్క్ సంస్థను అభినందించారు.స్పార్క్ చైర్మన్ సందీప్,సంస్థ సి ఈ ఓ ప్రదీప్ ను గిరిబాబు ఈ సందర్భంగా అభినదించారు.గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీసి, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టార్టప్స్ రంగాల్లో అవకాశాలను అందించే వేదికగా ఈ సమ్మిట్ నిలవనుందని నిర్వాహకులు తెలిపారు ఏలేశ్వరం యువత అంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్పార్క్ ఫౌండేషన్ ?ప్రతినిధులు నవనీత్, రమ్య, అంజితదితరులుపాల్గొన్నారు

# పదవ తరగతిలో మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యం: ఎస్టీయు



**యర్రగొండపాలెం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థిని విద్యార్థులు మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యంగా ఎస్ టి యు రూపొందించిన ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్ ను ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖ అధికారులు పి. ఆంజనేయులు, మల్లు నాయక్ ఆవిష్కరించడం మైనది ఎంఈఓ గారు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఎస్ టి యు సహకారము తో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదోవ తరగతి పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయడం చాలా శుభ పరిణామం అని కొనియాడారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దే నాయక్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువులో ముందు ఉండాలన్న సంకల్పంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బ్లూ ప్రింట్ ఆధారంగా 100 కు 100% మార్కుల సాధనే లక్ష్యంగా రూపొందించిన ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు మంచి ఉపయోగకరమైనదని అన్నారు. మురారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మాట్లాడడం జరిగింది ఎస్ టి యు రూపొందించిన బుల్లెట్ కి పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు. మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆర్. దేశా నాయక్, ఎర్రగొండపాలెం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శామ్యూల్ , డి తిరుపతి నాయక్, గౌరవ అధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జీవి నరసయ్య, రాష్ట్ర కౌన్సిలర్ డి ఆత్మానంద ప్రభాకర్ , ఎస్.కె కలాం కె అంకన్న ,సతీష్, ఆంజనేయులు, గుల్సన్ బాషా రామ్మోహన్రావు,తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్ఐఓ రాష్ట్ర స్థాయి సమావేశంలో యర్రగొండపాలెం యూనిట్కు ప్రతిష్ఠాత్మక అవార్డు

ఎలూరులో ఘనంగా రాష్ట్ర నాయకుల సమావేశం -- 2025లో ఉత్తమ పనితీరుకు 'ఎమర్జింగ్ యూనిట్'గా ఎంపిక




**యర్రగొండపాలెం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** ఎలూరు కేంద్రంగా స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఓ) ఆంధ్రప్రదేశ్ జోన్ ఆధ్వర్యంలో 2026 జనవరి 10, 11 తేదీలలో రాష్ట్ర స్థాయి నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఓ చేపట్టిన విద్యా, సామాజిక, విద్యార్థి అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. 2025 సంవత్సరంలో అన్ని విభాగాల్లో చురుకుగా పని చేస్తూ సంస్థాగత అభివృద్ధికి విశేషంగా తోడ్పడిన యూనిట్ల పనితీరును రాష్ట్ర నాయకత్వం సమీక్షించింది. విద్యార్థులలో విద్యాపరమైన అవగాహన పెంపొందించడం, విద్యార్థి హక్కులపై చర్చలు, సామాజిక సేవా కార్యక్రమాలు, నాయకత్వ శిక్షణ శిబిరాలు, సభ్యత్వ విస్తరణ వంటి అంశాల్లో విశేష ప్రగతి సాధించిన యర్రగొండపాలెం యూనిట్ను ప్రత్యేకంగా గుర్తించింది. ఈ సందర్భంగా యర్రగొండపాలెం యూనిట్కు లి"ఎస్ఐఓ ఎమర్జింగ్ యూనిట్ -- పెర్ఫార్మెన్స్ అవార్డు"లిను ప్రకటించి, రాష్ట్ర బాధ్యులు ఆమిర్ ఫాహెద్ మరియు రాష్ట్ర జనరల్ సెక్రటరీ హాఫీజ్ చేతుల మీదుగా యూనిట్ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు, విద్యార్థుల్లో నైతిక విలువలు, విద్యాపరమైన చైతన్యం, సామాజిక బాధ్యత పెంపొందించడమే ఎస్ఐఓ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి సమావేశంలో రాబోయే కాలంలో చేపట్టాల్సిన కార్యాచరణ, విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు, విద్యా హక్కుల పరిరక్షణ, సామాజిక ఐక్యత కార్యక్రమాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించారు. యర్రగొండపాలెం యూనిట్కు లభించిన ఈ గౌరవం రాష్ట్రవ్యాప్తంగా ఇతర యూనిట్లకు ఆదర్శంగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# నాతవరంలో కె ఎస్ ఆర్ స్పోర్ట్స్ లీగ్ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా కె ఎస్ ఆర్ స్పోర్ట్స్ లీగ్ ఉమెన్స్ కబడ్డీ పోటీలను ఆదివారం మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఎస్ఆర్ టీం ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా నాతవరం గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు తోపాటు స్పోర్ట్స్ నిర్వహించడం జరిగింది . అందులో భాగంగా మహిళల తో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందని గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ద్వితీయ బహుమతిగా 9000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం ఉండడానికి క్రీడలు ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పైల పోతురాజు శెట్టి సత్యనారాయణ నేతల విజయకుమార్ పైల సూరిబాబు పారుపల్లి దాసు అప్పిరెడ్డి మాణిక్యం శెట్టి లోవ తూతిక నాగేశ్వరరావు గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి పండుగ సందర్భంగా జాతీయ స్థాయిఎడ్ల బలప్రదర్శన పోటీలు....

ముఖ్య అతిథిగా.. వైఎస్ఆర్సిపి రాష్ట్ర యూత్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్. బైరెడ్డి. సిద్ధార్థ రెడ్డి...



**నందికొట్కూరు జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెంలో జాతీయ స్థాయిఎడ్ల బలప్రదర్శన పోటీలు అదిరిపోయే విధంగా ప్రారంభం అయ్యాయి.యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ లో ఆదివారం మొదలైన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎడ్ల పందెముల బలప్రదర్శన పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి

**ముఖ్య అతిథులుగా:** యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , ప్రకాశం జిల్లా జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ,మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి , కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ , జండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి తరలివచ్చిన మేలురకపు ఒంగోలు గిత్తల విన్యాసాలు ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి.మన జాతి సంపదను, సంస్కృతిని కాపాడుకోవడంలో ఇలాంటి పోటీలు ఎంతో కీలకమని, ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీలను వీక్షించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు మరియు వేలాదిమంది రైతు వారి క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరిజిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా

స్వాతంత్ర సమరయోధుడు శ్రీ వడ్డే ఓబన్న గారి జయంతి వేడుకలు ....



**రాజమహేంద్రవరం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఎస్పి శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు స్వాతంత్ర సమరయోధుడు శ్రీ వడ్డే ఓబన్న గారి జయంతి వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా పోలీసు వారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ( ఏ ఆర్) శ్రీ ఎల్. చెంచి రెడ్డి గారు, డి.ఎస్.పి( ఎస్ బి) శ్రీ బి. రామకృష్ణ గారు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొని, శ్రీ వడ్డే ఓబన్న గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## కొత్తపేటలో ఊరు వాకిలి ప్రారంభం

ఊరు వాకిలి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సోదరుడు



**దేవనకొండ, జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కొత్తపేట గ్రామ సర్పంచ్ షేకమ్మ సర్పంచ్ ఎన్నికల్లో ఊరికిచ్చిన మాటను నిలబెట్టుకొని రూ 5 లక్షల సొంత నిధులతో నిర్మించిన ఊరి వాకిలి నిర్మాణాన్ని ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి సోదరుడు బూసినే శ్రీరాములు ఆదివారం సర్పంచుతో కలిసి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సోదరుడుతో కలిసి హాజరైన మండల జెడ్పిటిసి కిట్టు, మండల వైసీపీ నాయకులు హంపి రెడ్డి,ప్రేమ నాథ్ రెడ్డి, నారాయణరెడ్డి, చంద్రన్న లకు సర్పంచ్ కుమారుడు గ్రామ వైసిపి నాయకుడు బాబు దుశ్శాలవ, పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సురేంద్ర, వైసిపి నాయకులు నరసింహస్వామి,ఎల్కే శ్రీనివాసులు, ఆనంద్, మాదన్న, గోవర్ధన్ రెడ్డి ,ఉప్పర రవి, కౌలుట్ల, ముని రంగడు నరసింహులు, భాష పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా శ్రీ వైష్ణవి నాట్యాలయం, తూర్పుగోదావరి వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, శివపంచాక్షరి, శివ శంకరం, నటరాజస్తోత్రం తదితర గీతాలకు లక్ష్మి భవ్యశ్రీ, ప్రవల్లి, కంచెలలిత, సి.ఎస్. మోక్ష తదితర గీతాలకు ప్రియాంక, రామతులసి, అర్చన, ధనుశ్రీ, అంబిక తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా జీవన వాహిని చారిట్రబుల్ ట్రస్ట్, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి కౌత్వం, గణనాయక, శివపంచాక్షరి, శివశంభో, జతిస్వరం, నటరాజకౌత్వం తదితర గీతాలకు జయంత్‌కుమార్, మహిమ, కార్తిక్, భాగ్యవత్, శరణ్య తదితరులు నృత్య ప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## శ్రీ స్వామి అమ్మవార్ల పల్లకీ ఉత్సవం



**శ్రీశైలం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణంకోసం దేవస్థానం శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తుంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా సర్కారి సేవగాజరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## సాంప్రదాయ సంక్రాంతి ముద్దు కోడి పందాలు వద్దు ఎస్సై వెంకటేశ్వరరావు

పండగ పేరుతో జూదం కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

రౌతులపూడి పోలీసులు హెచ్చరిక





**రౌతులపూడి జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** రానున్న సంక్రాంతి పండుగ --2026 సందర్భంగా కోడిపందాలు ఎటువంటి రూపంలోనైనా పూర్తిగా నిషేధించబడినవి కోడిపందాలు చట్టవిరుద్ధమైనవి , జంతువులపై క్రూరత్వంగా పరిగణించబడతాయని మరియు జంతు క్రూరత్వ నిరోధక చట్టం 1960 ఆంధ్రప్రదేశ్ గేమింగ్ చట్టం 1974 తదితర చట్టాల ప్రకారం కఠిన శిక్షార్హమైనవని కోడిపందాల నిర్వహణకు వ్యవసాయ భూములు,వ్యక్తిగత స్థలాలు తోటలు లేదా ప్రజా ప్రదేశాలలో ఎక్కడైనా నిర్వహించేందుకు అనుమతి ఇవ్వబడదు కోడిపందాల నిర్వాహకులు పాల్గొనేవారు ప్రోత్సహించేవారు భూమి యజమానులు పందెం వేసేవారు మరియు మద్యం విక్రేతలకు చట్ట ప్రకారం ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలకు లోనవుతారని ప్రజలకు స్పష్టంగా హెచ్చరికలు జారి చేయడమైనది 11.01.2026.వ తేదీన రౌతులపూడి పోలీస్ లు రౌతులపూడి మండలం లోని రౌతులపూడి బలరాంపురం ములగపూడి గ్రామాలలో కోడిపందేలు గుండాటలు నిర్వహించడానికి అనుమానం ఉన్న ప్రదేశాలు ను గుర్తించి బరేలను ధ్వంసం చేసి అక్కడ హెచ్చరిక ఫ్లెక్సీ? ను ఏర్పాటు చేయడం జరిగింది కోడిపందాల ఏర్పాట్లు లేదా నిర్వహణకు సంబంధించి ఏ సమాచారం అందిన వెంటనే తక్షణ చర్యలు తీసుకోబడతాయి వ్యక్తిగత భూములపై కోడిపందాలకు అనుమతి ఇవ్వడం కూడా నేరంగా పరిగణించబడుతుంది

# మంజీరా కన్వెన్షన్ హాల్ నందు మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

సుమారు 70 కంపెనీలు పాల్గొనగా సుమారు 4850 మంది నిరుద్యోగ యువతీ యువకులు...

సిటీ లోని పలు విద్యాసంస్థల నుండి పాల్గొన్న యువత....

విశేష స్పందన...

కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ లేదు, నిరుద్యోగ భృతి లేదు, ఎటూ దిక్కుతోచని యువత, జగన్ పార్టీ తరపున నా వంతు కర్తవ్యం అన్న భరత్...

కార్యక్రమానికి పలువురు మాజీ శాసన సభ్యులు హాజరు...








**రాజమహేంద్రవరం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి సిటీ లో మంజీరా కన్వెన్షన్ హాల్ నందు మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్య సభ సభ్యులు, మాజీ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, కోనసీమ డాక్టర్ అంబేద్కర్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకటరావు, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస నాయుడు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు, మాజీ రుడా చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, పార్లమెంట్ సమన్వయ కర్త డాక్టర్ గూడూరు శ్రీనివాస్, ట్రేడ్ యూనియన్ నాయకులు వాసంశెట్టి గంగాధర రావు తదితరులు పాల్గొన్నారు. సుమారు 70 కంపెనీలు, 4000 మంది యువతీ యువకులు పాల్గొనారు వారిలో ఈ రోజు వారి ప్రతిభకు సుమారు 450 మందికి నియామక పత్రాలు అందచేశారు, తదుపరి రెండో రౌండ్ ఇంటర్వ్యూ లు జరుగుతాయని అప్పుడు సుమారు 400 మందికి ఉపాధి వచ్చే అవకాశం, అలాగే వచ్చిన నిరుద్యోగ యువతకు కొంత వెసులుబాటు కలుగచేసి వారికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరిన భరత్ . ఉద్యోగం రాని యువత కంగారు పడవలసిన అవసరం లేదని, ఉద్యోగ విషయంలో వాళ్లకు నేను ఎప్పుడూ సహాయ సహకారాలు ఇస్తాను అని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్నా జాబ్ క్యాలెండర్ వాగ్దానం తుంగలోకి తొక్కి,నిరుద్యోగ భృతి కి పాతరేసి నిరుద్యోగ యువతను త్రిశంకు స్వర్గం లోకి నెట్టివేసిన ప్రభుత్వ వైఖరి ని ప్రశ్నిస్తూ జగనన్న పార్టీ తరపున ఈ మేళా నిర్వహించామని భరత్ పేర్కొన్నారు... సిటీ శాసన సభ్యుడు హంగు ఆర్బాటం తప్ప ఇంకేమి లేని విధముగా ప్రవర్తిస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తగిన రీతిలో బుద్ధి చెబుతారని భరత్ మండిపడ్డారు. జగ్గిరెడ్డి గారు మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజలకోసం ఈ విధమైన కార్యక్రమాలు చేయడం మాకు ఎంతో గర్వ కారణం అని, త్వరలో కోనసీమ జిల్లాలో ఈ విధమైన కార్యక్రమం చేసే విధముగా చర్యలు చేపడతామని తెలిపారు.. మాజీ శాసన సభ్యులు తలారి వెంకటరావు, శ్రీనివాస్ నాయుడు, రౌతు సూర్యప్రకాశ రావు, తూర్పు గోదావరి జిల్లా పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ గారు తమ పార్టీ యువనేత భరత్ పిన్న వయస్సులో ఈ విధమైన కార్యక్రమం చేయడం మాకు ఎంతో గర్వకారణం అని తెలిపారు... ముగ్గుల పోటీలు పెట్టీ బహుమతులను ఇస్తున్నారు మంచిదే, ఉద్యోగ అవకాశాలు లేక యువత ఎంత బాధ పడుతున్నారో, వారి కుటుంబాలు ఎంత క్షోభకు గురి అవుతున్నారో ఈ అంధ ప్రభుత్వానికి కనపడటం లేదు, అబద్ధపు హామీలు, మోసపూరిత మాటలు వీటితో అధికారం చేపట్టి ప్రజలను వారి సమస్యలను విస్మరించి కేవలం అక్రమ సంపాదనే ధ్యేయంగా ఇసుక మాఫియా, మద్యం మాఫియా, హత్యలు, మానభంగాలు, బ్లేడ్ గంజాయి బ్యాచ్లు ఇలా నిరంకుశ పాలన తో ప్రజలను హింసిస్తున్న ఈ ప్రభుత్వ పోకడలు. భరత్ అనే నేను సిటీ ప్రజల సంక్షేమం కోసం, వారి శ్రేయస్సు కోసం, యువత శ్రేయస్సు కోసం పదవి ఉన్నా లేకపోయినా ఎప్పుడూ జగనన్న ఆదేశాలు మేరకు పని చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు. ఈ పండుగ సమయంలో ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుని ఆశీస్సులు మన అందరి మీద జగనన్న కుటుంబం మీదా ఉండాలని భరత్ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ప్రజలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఐ అజయ్ కుమార్ తండ్రి వెంకట్రామయ్య చిత్రపటానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు



**యర్రగొండపాలెం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు జిల్లా తెలగాయపాలెం గ్రామంలో యర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్ తండ్రి కొత్తపల్లి వెంకట్రామయ్య గారి పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన యర్రగొండపాలెం ఏ యమ్ సీ చైర్మన్ చేకూరి సుబ్బారావు , యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి , పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పోట్ల గోవిందు , దోర్నాల మండల టీడీపీ అధ్యక్షులు షేక్ మాబు , మాజీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ రావు పాల్గొన్న టీడీపీ కూటమి నాయకులు.

## బిజెపి మురళీకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాసరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గండేపల్లి మురళీకృష్ణ ఇంటిని శనివారం రాష్ట్ర బిజెపి నాయకులు గాదె శ్రీనివాసరావు సందర్శించి ఇటీవల మురళీకృష్ణ తండ్రి తమ్మారావు అనారోగ్యంతో మరణించినందున వారి కుటుంబాన్ని ఓదార్చే వారి బాగుయోగులు అడిగి తెలుసుకున్నారు అనంతరం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల నారాయణమూర్తి అనారోగ్యం మరణించినందున వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాతవరం మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సబి కుమార్ స్వామి కుసిరెడ్డి శివాజీ బోలెం శివ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దద్దరిల్లిన జాతీయ స్థాయిఎడ్ల బలప్రదర్శన పోటీలు






**యర్రగొండపాలెం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెంలో జాతీయ స్థాయిఎడ్ల బలప్రదర్శన పోటీలు అదిరిపోయే విధంగా ప్రారంభం అయ్యాయి.యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ లో ఆదివారం మొదలైన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎడ్ల పందెముల బలప్రదర్శన పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి

**ముఖ్య అతిథులుగా:** యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , ప్రకాశం జిల్లా జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ,మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి , కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ , జండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి తరలివచ్చిన మేలురకపు ఒంగోలు గిత్తల విన్యాసాలు ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి.మన జాతి సంపదను, సంస్కృతిని కాపాడుకోవడంలో ఇలాంటి పోటీలు ఎంతో కీలకమని, ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీలను వీక్షించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు మరియు వేలాదిమంది రైతు వారి క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## నాతవరంలో కె ఎస్ ఆర్ స్పోర్ట్స్ లీగ్ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు






**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా కె ఎస్ ఆర్ స్పోర్ట్స్ లీగ్ ఉమెన్స్ కబడ్డీ పోటీలను ఆదివారం మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఎస్ఆర్ టీం ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా నాతవరం గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు తోపాటు స్పోర్ట్స్ నిర్వహించడం జరిగింది . అందులో భాగంగా మహిళల తో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందని గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ద్వితీయ బహుమతిగా 9000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం ఉండడానికి క్రీడలు ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పైల పోతురాజు శెట్టి సత్యనారాయణ నేతల విజయకుమార్ పైల సూరిబాబు పారుపల్లి దాసు అప్పిరెడ్డి మాణిక్యం శెట్టి లోవ తూతిక నాగేశ్వరరావు గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు

## తెర్నేకల్లులో ఘనంగా ఓబన్న జయంతి

ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన గ్రామస్తులు



**దేవనకొండ, జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు కుల పెద్దలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వడ్డేర వీధి నుండి ప్రధాన రహదారుల గుండా ఓబన్న చిత్రపటాన్ని డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి బ్రిటిష్ పాలకులపై పోరాడిన ముత్తుకూరు గౌడప్ప విగ్రహం ముందు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి వ్యతిరేకంగా పడిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ముఖ్య సైనికుడుగా పని చేసిన స్వాతంత్ర సమరయోధుడు ఓబన్న అన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డ్ మెంబర్ వడ్డే మాదన్న, హనుమన్న, వెంకటరాముడు, పెద్ద లక్ష్మన్న, చిన్న లక్ష్మన్న, రంగస్వామి, దారాల పెద్దయ్య, పులికొండ, అశోకు, మాదన్న, మధు,రాజు, అంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**( రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ సిహెచ్ రాంబాబు : చెరుకుపల్లి,జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులగా తమ వంతుగా సహాయ సహకారాలను అందించడం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అని పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997 -98 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 1997 - 98 సంవత్సరంలో 10వ తరగతి చదువుకొని ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించుకొని ఒకరికొకరు నాటి చదువుకున్న స్మృతులను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా పాఠశాలకు నేడు విద్యార్థుల సౌకర్యాలు కొరకు తమ వంతుగా సహాయ సహకారాలను అందజేస్తామని ఉపాధ్యాయులకు వినయ్ పూర్వకంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం పాఠశాలలోని నాటి - నేటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు దృశ్యాలు వాళ్ళు ,పూలమాలలతో ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు ఇక్కుర్తి సుజాత, షేక్ బడుగు మణిబాబు ,తోటకూర శ్రీను, పులిగడ్డ అర్జున్ రావు, యాజలివిజయ్, చుక్క ప్రసాద్, పాఠశాల అధ్యాపక సిబ్బంది, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు

నల్లమల అభయారణ్యంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ అమ్మవారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు ప్రత్యేక పూజలు.









**శ్రీశైలం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లకు, నల్లమల అభయారణ్యంలోని శ్రీ ఇష్టకామేశ్వరీదేవి అమ్మవారికి ఆదివారం బహుళ అష్టమిని పురస్కరించుకొని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు విశేష పూజలు చేసి స్వామి, అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. దట్టమైన నల్లమల అభయారణ్యంలో అటవీశాఖ అధికారుల అనుమతితో అటవీశాఖ ఏర్పాటు చేసిన కమాండర్ జీపులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు, కుటుంబ సభ్యులు అడవిలో రోడ్డు మార్గం సక్రమంగా లేకపోయిన అతి కష్టంపై శ్రీ ఇష్టకామేశ్వరీ దేవీ అమ్మవారికి ఆదివారం బహుళ అష్టమిని పురస్కరించుకొని విశేష పూజలు చేశారు. అనంతరం సాయంత్రం శ్రీశైలం చేరుకొని శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు, కుటుంబ సభ్యులు చేరుకోగానే శ్రీశైల దేవస్థానం ఈ ఓ యం శ్రీనివాసరావు, ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులకు స్వాగతం పలికారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు ధ్వజ స్థంభంకు, శనగల బసవన్నకు, రత్నగర్భ గణపతి దేవుళ్ళతో పాటు శ్రీ మల్లికార్జున స్వామి వార్ల దర్శనం, అర్చకులచే ఆశీర్వచన, అనంతరం శ్రీ భ్రమరాంబ అమ్మవారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులకు వేద ఆశీర్వచనంతో సన్మానం చేసి తీర్థ ప్రసాదం అందజేసి, స్వామి, అమ్మవార్ల పటం బహుకరించారు.

# ఘనంగా టీడీపీ కరీముల్లా జన్మదిన వేడుకలు






**చిలకలూరిపేట జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా జన్మదిన వేడుకలను ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలోపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. 19 వ వార్డు అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా భాష, రాష్ట్ర టి. ఎన్.ఎస్.ఎఫ్. నాయకులు షేక్ జాకీర్ బ్రదర్స్ ఏర్పాటు చేసిన కేక్ ను మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరి సదాశివరావు,విద్యా సంఘ అధ్యక్షులు సీనియర్ రాజకీయ నాయకులు తేళ్ల సుబ్బారావు లతో కలసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు,నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కరిముల్లా కు శాలవలు వేసి, బోకేలు, పూల మాలలు వేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి నిరంతర శ్రామికుడని గంట పదంగా చెప్పవచ్చని , ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ లో ప్రత్తిపాటికి ముందు ఆయన వచ్చిన తర్వాత అని ఆలోచన చేస్తే పార్టీ ఆవిర్భావం నుండి ఎందరు నాయకులు నాయకత్వం వహించిన వారి అందరితో కలసి ఎంతో నిబద్ధతో పని చేసిన ఏకైక నాయకుడు టీడీపీ కరిముల్లా ఒక్కడేనని కొనియాడారు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో 17 ఏళ్ల పాటు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం పని చేసింది కూడా కరిముల్ల ఒక్కరేనని అన్నారు,తదుపరి ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడుగా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి గా పార్టీకి ఆయన చేసిన సేవలకు మార్కెట్ యార్డు చైర్మన్ పదవి అనేది నూలుపోగు లాంటిదని వారు పార్టీ కోసం జీవితకాలం ధారపోసారని వారికి రాష్ట్ర స్థాయిలో చైర్మెన్ పదవి ఇప్పించుకోవాలని శాసన సభ్యుల వారు తీవ్రంగా కృషి చేశారని మారిన సమీకరణాలు నేపథ్యంలో ప్రస్తుతం సాధ్యపడలేదని భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి పదవి చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని తెలుగుదేశం పార్టీకి ఉన్నతికి ఇదేవిధంగా కృషి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జి డి సి సి బ్యాంక్ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్ , పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దు మాల రవి, రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, యడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబా.మున్సిపల్ కౌన్సిలర్లు,మార్కెట్ యార్డు కమిటీ సభ్యులు ,క్లస్టర్ ఇంచార్జ్ లు,యూనిట్ ఇంచార్జ్‌లు, వార్డు అధ్యక్ష కార్యదర్శులు . టీడీపీ అనుబంధ కమిటీల సభ్యులు,బూత్ కమిటీ కన్వీనర్లు. వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొని షేక్ కరిముల్లా కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు, మార్కెట్ యార్డు ఆవరణలో జన్మదిన వేడుకలు చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో యార్డు సిబ్బంది ఏర్పాటు చేసిన కేకు ను, యార్డు పాలకవర్గ సభ్యులు ఏర్పాటు చేసిన కేకు ను మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ కరీముల్లా కట్ చేయడం జరిగింది. అనంతరం విచ్చేసిన అభిమానులకు యార్డు ప్రాంగణంలో భోజన వసతి సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యార్డు పాలకవర్గం సమావేశాన్ని ఉద్దేశించి కరీముల్లా మాట్లాడుతూ... తన రాజకీయ అభ్యున్నతికి,తన ఎదుగుదలకు నిరంతరం సహకరించే మాజీ మంత్రి శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తన జన్మ దినాన్ని పురస్కరించుకుని అభినందనలు తెలియజేయడానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# వివేకానంద జయంతి పురస్కరించుకుని రాజమండ్రిలో

# భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతిరెడ్డి ఆదిత్య అధ్యక్షతన 5కె రన్

ముఖ్య అతిథులుగా,,

శాసన మండల సభ్యులు శ్రీ సోము వీర్రాజు

బిజెపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మలు దత్తు

బిజెపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర,

హరీష్ మొదటి స్థానం 25000 వేల బహుమతి

వేదవ్యాస రెండో బహుమతి 10000,

మూడో బహుమతి రమేష్ 10000,




**రాజమహేంద్రవరం; జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఇవాళ తూర్పుగోదావరి జిల్లాలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని 5ని రన్ రాజమండ్రిలో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతిరెడ్డి ఆదిత్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు శాసన మండల సభ్యులు శ్రీ సోము వీర్రాజు గారు బిజెపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మలు దత్తు గారు బిజెపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర పాల్గొన్నారు యువతకి ఎంతో ఆదర్శవంతుడని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కళ్ళు వెళ్ళినట్లయితే వ్యక్తిగత నిర్మాణమే కాకుండా దేశం పట్ల అంకితభావం కలుగుతాదని తద్వారా దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కళ్ళు భాగం పంచుకుంటారని తెలిపారు ఏదైతే స్వామి వివేకనంద స్వదేశీ కోసం నిరంతరం ఏ విధంగా అయితే శ్రమించారు అదేవిధంగా ఇవాళ నరేంద్ర మోడీ స్వదేశీ కోసం స్వదేశీ ఉత్పత్తులని ప్రోత్సహించండి అనే ఒక పిలుపునిచ్చి నిరంతరం స్వదేశీని మనలో జాగ్రత్తలు చేస్తున్నారు అలాగే ప్రతి ఒక్కళ్ళు ఇందులో పాలుపంచుకుని ప్రతి ఇంటర్ స్వదేశీ వస్తుంది వాడుతూ స్వదేశీకి మనం చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు ఈ రన్ లో పాల్గొన్న వాళ్లలో హరీష్ మొదట స్థానంలో నిలిచి 25 వేలు నగదు బహుమతిని గెలుచుకున్నాడు రెండో బహుమతిగా వేద వ్యాసం పదివేల నగదు బహుమతి గెలుచుకున్నారు మరియు మూడో బహుమతిగా రమేష్ నిలవగా 10000 నాకైతే బహుమతి గెలుచుకున్నారు ,ఈ కార్యక్రమంలో యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కండవాలు సాయి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెరుమాళ్ పవన్ నాగభూషణం. , మద్దిపాటి రజిని,వీర వీరాంజనేయులు ,రవిశంకర్, యానాపు యేసు, కాలేపు సత్య సాయిరాం, కొల్లాపూర్ శీను, తంగెళ్ల శ్రీనివాస్ ,బండి సత్య ప్రసాద్, కందికొండ రమేష్ , లాయర్ సూర్యప్రభ, నాగాల శివ , నందివాడ సత్యనారాయణ, మీనాక్షి ,మోహిని, బిజెపి నాయకులు , తదితరులు పాల్గొన్నారు

# 'జీ రామ్ జీ' స్కీమ్ పత్రాలను బోగి మంటల్లో దగ్ధం చేయండి



జిల్లా ప్రజలకు పిలుపు!

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిపిఐ (ఎమ్ ఎల్)

రెడ్ స్టార్, తోట జీవన్న

**జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ ఆర్ జి ఏ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ జాతీయ గ్రామీణ ఉపాధి, జీవనోపాదుల పథకం (విబిజి ఆర్ఏఎం జి) పత్రాలను బోగి మంటల్లో దగ్ధం చేయాలని సిపిఐ ఎమ్ ఎల్ రెడ్ స్టార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట జీవన్న పిలుపు నిచ్చారు, కేంద్ర ప్రభుత్వాశీ తెచ్చిన జీ రామ్ జీ చట్టాన్ని దేశ ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు,ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి శైలేష్ కుమార్ సింగ్, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ రాసిన సంయుక్తలేఖలో ఉన్నాయని అన్నారు, ఈ నెల 26న ప్రత్యేక గ్రామసభలు కూడా నిర్వహించి విబిజి ఆర్ ఏఎంజి కి మద్దతు కూడగట్టడానికి కేంద్ర ప్రభుత్వ శాఖలు విడుదల చేసాయని పేర్కొన్నారు, బిజెపి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల మద్దతుదారులను పెద్ద ఎత్తున గ్రామ సభలకు తరలించి విబిజి పథకానికి ప్రజా మద్దతు ఉందని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుని దుష్టపన్నాగంలో కేంద్ర ప్రభుత్వం ఈ ఎత్తుగడ వేసినట్లు స్పష్టంగా కనిపిస్తుందని రాష్ట్ర కమిటీ తరుపున విమర్శించారు, చట్టబద్ధంగా లభిస్తున్న ఉపాధి ఉసురు తీసి దానిని ఒక పథకం కింద మార్చేసిన చట్టాన్ని ఇదే గ్రామ సభల్లో ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకించి,ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ప్రజలందరూ గ్రామసభల్లో కోరాలని పిలుపునిచ్చారు,

**చట్టబద్ధ హక్కు పై దాడి!**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎం జీ ఎన్ ఆర్ జీ ఏ ) కిశీద గ్రామీణ పేదలకు చట్టబద్ధమైన హక్కుగా లభించిందని వారు పేర్కొన్నారు, పని అడిగిన వారికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి చట్టబద్ధమైన ఉపాధి హక్కును కాలరాసేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎంజీఎన్ ఆర్ జీ ఏ ను రద్దుచేసి రద్దు చేసి దాని స్థానంలో వి బీ జీ ఆర్ ఏ ఎం జీ కీమును తీసుకొచ్చిందని అన్నారు,ఇది కేవలం పేరు మార్పు కాదని పని తప్పనిసరిగా కల్పించాల్సిన డిమాండ్ ఆధారిత సూత్రాన్ని తుడిచివేయబడుతుందని అన్నారు, ఉపాధి అనేది ఇప్పుడు ప్రభుత్వ దయాదక్షిణ్యాలపై ఆధారపడేలా మర్చివేశారని అన్నారు, కొత్త చట్టముతో ఉపాధి కల్పన బాధ్యతను ఆర్థిక బేరాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై నెట్టువేస్తుందని పేర్కొన్నారు, కొన్నేళ్లుగా బయోమెట్రిక్ హాజరు, ఆధార్ ఆధారిత చెల్లింపులు (ఏబీపీఎస్)పేరుతో లక్షలాది మంది పేద కార్మికుల జాబ్ కార్డులను అన్యాయంగా రద్దు చేశారని ఇప్పుడు ఏకంగా చట్టాన్ని రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు, అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారము ఈనెల 26న నిర్వహించే ప్రత్యేక గ్రామ సభల్లో వ్యవసాయ కార్మికులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విబీజి ఆర్ఏఎంజిని తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు, గ్రామ సర్పంచులు, పంచాయతీ అధ్యక్షులను కలిసి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కొత్త స్కీమును వ్యతిరేకించాలని అన్నారు, పాత మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (ఎం జీ ఎన్ ఆర్ ఇ జీ సి ) యధాతథంగా కొనసాగించాలని వినతి పత్రాలు గ్రామాల వారీగా, వార్డుల వారీగా మూకుమ్మడిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు, అంతే కాకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని గ్రామాల వారీగా తీర్మానాలు చేయాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు, గ్రామీణ భారత ప్రజల జీవన జీవనాధారమైన రాజ్యాంగబద్ధమైన ఉపాధి చట్టాన్ని రక్షించుకునేందుకు రైతులు, యువజనులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమం లో సిపిఐ( ఎమ్ ఎల్ )రెడ్ స్టార్ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, అరినాన సీతమ్మ, పత్తిక మోహన్ రావు, యువజన సంఘం నాయుకులు పాడి చిరంజీవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు,,,

# ఘనంగా ప్రణీత్ కుమార్ షేక్ ను సత్కరించిన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ మలేషియా పర్యటన బృందం






కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన వ్యక్తి ప్రణీత్ కుమార్.

అంకితభావం విలక్షణమైన పనితీరు గల వ్యక్తి ప్రణీత్ కుమార్.

తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తి ప్రణీత్ కుమార్

అభినందనలు తెలిపిన రెండు తెలుగు రాష్ట్రాల జోనల్ హెడ్, రీజనల్ మేనేజర్, అధికారుల సిబ్బంది.

**చిలకలూరిపేట జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని చీరాల రోడ్డులోని సుందర్ రెడ్డి హాస్పిటల్ వెనకవైపు ఉన్న అపార్ట్మెంట్స్ లో నివాసం ఉంటున్న షేక్ ప్రణీత్ కుమార్ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ క్లబ్ సభ్యుడుగా పనిచేయుచున్నాడు. ప్రతిక్షణం ప్రణీత్ కుమార్ కస్టమర్స్ యొక్క సేవలు కోసం, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ క్లబ్ అభివృద్ధి కోసం పాటుపడుతూ ఉండేవాడు.ప్రణీత్ కుమార్ యొక్క కష్టం చినుకు చినుకు రాలి ఒక పెద్ద తుఫానుగా మారినట్లు, ఆ నోట ఈ నోట ప్రణీత్ కుమార్ పేరు నాని దేశాలు దాటి మలేషియాలోని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ క్లబ్ బృందం వరకు చేరడం జరిగింది. వెంటనే స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ మలేషియా పర్యాటక మలేషియా బృందం జనవరి 9 వ తేదీన మలేషియాలో జరిగే సదస్సుకు హాజరుకావాలని ప్రణీత్ కుమార్ కు వారం రోజులు ముందే ఆహ్వానం పత్రికను పంపడం జరిగింది. ప్రణీత్ కుమార్ వెంటనే ఆహ్వాన పత్రం అందుకుని జనవరి 9వ తేదీ మలేషియాలో జరిగే సదస్ కు చేరుకున్నాడు. ఈ సందర్భంగా స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ క్లబ్ మలేషియా పర్యాటక బృందం ప్రణీత్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సేల్స్ మేనేజర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన వ్యక్తి ప్రణీత్ కుమార్ అని ఆయన అన్నారు. తన అంకిత భావం విలక్షణమైన పనితీరుతో కస్టమర్ల యొక్క అవసరాలు తీర్చడంలో ముందుండి తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచాడు అని ఆయన అన్నారు. కస్టమర్లతో పాటు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ క్లబ్ అభివృద్ధికి దోహదపడుతున్న వ్యక్తి ప్రణీత్ కుమార్ అని ఆయన తెలిపారు.ప్రణీత్ కుమార్ జీవితంలో ఇంకా ఎన్నో ఇలాంటి విజయాలు సాధించాలని కోరుతున్నాను అని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల జోనల్ హెడ్ శ్రీనివాస్, రీజనల్ మేనేజర్ యుగంధర్, బ్రాంచ్ అధికారులు, తోటి సిబ్బంది ప్రణీత్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ క్లబ్ సభ్యులు కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు




టిట్కో గృహ సముదాయాలలో

సంక్రాంతి సంబరాలలో భాగంగా

రెండవ రోజు ముగ్గుల పోటీలు...

**చిలకలూరిపేట జనవరి 11( అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం పల్లెల పండుగను ప్రతి ఊరు వాడ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఇచ్చిన ఆదేశాల మేరకు,మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచనలతో సంక్రాంతి సంబరాలను చిలకలూరిపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ లో ఉన్న టిట్కో గృహ సముదాయాలలో మన ఇల్లు మన సంక్రాంతి సంబరాలలో భాగంగా రెండవ రోజు ముగ్గుల పోటీలను నిర్వహించారు, ఈ పోటీలకు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని వివిధ రకాల ముగ్గులు వేసారు, విశేషమేమిటి అంటే ముగ్గుల పోటీలలో చిన్నారుల నుండి 60 ఏళ్ల వయస్సు వారు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు, ముగ్గుల పోటీలను మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని.మాజీ మార్కెటింగ్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు. మండల పార్టీ అధ్యక్షులు జవాజి మదన్మోహన్ . మునిసిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు , తిలకించారు,పోటీలను మున్సిపల్ కౌన్సిలర్లు,తెలుగు మహిళా నాయకులు, మెప్మా సివోలు, అర్.పి.లు పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి విధ్వంసం, పోలవరం విచ్ఛిన్నం కోరే ఏకైక తెలుగు వ్యక్తి జగనే : ప్రత్తిపాటి

తనకు తాను తెలుసుకోడు... ఎవరైనా చెబితే వినడు.. ప్రజలు మెచ్చేది కాదంటాడు...

చంద్రబాబు చేసేది తప్పంటాడు..

రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటాడు.. అతడే జగన్ : ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** "అమరావతి విచ్ఛిన్నం, పోలవరం విధ్వంసం, ఆంధ్రుల నాశనాన్ని కోరే ఏకైక తెలుగువ్యక్తి జగన్ మాత్రమే. పరిపాలన... సంక్షేమం.. ప్రజాభిప్రాయాలపై స్పష్టత లేని ఏకైక నాయకుడూ ఆయనే. మంచిని సహించలేని తనం.. అభివృద్ధిని స్వాగతించలేని జగన్ నైజం చూస్తుంటే..ఆయన శరీరంలో రక్తమాంసాల స్థానంలో కుట్ర, కుతంత్రం, అసూయ, అహంకారం నిండి ఉన్నాయేమో అనే సందేహం కలుగుతోంది.

**రీకాల్ అవకాశం లేకే ప్రజలు ఐదేళ్లు జగన్ ను భరించారు.**

రాజధాని అమరావతిపై జగన్.. వైసీపీ వైఖరి ఆదినుంచీ వివాదాస్పదంగానే ఉంది. 2014, 2019 ఎన్నికల వేళ అమరావతికి జై కొట్టారు.. మా నాయకుడు ఇల్లు కట్టుకుంటున్నాడు.. అమరావతిని పూర్తిచేస్తాడని ఊదరగొట్టారు .అధికారంలోకి రాగానే మూడు ముక్కలాట ఆడారు,. ప్రజలు ముంచేస్తారనే భయంతో చివరకు.విశాఖ జపం మొదలెట్టారు. నిండా మునిగినా ఇప్పటికీ అవగాహనా లేమితో అవస్థలు పడుతున్నారు. ప్రజా రాజధాని అమరావతిపై జగన్..ప్రధాన వైసీపీ నేతల వ్యాఖ్యలు గజిబిజి మేళం.. గందరగోళం అన్నతీరుగా ఉన్నాయి. ఇంత అస్పష్టత.. అవగాహనా రాహిత్యం.. అజ్ఞానం. ఉన్న రాజకీయ నాయకుడు ప్రపంచంలోనే లేరు. తనకు తాను తెలుసుకోడు... ఎవరైనా మంచి చెబితే వినడు.. ప్రజలు మెచ్చేది కాదంటాడు... చంద్రబాబు చేసేది తప్పంటాడు.. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటాడు.. అతడే జగన్. ఇంతటి విభిన్న మనస్తత్వం..విపరీత స్వభావం.. వికృత పోకడలున్న నాయకుడిని భరిస్తున్న వైసీపీనేతల్ని చూస్తే జాలేస్తోంది. రీకాల్ అవకాం లేకనే రాష్ట్రప్రజలు ఐదేళ్లు జగన్ ను భరించారు.. ఉండుంటే ఐదురోజులకే దండంపెట్టి సాగనంపేవారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

# గిరిజన నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మురళిరాజు

100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి





**ప్రత్తిపాడు జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** వేళంగి గ్రామంలో సంక్రాంతి కానుక పేరుతో సుమారు 100 మంది గిరిజన నిరుపేద మహిళలు కు చీరలు పంపిణీ చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో వేళంగి సర్పంచ్ మేకల సుబ్బలక్ష్మి,సత్యనారాయణ పెద్దమల్లాపురం సర్పంచ్ సుంచిబాబు బౌవురువాక గ్రామ సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ బురదకోట సర్పంచ్ చింతల రాజు వార్డ్ నెంబర్ సూర్యకుమారి రామకృష్ణ గణేష్ స్టాలిన్ పాస్టర్ డేవిడ్ రాజు రాజుబాబు బొల్లు నాగేశ్వరరావు నానిపల్లి వెంకన్న వైస్సార్సీపీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# రైతులకు రాజముద్రతో కొత్త పట్టాదార పాస్ పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా

రౌతులపూడి మండలంలో పలు గ్రామాలు పర్యటించిన ఎమ్మెల్యే




**రౌతులపూడి జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం, బలరాంపురం గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల యొక్క పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ ముద్రించి ఇవ్వడంతో అనేక విమర్శలు వచ్చాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల బొమ్మలు తొలగించి ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తామని మా అధినాయకుడు చంద్రబాబు నాయుడు చెప్పారని, అన్నమాట ప్రకారం జగన్ బొమ్మ తొలగించి ప్రభుత్వ రాజముద్రతో రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాబి ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి రౌతులపూడి టీడీపీ పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ మాజీ ఎంపీపీ యిసింశెట్టి భాస్కర్ బాబు కత్తిపూడి బుచ్చి సీతయ్యమ్మ సత్రం చైర్మన్ చంద్రమౌళి పైలు వేణు ఎంపీటీసీ రవి ఎన్డీయే కూటమి శ్రేణులు అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## నూర్మతి, చదురుమామిడి గ్రామాల్లో పోలీసుల అవగాహన కార్యక్రమం.



**జి.మాడుగుల.జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల సర్కిల్ పరిధిలోని సి ఐ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు ఆదివారం నూర్మతి, చదురుమామిడి గ్రామాల్లో ఎస్సై సాయిరాం పడాల్ పోలీస్ బృందం అవగాహన కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ బృందంతో కలిసి గ్రామాలను సందర్శించి స్థానికులతో సమావేశమయ్యారు. గ్రామస్తులకు గంజాయి, ఐడీ వంటి మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలు, నకిలీ అప్ ఫైళ్ల ద్వారా మోసాలు, శక్తి యాప్ వినియోగం, మహిళలు--పిల్లలపై జరిగే నేరాల నివారణ, విద్య యొక్క ప్రాముఖ్యతపై వివరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలు జరిగే అవకాశమున్న ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా నిఘా పెంచారు. అనంతరం గ్రామ యువతకు క్రీడల ప్రోత్సాహంగా వాలీబాల్ కిట్‌ను పంపిణీ చేశారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని ఎస్సై తెలిపారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ద

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

సూర్యాపేట చరిత్రలో 500 పైగా పాల్గొన్న మహిళలు







**సూర్యాపేట, జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి ఉమా నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టే జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం సద్దల చెరువు సమీపంలో వారు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణలో అగ్రవర్ణాల పాలన అగమ్య గోచరంగా ఉంది అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు అందరూ ఏకం కావాలి అని అన్నారు. తీన్మార్ మల్లన్న సారథ్యంలో భవిష్యత్తులో రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. 97% శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నారని 3% శాతం ఉన్న అగ్ర వర్ణాలను గద్దె దించే సమయం వచ్చిందని అన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో ఎస్సీ ఎస్టీ బీసీలను నిలబెట్టి గెలిపించుకుంటామని అన్నారు.కుల మతాలకు సంబంధం లేకుండా ముగ్గుల పోటీలకు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారని అన్నారు. సూర్యాపేట చరిత్రలోనే ఇంతమంది మహిళలు పాల్గొన్నారు అని సూర్యపేట ప్రజలందరూ చర్చించుకుంటున్నారని అన్నారు. ఈ ముగ్గుల పోటీకి వచ్చిన మహిళలందరికీ వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం గెలిచిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య ప్రధాన కార్యదర్శి మీరు అక్బర్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి నాగరాజ్, లింగస్వామి, సైదులు, ఆవుల అంజయ్య, మంజుల గౌడ్, వర్రే కవిత, నారాయణదాసు కవిత, సేవ్య నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం



**సూర్యాపేట, జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న సేవలు, ఆయన చేసిన త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఐ ఎన్ టి యు సి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఖమ్మం బొమ్మ దగ్గర 219వ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సూర్యాపేటలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజం కోసం పోరాడిన గొప్ప నాయకుల స్మృతిని గౌరవించుకోవడం మన బాధ్యత అని అన్నారు. వారి ఆశయాలను సాధించాలి అని అన్నారు. కొండలను పిండి చేసే సత్తా కేవలం వడ్డెరలకు మాత్రమే ఉండేదని అన్నారు. అప్పట్లో దేవాలయాలు, కోటలు, గడులు, కట్టే వాళ్ళని అన్నారు. బ్రిటిష్ వాళ్లతో యుద్ధాలు చేయాలన్న మేమే ఉండాలి అన్నారు. అసెంబ్లీలో ఇంతవరకు వడ్డెర ల గురించి ప్రస్తావించలేదని అన్నారు. వడ్డెరలు కేవలం ఓటర్ల గానే కాకుండా నాయకులుగా కూడా ఎదగాలని అన్నారు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన మమ్మల్ని పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మాకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్, మడ్డిపల్లి విక్రమ్ రాష్ట్ర కోశాధికారి సోమన్న, మహేష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ శివరాత్రి గోపి, వరి కుప్పల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తోట దేవిప్రసన్న

మర్యాద పూర్వకంగా కలిసిన ఎ.ఐ.సి.సి నేషనల్ కోఆర్డినేటర్



**కొత్తగూడెం, జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవిప్రసన్నను ఎ.ఐ.సి.సి నేషనల్ కోఆర్డినేటర్ ఎల్.కృష్ణ ఆదివారం స్థానిక బస్టాండ్ సమీపంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.తరువాత జిల్లా పార్టీ అభివృద్ధి,కార్యకర్తల సమీకరణ, రాబోయే ఎన్నికల కార్యక్రమాల ప్రణాళిక పై చర్చించారు.ఈ సందర్భంగా దేవిప్రసన్న మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ తన పై ఉంచిన విశ్వాసానికి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్లెం కోటి రెడ్డి, ఏనుగుల అర్జున్ రావు,ఎం.డి ఖజా గౌస్ మొయినుద్దీన్,సుజాతనగర్ శేఖర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోడి గుడ్డు కూర వండాలేదని భర్త ఆత్మహత్య : యూపీలో విషాద!



**వలిగొండ జనవరి 11. ప్రతినిధి కల్లెం బాలకృష్ణ జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** జనవరి.10 శనివారం రాత్రి ఉత్తరప్రదేశ్ లోని బంధాలో 28 ఏళ్ల శుభం సోనీ, అనే యువకుడు తన భార్య కోడిగుడ్డు కూర వండలేదని తీవ్ర మనస్థాపానికి గురై ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి ఎనిమిది నెలల క్రితం వివాహమైనది ఆయన పనికి వెళ్లి వచ్చాక రాత్రిపూట కోడిగుడ్డు కూర తినాలి అనిపించి భార్యతో వండించుకొని తినాలి అనుకున్నాడు వండమని భార్యకు చెప్పాడు. ఆమె వండనని చెప్పడంతో గొడవ జరిగింది. వారి కుటుంబ సభ్యులు ఇద్దరికీ సర్ది చెప్పారు ఆ తర్వాత ఇంట్లోకి వెళ్లి స్వయంగా వంట చేయడానికి ప్రయత్నించిన అతడు కాసేపటికి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన జరగడంతో వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రుడు తీవ్ర విషాదంలో ఉన్నారు...

## పార్టీ శ్రేణులను పరామర్శించిన బిక్షమయ్య



**తుర్కపల్లి జనవరి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని పెద్ద తండా గ్రామానికి చెందిన మోతిలాల్ నాయక్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం నాడు పార్టీ నాయకులతో కలిసి మోతిలాల్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత సోదరుడు శ్రీనివాస్ మరణించిన విషయం తెలుసుకున్న ఆయన శ్రీనివాస్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించే వరకు ఉద్యమం

-ఎన్డీఏ ప్రభుత్వం పై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

-జిల్లా, నగర కాంగ్రెస్ ఒకరోజు నిరసన రిలే దీక్ష







**రాజమహేంద్రవరం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, ఆ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడానికి వీల్లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పును నిరసిస్తూ స్థానిక గోకవరం బస్టాండ్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఒకరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా ఈ పథకాన్ని నీరు గార్చడానికి, నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతోందని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, డిసిసి మాజీ అధ్యక్షుడు టికె విశ్వేశ్వర్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ తదితరులు మాట్లాడారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉండగా ఈ ఉపాధి హామీ పథకాన్ని అమల్లోకి తేవడం జరిగిందని ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం దానిలో లోటుపాట్లు సవరిస్తున్నామనే సాకుతో ఈ పథకాన్ని నీరుగారిచే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. మహాత్మా గాంధీ పేరు తొలగించి విబిజి రాంజీ అనే పేరును పెట్టడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరు కొనసాగించడంతో పాటు ఈ పథకంలో కేంద్రం వాటాను 90 శాతం గానే ఉంచాలని, ఉపాధి హామీ కూలీలకు 200 కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐసీసీ,పిసిసి పిలుపుమేరకు 45 రోజుల ఉద్యమ కార్యాచరణ ప్రారంభించడం జరిగిందని, దశలవారీగా ఎన్డీఏ ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ పథకం పేరు మార్చడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆనవాళ్లు లేకుండా చేయడానికి ఎన్డీఏ చేస్తున్న కుట్రలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తిప్పికొడతాయని స్పష్టం చేసారు. ఎన్డీఏ కూటమి చేస్తున్న కుటిల ప్రయత్నాలను ప్రజల్లోకి వెళ్లి వారిని కూడా ఉద్యమంలో భాగస్వాములుగా చేస్తామని తెలిపారు. రైతులు, రైతు కూలీలు, యుపిఏ భాగస్వామ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు కూడా ఈ ఉద్యమానికి మద్ధతుగా నిలవాలని కోరారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు అమర్ జహా బేగ్ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతాడ వెంకటేశ్వరరావు, మోతా శారద, బత్తిన చంద్రరావు, డాక్టర్ రాజశేఖర్, కిశోర్‌కుమార్ జైన్, మేడవరపు భద్రం దొర, చామర్తి లీలావతి, చిన్నం మురళీకృష్ణ, శాకా పుల్లారావు, నల్లా వీర్రాజు, పాకా సతీష్, పి ఎస్ ఎన్ రాజు, సత్య ప్రసాద్, వీరభద్రరావు, కె.వి.ఆనంద్ కుమార్, ఏసేబు, మహమ్మద్ ఫసివుల్లా బేగ్, ఐ.సత్యనారాయణ, తాడి సూరిబాబు, కాకర్ల హరిబాబు, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కూడా దీక్షకు సంఘీభావం తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన జనతా వారధి









సమస్య మీది పరిష్కారం మాది అంటున్న బిజెపి ....

సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేకంగా కృషి చేసే విధానాన్ని రూపొందించిన,

ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,

**జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన జనతా వారధి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు రాజమండ్రి పార్టీ ఆఫీసులో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని తమ సమస్యలను వివరించారు. వారు మాట్లాడుతూ్రా+=ూ పేరుతో ప్రభుత్వం అలాగే మంత్రులు ఇతర పార్టీలు ప్రజా సమస్యలు స్వీకరిస్తారు అయితే ప్రజలకు కేంద్ర రాష్ట్ర స్థాయిలో ఉన్న సమస్యలు మరియు మా కార్యకర్తలు గ్రామ స్థాయిలో చేస్తున్న పర్యటనలలో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞాపనలు పార్టీ దృష్టికి తీసుకొస్తూ ఆ సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేకంగా కృషి చేసే విధానాన్ని బిజెపి రూపొందించింది. కేవలం వ్యక్తిగత సమస్యలను ప్రజలు అధికారుల వద్దకు తీసుకెళ్తారు వీరికి అండగా నిలుస్తూ ప్రతి సోమవారం గ్రీవెన్స్ లో కార్యకర్తలు పాల్గొంటున్నారు. కానీ యావత్ సమాజానికి సంబంధించిన సమస్యల ప్రస్తావనలో ఎంతో కాలంగా బిజెపి కీలకంగా పని చేస్తుంది. ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి సంక్షేమం, ప్రజావసరాలు ఇతర సమస్యలపై జనతావారధి ప్రజల పక్షాన పని చేస్తుంది అని అన్నారు జనతా వారధి జోనల్ ఇన్చార్జి బొమ్మలు దత్తు మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం ఉదయం 10 నుండి 12.30 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి , మీజు సోము వీర్రాజు , మీూ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఉండి ప్రజల నుండి ఫిర్యాదులు, సమస్యలు స్వీకరించి వెంటనే పరిష్కరిస్తారు. ఈ అవకాశాన్ని తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ, ఐతీ. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏలూరు, మచిలీపట్నం జిల్లాల ప్రజలు ఉపయోగించుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో “జనతా వారధి” (మీ సమస్య – మా బాధ్యత) తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బొమ్మలతో రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు రంగుల గోపి, పరిమిరాదా, రేలంగి శ్రీదేవి, నర్సు పల్లి హారిక, మద్దిపాటి రజిని,వీర వీరాంజనేయులు , యానాపు యేసు, లాయర్ సూర్యప్రభ నాగాల శివ , నందివాడ సత్యనారాయణ, బీవీ రామారావు, రవిశంకర్ మీనాక్షి ,మోహిని, జిల్లా కమిటీ సభ్యులు, తూర్పుగోదావరి జిల్లా బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి.

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి



**సూర్యాపేట, జనవరి 11, అఖండ భూమి న్యూస్):** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుండి28 వరకు హైదరాబాద్ లో జరుగుతున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాదులోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరిగే అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఐద్వాఆల్ఇండియామహాస భలుజరుగుతున్నాయని, 2026 జనవరి 25న హైదరాబాద్ మహానగరంలో లక్షలాదిమందితో బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభ విజయవంతానికి మహిళలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నాలుగు రోజుల పాటు హైదరాబాదులో జరిగే ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించి, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తామన్నారు. జాతీయ సంఘమైన ఐద్వా మహిళల హక్కులు, విద్య, బాల్య వివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం, వరకట్న వేధింపుల నిరోధానికి ఐపిసి 498 ఏ సెక్షన్, కేంద్ర,రాష్ట్ర మహిళా కమిషన్, గృహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు వంటి అనేక సమస్యలపై దేశవ్యాప్తంగా ఐద్వా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో చీప్ లిక్కర్ ప్రవేశపెట్టడానికి వ్యతిరేకిస్తూ పోరాడి దానిని నిలవరించడంతోపాటు, లక్షల సంఖ్యలో ఉన్న ఇంటి పని వారిని సంఘటిత పరిచి స్నేహ ఇంటివారుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిందన్నారు. కనీస వేతన చట్టం, పని హక్కు, ఆహార భద్రత, మద్యం, ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రతిష్ట తదితర అంశాలపై వేలాదిమంది మహిళలను పోరాడి అనేక హక్కులు సాధించిందన్నారు. మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న హింస, అభద్రత, నిరుద్యోగం, తగ్గుతున్న స్త్రీ పురుష నిష్పత్తి, విద్య, వైద్యం, నిత్యవసర ధరలు వంటి సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 12 సంవత్సరాల కాలంలో మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా మహిళలపై, యువతులపై వేధింపులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయి అన్నారు. ఢిల్లీలో నిర్భయ ఘటన, జమ్మూ కాశ్మీర్ లో కతువా ఘటన, మణిపూర్లో రావణ కాస్తంలో జరుగుతున్న హింస బిజెపి పరిపాలనకు నిదర్శనంగా ఉందన్నారు.2026, జనవరి 25 నుండి 28 వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )14వ జాతీయ మహాసభలు ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరుగుతాయన్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 1000 మంది మహిళా ఉద్యమప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతున్నారని చెప్పారు. ఈ మహాసభల కు ముఖ్యఅతిథిగా ఐద్వా జాతీయ నాయకురాలు బృందాకరత్, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శ్రీమతి టీచర్, మరియం దావలె, ఐద్వా జాతీయ నాయకురాలు ఎస్ పుణ్యవతి, సుధా సుందర రామన్ తో పాటు అనేకమంది కాకలు తీరిన మహిళ ఉద్యమ నాయకురాలుహాజరవుతున్నారని అన్నారు.చారిత్రాత్మకమైన తెలంగాణ రాష్ట్రంలో ని హైదరాబాదులో జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా మహాసభల విజయవంతం కోసం రాష్ట్రవ్యాప్తంగా సెమినార్ లు, సదస్సులు, చర్చ గోస్టులు, ఫోటో ఎగ్జిబిషన్, కళాజాతాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మహాసభల విజయవంతానికి ప్రజలంతా హార్దికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం, మనువాదాన్ని తిప్పి కొడదాం, మహిళల హక్కుల కోసం ముందుకు సాగుతాం అనే నినాదంతో మహాసభలుజరుగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి మేకనబోయిన సైదమ్మ, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి, ఐద్వా జిల్లా నాయకురాలు కోట సృజన, వీరబోయిన ఉపేంద్ర, రజియా, ఫాతిమా పాల్గొన్నారు.

## అవినీతి రహిత కామారెడ్డి మున్సిపాలిటీ పాలన కోసం బిజెపికి అవకాశం ఇవ్వండి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 11 (అఖండ భూమి న్యూస్);** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో కామారెడ్డి మున్సిపల్ మాజీ బీజేపీ కౌన్సిలర్ లు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 34 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల సుజిత భరత్ మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో అవినీతి పాలన అంతం కోసం వెంకట రమణారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారు. ప్రస్తుతం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి అవినీతి రహిత పాలన కోసం బీజేపీకి అవకాశం ఇవ్వండి. గత బీఆర్ఎస్, కాంగ్రెస్ హయాంలో అవినీతి పెచ్చుమీరింది. ప్రభుత్వ, ప్రైవేట్ భూములు కబ్జాలకు గురయ్యాయి. ఎమ్మెల్యే కాకముందు చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా భూ కబ్జాలపై 5 వేల దరఖాస్తులు వచ్చాయి. ఇంకా దరఖాస్తులు రాని కబ్జాలు అనేకం ఉన్నాయి. గతంలో 10-20 కోట్ల అభివృద్ధి చేసి 100 కోట్ల భూముల కబ్జాలు చేశారు. ప్రస్తుతం బీజేపీ ఎమ్మెల్యే ఉన్నాడని అవినీతి జరగడం లేదు.. భూ కబ్జాలు తగ్గాయి. ప్రజలు గుండెమీద చేయి వేసుకుని ప్రశాంతంగా జీవిస్తున్నారు. బీజేపీ నుంచి గెలిచిన ఒక్క కౌన్సిలర్ కూడా అవినీతికి పాల్పడలేదు. అవినీతి ఆలోచన ఉన్నవాళ్లు బీజేపీలో ఎక్కువ కాలం కొనసాగలేరు. కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లను సృష్టిస్తోంది. వాటి ద్వారా మున్సిపల్ కైవసం చేసుకునేందుకు కుట్ర చేస్తోంది. ఇతర పార్టీల నుంచి డబ్బు మద్యం ఆశచూపి ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నిస్తారు. గెలిచాక ప్రజలను దోచుకుని అడ్డదారిలో సంపాదిస్తారు. బీజేపీ నుంచి సాదాసీదా వ్యక్తులే పోటీలో ఉంటున్నారు. భూ కబ్జాలు కావాలా..? అవినీతి రహిత అభివృద్ధి కావాలా..? పట్టణ ప్రజలు ఆలోచించాలి. రాష్ట్రంలో బీజేపీ అధికారంలో లేదు. కామారెడ్డి మున్సిపాలిటీలో బీజేపీకి అవకాశం ఇవ్వండి. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ , పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ఓటరు జాబితా తప్పులతడకగా మారిందని ధర్నా చేసాం. షెటర్లు, షాపింగ్ మాల్స్, లాడ్జీలపై వందల ఓట్లు ఉన్నాయి. గతంలో బీఆర్ఎస్ ఇదే కుటిల ప్రయత్నాలు చేసింది. కమిషనర్ కు చెప్పినా పట్టించుకోవడం లేదు. మున్సిపల్ ఓటర్ జాబితాలో తప్పులపై అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా రేపు మున్సిపల్ ముట్టడి చేపడుతున్నాం. ప్రతి బీజేపీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి.

అఖండ భూమి

సోమవారం 12-01-2026

# పోరాటానికి ప్రతీక వడ్డే ఓబన్న : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్. జనవరి 11. (అఖండ భూమి న్యూస్ ) :** పోరాటానికి, త్యాగానికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు వడ్డే ఓబన్న అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వడ్డే ఓబన్న 219వ జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ నగరంలోని పద్మావతి కాలనీ, గ్రీన్ బెల్ట్‌లో ఉన్న వడ్డే ఓబన్న విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన వీరుడు వడ్డే ఓబన్న అని, పరాయి పాలనకు ఎదురు నిలిచిన ధీరుడని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం, సమానత్వం మరియు సామాజిక న్యాయం సాధన కోసం జీవితాంతం పోరాడిన యోధుడు వడ్డే ఓబన్న అని పేర్కొన్నారు. అన్యాయం, వివక్షకు వ్యతిరేకంగా ఆయన సాగించిన ఉద్యమం నేటి తరానికి ఆదర్శమని, ప్రజల్లో చైతన్యం రగిలించి హక్కుల కోసం నిలబడే ధైర్యాన్ని నూరిపోసిన మహానుభావుడిగా



ఆయన చరిత్ర నిలిచిపోతుందని అన్నారు. వడ్డే ఓబన్న ఆశయాలు, ఆలోచనలు నేటి సమాజానికి అత్యంత అవసరమని, ముఖ్యంగా యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో వడ్డే ఓబన్న జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన మార్గంలో నడవడమే



ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ప్రవీణ్ కుమార్, ప్రశాంత్, రఘు, వడ్డెర సంఘం అధ్యక్షుడు పీట్ల యాదయ్య, ఉపాధ్యక్షుడు పీట్ల ఊషన్న, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుండె జబ్బుల నివారణకు మిషన్ మోడ్ పిలుపు



విద్యార్థులకు సిపిఆర్ శిక్షణతో వేలాది ప్రాణాలను కాపాడవచ్చు....

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి....

**హైదరాబాద్ జనవరి 11. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో వాటి నివారణకు ఒక సమిష్టి ఉద్యమం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. విద్యార్థులకు సిపిఆర్ శిక్షణను విస్తృతంగా అందిస్తే దేశవ్యాప్తంగా అనేక ప్రాణాలను కాపాడగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన ఫెలోస్ ఇండియా సదస్సు 2026 కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాలు, దక్షిణాసియా దేశాల నుండి దాదాపు 500 మంది కార్డియాలజిస్టులతో మూడు రోజులపాటు జరగనున్న ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తాను వృత్తిపరంగా వైద్యుడిని కాకపోయినా, సమాజంలోని సమస్యలకు పరిష్కారం చూపే సామాజిక వైద్యులు పాత్రను తన పదవీ బాధ్యత ద్వారా నిర్వహిస్తున్నానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే వైద్య వృత్తిలో స్థిరపడిన వైద్యులైన, జ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకునే తపన ఉండడం అభినందనీయమని అన్నారు. నేర్చుకోవడం ఆగితే జీవితానికి ముగింపు పలికినట్లేనని అన్నారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ రంగాలలో ఆవిష్కరణ కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. డాక్టర్లు సమాజంలో అత్యంత విశ్వాసనీయవర్గమని కొనియాడారు. ప్రజలు తమ ప్రాణాలను వారి చేతుల్లో పెట్టి, పునర్జీవం పొందుతున్నారని వివరించారు. అందుకే వైద్యులు మనవియ బాధ్యతను ఎప్పటికీ మర్చిపోకూడదని సూచించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రయోజనాల కోసం పాలసీలను మెరుగుపరిచేందుకు వైద్యులతో కలిసి ప్రజా ప్రభుత్వం పనిచేయడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆ దిశగా వైద్యులు తమ సూచనలు, సలహాలను ప్రభుత్వానికి అందించాలని కోరారు. ఆధునిక సాంకేతిక వేగంగా మారుతున్నప్పటికీ, వైద్యరంగంలో మానవీయ స్పర్శ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. గుండె జబ్బుల నివారణపై అవగాహన కల్పిస్తే సమాజం మొత్తం లాభపడుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ ప్రతాప్ కుమార్, ఆ ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ ఏ శరత్ రెడ్డి, ఇతర ప్రముఖ కార్డియాలజిస్టులు, తదితరులు పాల్గొన్నారు....

## మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు....



**గుండాల జనవరి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వెల్మజాల గ్రామానికి చెందిన గురుకు ప్రశాంత్ కారోబార్ పితృమూర్తి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న 2006, 07 పదవ తరగతి మిత్రులు ఆదివారం నాడు ప్రశాంతు నివాసానికి వెళ్లి, ఆయన పితృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. తమ మిత్రులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...!



**చండూరు మండలం జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన లబ్ధిదారులు బొబ్బలి మురళి మనోహర్ రెడ్డి 60,000,బోయపల్లి సునీత 52,000,పిన్నింటి యాదగిరి రెడ్డి,48,000,పోలె లచ్చమ్మ 33,500,బద్దుల యాదగిరి 24,000,చెరుకు రాములమ్మ 18,000,పాలాది అంజయ్య 14,500 రూపాయల చెక్కులను పుల్లెంల కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ,సర్పంచ్ ముక్కముల వెంకన్న యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్ గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు సీత యాదయ్య, వడ్డగోని రాఘవేందర్, కాంగ్రెస్ మండల నాయకులు మందడి శంకర్ రెడ్డి, బొబ్బలి శ్రీనివాస్ రెడ్డి, గండు వెంకట్ గౌడ్, పాలకూరి శ్రీనివాస్, ఇరిగి వెంకన్న,గండు కేశవులు,పోలె చంద్రయ్య,పాలకూరి దయానంద్ గ్రామస్థులు కాటగోని యాదయ్య,సొనగోని సత్తయ్య, చెరుకు రాములు, బోయపల్లి సుధాకర్, బోయపల్లి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు..

## పండుగలకు సొంత ప్రాంతాలకు వెళ్లేదేలా

అన్ని బస్టాండ్లలో ప్రయాణికుల అవస్థలు....



**ఆలేరు జనవరి 11. (అఖండభూమి న్యూస్):** సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రయాణికుల డిమాండ్ మొదలయ్యింది. ప్రధానంగా నగరాల నుండి ప్రజలు తమ ప్రాంతాలకు వెళ్లేందుకు గత రెండు మూడు రోజుల నుండి క్యూ కట్టారు. ఈ పరిణామంతో హైదరాబాద్ నగరంతో పాటు వివిధ జిల్లా కేంద్రాలు, ప్రధాన బస్టాండ్, రైల్వే స్టేషన్ లు ప్రయాణికులతో రద్దీగా మారాయి.. సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంత ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం పడి కాపులు పడడంతో పాటు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులు నడపాల్సిన ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో సమయానికి సరిపడా బస్సులు రాకపోవడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోని బస్టాండ్ లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. వచ్చే పోయే బస్సుల కోసం ప్రయాణికులు పరుగులు తీయడం, సీట్ల కోసం కుస్తీలు పడడం వంటి దృశ్యాలు నిత్యాకృత్యం అయ్యాయి. కళాశాలలకు, వసతి గృహాలకు, విద్యాసంస్థలకు శనివారం నుండి సెలవులు ప్రకటించడంతో ప్రయాణికుల రద్దీ అమాంతం ఒక్కసారిగా పెరిగిపోయింది. మహాలక్ష్మి పథకం ప్రవేశం పెట్టిన నాటునుండి ఆయా రూట్లలో బస్సులను రద్దు చేయడంతో ప్రయాణికుల సమస్యలు మరింత పెరిగాయి. వెంటనే రవాణా శాఖ అధికారులు స్పందించి, సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు, అదనపు బస్సులను నడపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు....

## నేడు పట్టణంలో పర్యటించనున్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, సోమవారం ఉదయం 9:30 గంటలకు ఆర్మూర్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి, మధ్యాహ్నం 12:30 గంటలకు ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలోని రైతు వేదిక లో మండలంలో మంజూరైన కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తారని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వర్గాలు తెలిపాయి.

## సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే









**మహబూబ్ నగర్. జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ నగరంలోని టీడీ గుట్ట ప్రాంతం నుంచి కొత్త చెరువు రోడ్ వరకు ముడా నిధులు రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నగర మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల సౌకర్యం కోసం నాణ్యమైన రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సీసీ రోడ్డు ద్వారా స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభమవుతాయని పేర్కొన్నారు. అనంతరం కాలనీ లో పర్యటించి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.పీ. వెంకటేష్, మారెపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మునీర్, ఖాజా పాషా, చిన్న, షేక్ ఉమర్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ నగరపాలక సంఘం పరిధిలోని బండమీది పల్లిలో ముడా నిధుల ద్వారా చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు.





**జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** ఈ సందర్భంగా బండమీది పల్లిలోని పోచమ్మ దేవాలయం సమీపంలో రూ. 10 లక్షలతో, అలాగే ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో రూ. 7.75 లక్షలతో నూతనంగా నిర్మించనున్న షెడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ షెడ్లు దేవాలయాలకు వచ్చే భక్తులకు, వివిధ పూజా కార్యక్రమాలు, ఉత్సవాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయి. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే పోచమ్మ దేవాలయంలో, అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ శ్రేయస్సు కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగర అభివృద్ధితో పాటు దేవాలయాల పరిసరాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, గిరి, శ్రీనివాస్ యాదవ్ మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన సొసైటీ ఆధ్వర్యంలో సర్పంచ్ మధు, ఉప సర్పంచ్ శ్రీధర్ లకు సన్మానం....



**ఆలేరు జనవరి 11. (అఖండభూమి న్యూస్):** స్పందన సొసైటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా శారాజిపేట సర్పంచ్ గా ఎన్నికైన కంతి మధు, ఉప సర్పంచ్ దూడల శ్రీధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న లను ఆదివారనాడు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కుర్షిద్ పాషా మాట్లాడుతూ ప్రజల కలలను నిజం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పంతుల శ్రీనివాస్, సభ్యులు మంత్రి దేవేందర్, దయ్యాల తులసీదాస్, డాక్టర్ లక్ష్మయ్య, పెండ్యాల వెంకటేష్, కూరాకుల రాములు, చింతల రామకృష్ణ, నల్లగోని వెంకటేష్, భద్రయ్య, బచ్చ మల్లయ్య, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు...

## కామారెడ్డి భగత్ సింగ్ సిండికేట్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలోని భగత్ సింగ్ నగర్ కాలనీలో ఆదివారం నూతన భగత్ సింగ్ సిండికేట్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.ప్రభుదేవ్, గౌరవ అధ్యక్షుడు కాసర్ల స్వామి, కార్యదర్శి దేవసేన పటేల్, ఉపాధ్యక్షుడు పి. ప్రభాకర్ రెడ్డి, క్యాషియర్ ఉపేందర్, సలహాదారులు గోవిందరావు,నీలం రాజలింగం,కే. శ్రీకాంత్, శ్రీనివాస్, నరేందర్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారు కాలనీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిండికేట్ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం ఎల్ఓసి తో చిన్నారికి పునర్జన్మ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి...



**వలిగొండ జనవరి 11. ప్రతినిధి కళ్లెం బాలకృష్ణ జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బుంగ సునీల్ దంపతుల కుమార్తె మూడేళ్ల కృప జాస్మిన్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తక్షణమే స్పందించి. వారి కృషి తో పాప ఆపరేషన్ కు 7 లక్షల రూపాయలు సీఎం ఎల్ఓసి అందజేసి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. వారి కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు...

## వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని 13వ వార్డు లో నిర్వహించిన నంగునూరి నాగరాజ్ గారి జ్ఞాపకత వాలీబాల్ టోర్నమెంట్ ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా 9,టీమ్ లు రాక మొదటి విన్నర్ గా గల్లీ బాయ్స్ టీం,రన్నర్ టీమ్ గా చిల్లీ బాయ్స్, విన్నర్ బాయ్స్ కి మొదటి బహుమతి,3000,రూపాయలు, రన్నర్ బాయ్స్ కి రెండో బహుమతి,2000 రూపాయలు అందించారు. యువత క్రీడరంగంలో ఏకమై ఉండాలని నా వంతు సహాయ సహకారాలు టేక్రియల్ గ్రామ ప్రజలకు ఉంటాయని అన్నారు., ఈ కార్యక్రమంలో,తాజా మాజీ కౌన్సిలర్లు,శంకర్ రావు,పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, సేవాదళ్ అధ్యక్షులు మహేష్, బల్ల శ్రీనివాస్, నిరంజన్, పండు శ్రీకాంత్, ఉన్నారు.

## వలిగొండ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**వలిగొండ జనవరి 11. ప్రతినిధి కళ్లెం బాలకృష్ణ జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని ఆరూరు గ్రామ పరిధిలో అప్పారెడ్డి పల్లికి చెందిన మేడుదుల నరసింహ అనారోగ్యంతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నారు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఆయనకు 12 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూర అయింది ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల ప్రభాకర్ రెడ్డి, నరసింహ కు చెక్కును అందించారు ఈ కార్యక్రమంలో తుమ్మల నరసింహారెడ్డి,సుక్క రామచందర్,ముప్పిడి ఎలేందర్, తదితరులు పాల్గొన్నారు...

## నాటి సాంప్రదాయాలకు దూరం అవుతున్న ప్రజలు





**ఆలేరు జనవరి 11. (అఖండభూమి న్యూస్):** సంక్రాంతి పర్వదినం సందర్భంగా గతంలో గంగిరెద్దుల ఆటలు, పతంగుల ఎగురవేతలు, బొమ్మరింఢ్ల కట్టడాలు, ఉదయమే పాటలతో ప్రజలను మేల్కొల్పే హరిదాసు సాంప్రదాయాలను విడిచి, ప్రస్తుత ఉరుకుపరుకుల జీవితాలకు ప్రజలు అలవాటు పడుతూ పురాతన సాంప్రదాయాలను మర్చిపోవడం బాధాకరం. మన పూర్వీకులు మనకు అందించిన సాంప్రదాయాన్ని పక్కనపెట్టి, ఆధునిక జీవితాలకు అలవాటు పడుతున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అందులో ఎలాంటి సందేహం లేదు. సంక్రాంతి పండుగ సందర్భంగా రైతులు పండించిన పంటలు చేతికి వచ్చి, ఘనంగా జరుపుకోవడం మన సాంప్రదాయం. మన పూర్వీకులు మనకు అందించిన సాంప్రదాయాన్ని, భవిష్యత్తు తరాలకు అందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కలెక్టరేట్ లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు. ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. అదనపు కలెక్టర్ విక్టర్ గారు మాట్లాడుతూ రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ శాఖ అధికారి జయరాజ్, సహాయ సంక్షేమ అధికారి చక్రధర్, ఒడ్డెర సంఘ నాయకులు ఎల్లయ్య , శ్రీనివాస్, ఆయా సంఘాల ప్రతినిధులు కొత్తపల్లి మల్లయ్య, నాగభూషణం, నరేశ్ ,పవన్, స్వామి, అశ్వాక్ , శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

సోమవారం 12-01-2026

# గంజాయి పట్టివేత పై సీఐ అంజిత్ రావు వివరాలు వెల్లడించాలి

-ఎక్సైజ్ సీఐ వివరాలు వెల్లడించకపోవడంతో అనుమానాలు..

-హడావిడిగా ఎందుకు రిమాండ్ చేశారు..

-పట్టుబడింది 1200 గ్రాములే నా..?

-ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ - ఎస్ ఈ పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలి..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఎక్సైజ్ శాఖ పరిధి పెర్కిట్ లో పట్టుబడ్డ గంజాయి పై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పెర్కిట్ లో గురువారం ఎక్సైజ్ కానిస్టేబుళ్లు పక్కా సమాచారం అందడంతో రూట్ వాచ్ నిర్వహించి గంజాయిని పట్టుకున్నారు. నిషేధిత గంజాయిని అక్రమంగా ద్విచక్ర వాహనాలపై తరలిస్తున్న నలుగురిని ఎక్సైజ్ కానిస్టేబుళ్లు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. స్థానిక ఎక్సైజ్ సీఐ అంజితరావు గంజాయి పట్టుకున్న వివరాలు ఇప్పటివరకు ప్రకటించలేదు. ఉదయం వరకు ఉన్న ఎక్సైజ్ సీఐ భోజనానికి వెళ్లి ఆ తర్వాత తిరిగి కార్యాలయానికి రాలేదు. పట్టుబడ్డ నిషేధిత గంజాయి 1200 గ్రాములు అని ఎక్సైజ్ కానిస్టేబుళ్లు చెప్పారు. పట్టుబడింది వాస్తవంగా 1200 గ్రాముల గంజాయ లేక ఎక్కువ గంజాయి పట్టుపడితే తక్కువ చేసి చూపించారా అన్నది తెలియ రాలేదు. గంజాయి పట్టివేత పై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గంజాయి పట్టివేత పై గోప్యంగా ఉంచిన వైనంపై పత్రికలలో వార్తలు వచ్చిన ఇప్పటివరకు సిఐ అంజిత్ రావు స్పందించకపోవడంతో మరిన్ని అనుమానాలు బలపడుతున్నాయి. ఈ విషయమై ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, ఎస్ ఈ పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వివరించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## దహన సంస్కారాలలలో అన్ని తానైన గండూరి కృపాకర్



**సూర్యాపేట జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు ఏ ఆపదొచ్చిన ముందుండి అన్ని తానే నిలిచే ప్రజానాయకుడు గండూరి కృపాకర్. శనివారం కృష్ణానగర్ కాలనీ లో అద్దె ఇంటిలో ఉంటున్న ఆర్యవైశ్య సంతతికి చెందిన చెన్నూరు వెంకటేశ్వర్లు గుండెపోటుతో మరణించడంతో ఇంటి యజమాని దహన సంస్కారాలకు అనుమతి ఇవ్వక పోవడం తో బంధువులు,మిత్రులు గండూరి కృపాకర్ ను సంప్రదించగా ఆయన తన వార్డు ప్రజలకు ఉచితంగా ఏర్పాటుచేసిన తన వాటర్ ప్లాంట్ లో ఆశ్రయం ఇచ్చి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆదివారం స్వయంగా పాడే మోసి దహన సంస్కారాలు పూర్తయ్యే వరకు ముందుండి తమ సేవలను అందించారు. ఎన్నికల సమయంలోనే ప్రజలను ఉపయోగించుకునే రాజకీయ నాయకులకు భిన్నంగా గత పది సంవత్సరాలుగా రాజకీయాలకు అతితంగా ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూ ముందు వరుసలో నిల్చున్నారు. నిజమైన ప్రజా నాయకుడు గండూరి కృపాకర్ అంటూ కొనియాడుతున్నారు. వీరు కులమతాలకతీతంగా ఏ పండుగలు జరిగిన, ఏవరికీ ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి తన సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మరణించిన వారినీ స్మశాన వాటికకు తీసుకపోవడానికి ఉచితంగా వైకుంఠ రథాలు ఏర్పాటు చేసినట్టుగానే సూర్యాపేటలో అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్న వారి కుటుంబ సభ్యులలో ఎవరైనా మరణించినట్లయితే దాన సంస్కారాలు చేసుకోనే విధంగా ప్రభుత్వం వైకుంఠ భవనాలు నిర్మించాలని కోరారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు



**వలిగొండ జనవరి 11. ప్రతినిధి కళ్లెం బాలకృష్ణ జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రోడ్లు భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ, తనను మానసికంగా ఇబ్బంది పెట్టాలనుకుంటే ఒకేసారి విషమిచ్చి చంపేయాలని సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇటీవల మంత్రులు మహిళలు ఐఏఎస్ అధికారులపై వస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. బాధ్యతాయుత మైన ఐఏఎస్ అధికారులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేటింగులు, వ్యూస్ కోసం అవాస్తవాలను ప్రచారం చేయడం సరికాదని ఆయన మండిపడ్డారు...

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక....



**ఆలేరు జనవరి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం ఆదివారం నాడు జరిగింది. ఈ సమావేశంలో గ్రామ నూతన అధ్యక్షులుగా బండి శ్రీనివాస్ ను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఉపాధ్యక్షులుగా కళ్లెపు నరేష్, ప్రధాన కార్యదర్శిగా జూకంటి గణేష్, కార్యదర్శిగా ఎలగందుల వెంకటేష్, సహాయ కార్యదర్శిగా ఆవునూరి శ్రీనాథ్, కోశాధికారిగా జాలపు కొండల్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమావేశం ప్రకటించింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతామని చెప్పారు.....

## జై శ్రీమన్నారాయణ బృందం చే సామూహిక పారాయణం



**రాజపేట జనవరి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని జై శ్రీమన్నారాయణ భక్త బృందం మండల కేంద్రంలోని దేవాలయాలలో సామూహిక పారాయణం చేశారు. ప్రతి శనివారం రాత్రి మాదిరిగానే రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి (మఠం) ఆలయంలో దేవాలయ జీర్ణోద్ధరణ మండల పూజ సందర్భంగా గోవింద నామాలు, విష్ణు లలిత సహస్ర పారాయణాలు చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, జై శ్రీమన్నారాయణ భక్త బృందం, తదితరులు పాల్గొన్నారు....

## శివ సాయి రైస్ మిల్లు పై వస్తున్న ఆరోపణలు నిరాధారమైనవి




**సూర్యాపేట, జనవరి 11, (అఖండ భూమి న్యూస్):** శివ సాయి రైస్ మిల్ పై వస్తున్న ఆరోపణలు ఎలాంటి ఆధారం లేకుండా స్పష్టత లేకుండా కావాలని మాపై ఆరోపిస్తున్నారని మిల్లు నిర్వాహకులు మురళిధర్, శ్రీకాంత్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లా కేంద్రంలోని మీడియా మిత్రులతో మాట్లాడుతూ సూర్యాపేట శాంతినగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని శివ సాయి రైస్ మిల్లును 15 సంవత్సరాలకు లీజుకు తీసుకొని మిల్లు నిర్వహిస్తున్నామని మేము రైతులకు ఎలాంటి అప్పు లేమని ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మేము కొనుగోలు చేసి ప్రభుత్వానికి మా మిల్లు ద్వారా బకాయిలు చెల్లిస్తున్నామని కావాలనే మాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారన్నారు గతంలో మిర్యాలగూడలో, నేరేడుచర్లలో రైస్ మిల్లులలో అవకతవకలు కొనసాగించిన రాజేష్ అనే వ్యక్తి వారి దగ్గర మేము గుమస్తాలుగా ఉన్నామని గత కొన్ని సంవత్సరాల నుండి సొంతంగా మిల్లు నడుపుతున్నామని మా మిల్లు మంచిగా నడుస్తుందని ఓర్వ లేకనే మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మేము ధాన్యం పరంగా మిల్లు పరంగా ఎలాంటి అక్రమాలు చేసిన చట్టపరంగా ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోండని కానీ ఎలాంటి ఆధారం లేకుండా మాపై ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలని మీడియా మిత్రులతో వారు అన్నారు.

# 19న జరిగే నిరసన ప్రదర్శన, సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి

కరపత్రాల ఆవిష్కరణలో కోమటిరెడ్డి....



**మోటకొండూర్ జనవరి 11. (అఖండభూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అన్ని వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 19న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన ప్రదర్శన, బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని ఆరెగూడెం, గిరిబోయిన గూడెం, మేడికుంటపల్లి, మాటూరు గ్రామాలలో సిఐటియు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి, నిరసన ప్రదర్శన, బహిరంగ సభ సందర్భంగా ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మారబోయిన చిరంజీవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నివసిస్తూ సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జనవరి 19న దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేయాలని జాతీయ కమిటీలు ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన, సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలం నుండి గ్రామపంచాయతీ, అంగన్వాడి, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజనం కార్మికులు, వివో ఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్కావెంజర్స్, మిషన్ భగీరథ, భవన నిర్మాణ కార్మిక సంఘం, ట్రాన్స్పోర్ట్ కార్మికులు, హమాలీ సంఘం కార్మికులు, పరిశ్రమల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని 20 గ్రామపంచాయతీలకు గాను అనేక గ్రామాలలో సిఐటియు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని గ్రామాల సమన్వయ కమిటీల ఆధ్వర్యంలో కార్మికులు జనవరి 19న భువనగిరి జిల్లా కేంద్రానికి హాజరయ్యే విధంగా కార్యచరణ రూపొందించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్లు, విబిజీ రాంజీ చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ చట్టాలు అమల్లోకి వస్తే ప్రజలు పొందుతున్న హక్కులు, సౌకర్యాలు లేకుండా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమల యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా కార్మికులతో పని చేయించుకునే అవకాశం ఉందని చెప్పారు. కార్మికులపై మరింత నిర్బంధం పెంచి, పని ఒత్తిడి తీసుకు వస్తారని తెలిపారు. యాజమాన్యాల విధానాలను ప్రశ్నించిన వారికి నోటీసులు ఇచ్చి, ఉద్యోగం నుండి తీసివేసే అవకాశాలు నూతన లేబర్ కోడ్లలో పొందుపరిచారని వివరించారు. కార్మికులు కార్మిక సంఘాలు, ప్రాంతీయ తత్వం, రాజకీయాలకు అతీతంగా తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన లేబర్ కోడ్లతో స్కీం వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులపై పెద్ద ప్రమాదం పడే అవకాశం ఉందని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసి, కార్మికులు పొందుతున్న సౌకర్యాలను కాలరాసే విధంగా నూతన లేబర్ కోడ్లు రూపొందించారని అన్నారు. మండలంలో రానున్న కాలంలో ఉపాధి పనులు ప్రశ్నార్థకంగా మారుతాయని చెప్పారు. విద్యుత్ సవరణ బిల్లు ద్వారా దేశవ్యాప్తంగా విద్యుత్తును ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సవరణ చట్టం అమలు అయితే గ్రామాలలో రైతులు చేసిన కష్టం విద్యుత్ బిల్లులు చెల్లించడానికి సరిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ పెట్టుబడి, జీవనం కోసం అప్పులు చేయాల్సి ఉంటుందని జోష్యం చెప్పారు. రైతాంగం అప్పుల పాలై గతంలో తరహాలోనే ఆత్మహత్యలు చేసుకునే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విత్తన సవరణ బిల్లు ద్వారా విత్తనాల ధరలు మరింత పెరగనున్నాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో విత్తన ఉత్పత్తి కేంద్రాలపై కేంద్రం పెత్తనం చేయనున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రూపాయల రాయితీలను ఇచ్చిందని గుర్తు చేశారు. గత 11 సంవత్సరాల లో ఒక్కసారి కూడా రైతులకు కేంద్ర ప్రభుత్వం రుణమాఫీ చేయలేదని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలకు ప్రత్యేక బడ్జెట్లో నిధుల కోత విధిస్తూ, పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా వివక్ష ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కార్మికుల వేతనాలు పెంచకుండా, కార్మికులను బానిసలుగా చేస్తూ, రోజుకు 265 రూపాయల వేతనం నిర్ణయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ వేతనంతో ఒక్క వ్యక్తి కూడా బ్రతకలేని పరిస్థితి నేడు ఉందని అన్నారు. అలాంటి 265 రూపాయలతో ఒక కుటుంబం ఎలా బతుకుతుందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం సిఐటి జిల్లా నాయకులు కొల్లూరు ఆంజనేయులు, మండల నాయకులు వద్దే పోయిన మహేందర్, మారబోయిన అశోక్, కొల్లూరి రమేష్, శ్రీహరి, మారబోయిన యాదమ్మ, కొల్లూరి సుధాకర్, నాగరాజు, గిరిబోయిన పెద్దులు, ఇట్టబోయిన వసంత, కొల్లూరు మల్లేష్, పద్మ, మల్కయ్య, గణాలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# మహబూబ్‌నగర్ పట్టణానికి స్వర్ణయుగం ప్రారంభం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి







**మహబూబ్‌నగర్ జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** పట్టణానికి స్వర్ణయుగానికి నాంది పడిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ అధ్యక్షతన డీసీసీ కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆశావహులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ అందుతున్నాయని, అందుకే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన ఫలితాలు వచ్చాయని తెలిపారు. గత రెండు సంవత్సరాల కాలంలో మహబూబ్‌నగర్ పట్టణంలో రూ.2000 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. గత పదేళ్లలో మహబూబ్‌నగర్‌ను మున్సిపల్ కార్పొరేషన్‌గా మార్చే అవకాశం ఉన్నప్పటికీ, కొందరి అధికార దాహం కారణంగా పట్టణ అభివృద్ధి నిర్లక్ష్యం చేయబడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి ని ఒప్పించి మహబూబ్‌నగర్‌ను మున్సిపల్ కార్పొరేషన్‌గా మంజూరు చేయించుకున్నామని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదం, ప్రభుత్వ దృఢ సంకల్పంతో మహబూబ్‌నగర్ పట్టణానికి స్వర్ణయుగం ప్రారంభమైందని చెప్పారు. గత రెండు సంవత్సరాలుగా రూ.100 కోట్లతో పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధి పనులు, రూ.603 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, రూ.20 కోట్లతో ఎంవీఎస్ డిగ్రీ కళాశాల నిర్మాణం, రూ.220 కోట్లతో పట్టణానికి శాశ్వత వాటర్ సప్లై పరిష్కారం, రూ.400 కోట్లతో ఐఐఐటీ కళాశాల నిర్మాణం చేపట్టామని వివరించారు. అలాగే రూ.100 కోట్లతో పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, రూ.17 కోట్లతో పూలే--అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు, రూ.40 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మరియు హాస్టల్స్ అభివృద్ధి, రూ.200 కోట్లతో సమీకృత పాఠశాలల ఏర్పాటు, రూ.300 కోట్లతో బైపాస్ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించుకున్నామని తెలిపారు. మైనారిటీ సోదరులు ఎన్నో సంవత్సరాలుగా కోరుకుంటున్న భవనాల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ముఖ్యమంత్రి రూ.45 కోట్లను మంజూరు చేశారని గుర్తు చేశారు ఈ అభివృద్ధి పనులన్నీ ప్రజల దీర్ఘకాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేపట్టినవని, విద్య, మౌలిక సదుపాయాలు, నీరు, రహదారుల రంగాల్లో మహబూబ్‌నగర్ పట్టణాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 50 డివిజన్లకు మించిన స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని ముఖ్యమంత్రి కి మాట ఇచ్చామని తెలిపారు. అందుకే టికెట్ ఎవరికి కేటాయించినా నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా టికెట్ పొందిన అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల సంపూర్ణ ఆశీర్వాదంతో అభివృద్ధి ప్రయాణం ఎప్పటికీ ఆగదని, మహబూబ్‌నగర్ పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం నగరంలోని వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, చలువగాలి రాఘవేందర్, మారే పల్లి సురేందర్ రెడ్డి, సిజె బెనహర్, బురుజు సుధాకర్ రెడ్డి, అలీం, శాంతన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జి గోనెల శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలి, నాయకులు ఐఎన్టీయుసి రాములు యాదవ్, మైత్రి యాదయ్య, తఖి, జహీర్, అక్బర్, ఫైసల్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి ఎరుకల చెన్నప్ప కుటుంబానికి న్యాయం చేయండి

తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం మరియు అంబేద్కర్ సంఘం డిమాండ్.

**గండీడ్. జనవరి 11. (అఖండ భూమి న్యూస్ ):** గండీడ్ మండల కేంద్రము లో ఎరుకల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, సంక్షేమ పథకాల అమలు, అధికారుల వేధింపులు, వివక్ష మొదలగు అంశాల గురించి తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొన్నకల్ ఎలుసరి కృష్ణయ్య ఏకలవ్య మరియు ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య పలు అంశాలపై విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఎరుకల ప్రజలు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక తాతల కాలం నుండి అనేక కుటుంబాలు పందుల పెంపకం మీద ఆధార పడి కుటుంబ పోషణ చేసుకుంటూ జీవిస్తున్నారు. అట్టి విషయం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత పేరుతో పందుల్ని చంపడం, తీసివేయడం, దాడులకు పాల్పడడము లాంటి చర్యలు చేపడుతున్నారు. కానీ రాష్ట్ర హైకోర్టు, మానవ హక్కుల కమిషన్, మున్సిపల్ అడ్మినస్ట్రేషన్ లాంటి సంస్థలు పందుల పెంపకం మీద ఆధార పడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించి, షెడ్డు నిర్మించి, నీటి వసతి కల్పించి ఆహార వసతి కల్పించి గ్రామాల నుండి తీసివేయాలి అని ఆదేశాలు జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయకుండా వేధింపులకు గురి చేయడం, దాడులకు పాల్పడడము చేయడం మంచిది కాదని మేము హెచ్చరిస్తూ, నిరుపేద ఎరుకల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు , నాయకులు కృషి చేయాలని కోరుతున్నాము. ఇట్టి కార్యక్రమంలో కప్లాపూర్ మాజీ ఎంపిటిసి ముశ్రీఫ ఆశన్న,అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, గండీడ్ గ్రామ ఉపసర్పంచ్ గుముడాల చెన్నయ్య , మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నబాద్ వెంకటయ్య,తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుసరి తిరుమలేశు, వికారాబాద్ జిల్లా పరిగి సీనియర్ నాయకులు మాన్పా డ్ బసప్ప, రాములు, సాళ్వా యాదయ్య, శ్రీనివాస్, స్థానిక తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం మండల



అధ్యక్షుడు ముద్దని చెన్నప్ప, ముద్దని చేంద్రయ్య, అడ్డాకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలుసరి రామస్వామి, బోగారం శ్రీను, మాన్పాటి రామకృష్ణ, సాయులు, భక్తిమల్ల లక్షమయ్యలి, దళిత గిరిజన, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కుమ్మరలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

కుమ్మర సంఘం నాయకుల పిలుపు...





**వలిగొండ జనవరి 11. (అఖండభూమి న్యూస్):** కుమ్మర్లు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గణేష్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన కుమ్మర్ల సర్వసభ్య సమావేశం బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ త్వరలో జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభకు కుమ్మర్లు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వృత్తిదారుల విభాగం ప్రధాన కార్యదర్శి గంగాధరి జంగయ్య, జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ లు మాట్లాడుతూ జిల్లాలో గ్రామ కమిటీలు ఏర్పాటు అయిందని అన్నారు. మండల స్థాయి సమావేశాలు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్పల్లి ప్రవీణ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా కమిటీలు ఏర్పాటు చేసి, భారీ బహిరంగ సభను నిర్వహించి, కుమ్మర్ల హక్కులు, ప్రయోజనాలు సాధించేలా కృషి చేస్తామని పిలుపునిచ్చారు. ముందుగా బస్టాండ్ నుంచి ర్యాలీగా ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో మట్టి పాత్రలో వాడండి, ఆరోగ్యంగా ఉండండి. ప్లాస్టిక్ వద్దు, మట్టి పాత్రలే ముద్దు. మానవాళికి ఆదర్శం కుమ్మర్లు అనే నినాదాలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి తాడూరు ఆంజనేయులు, అసోసియేషన్ అధ్యక్షులు తాడూరు వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు లింగయ్య, గంగాధరి శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు దొమ్మాటి మహేష్, కార్యదర్శులు తాడూరు గణేష్, జివిలికపల్లి మీటర్ స్వామి, సహాయ కార్యదర్శులు బొడ్డుపల్లి సైదులు, అల్లం దుర్గం రమేష్, శనిగరపు పాండు, గంగాధరి దయాకర్, ప్రచార కార్యదర్శి గుమ్మడిపల్లి భాస్కర్, న్యాయవిభాగం నాయకులు తాడూరి బాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం వలిగొండ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బొడ్డుపల్లి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా ఆరూరి వెంకటేశం, కోశాధికారగా నానంచర్ల ఆంజనేయులు, గౌరవ సలహాదారులుగా గంగాధర బిక్షపతి, పట్టణ అధ్యక్షులుగా పాలేరుల మహేష్, ఉపాధ్యక్షులుగా నానాంచర్ల వెంకటేష్, మండల నాయకులు, మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి కృష్ణ, మాసంపల్లి షెట్టయ్య, నూతన సర్పంచులు తాడూరి లలితా లింగస్వామి, మాసంపల్లి తిరుమలేష్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు....

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే ఏకైక మార్గాలు

ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టులే...

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జహంగీర్....

**భువనగిరి జనవరి 11. (అఖండభూమి న్యూస్):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే ఏకైక మార్గమని, సమస్యల పరిష్కారం కోసం పోరాటాల ఏకైక మార్గం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశం (పిక్నిక్) ను గ్రామ శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేశం అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది మార్క్సిస్టులేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రపంచమంతా శాస్త్రీయంగా అభివృద్ధి చెందుతుంటే మనదేశంలో మాత్రం బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం మతతత్వానికి, మూఢాచారాలకు పెద్ద పీత వేస్తుందని ఆరోపించారు. సమాజంలో సామాజిక అసమానతలు, మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సోషలిస్టు దేశాలలో



ఎర్రజెండా పాలనతో ఆకలి, దారిథ్యం, దోపిడి, అలచివేత లేకుండా ప్రజలందరికీ విద్య, ఉద్యోగం, ఉపాధి అందించడానికి కృషి చేస్తున్నాయని చెప్పారు. బిజెపి పాలనలో మాత్రం కులాలు, మతాల పేరిట విద్వేషాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం సామాన్య ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలిపోయిందని అన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ, ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో నూతనంగా గెలిచిన సర్పంచులు గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చేయాలన్న, గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి తగిన నిధులు కేటాయించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ, జిల్లా నాయకులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి, చీమల కొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, కొండమడుగు నాగమణి, సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచులు డాక్టర్ బొల్లెపల్లి కుమార్, గునుగుంట్ల కల్పన, ఏదునూరి ప్రేమలత, సర్పంచ్ రాయపురం సురేష్, సిపిఎం మండల నాయకులు అబ్దుల్లాపురం వెంకటేష్, బొల్లెపల్లి లీల, నాయకులు ఎండి జహంగీర్, కడారి కృష్ణ, స్వామి, మల్లేష్, కిషన్, పాండు, బాల మల్లేష్, బాలరాజు, కళ్యాణి, జ్యోతి, హేమలత, కావ్య, ప్రీతి, నజీమా, తదితరులు పాల్గొన్నారు...

# బ్రిటిష్ వారిపై వడ్డే ఓబన్న పోరాటం స్ఫూర్తిదాయకం



సామాజికవేత్త ఒ బీసీ సంఘం నేత

డాక్టర్ డి.నాగన్న

ఏపీ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు

ఓర్సు రామసుబ్బయ్య

**వర్షం న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు:** బ్రిటిష్ వారిపై వడ్డె ఓబన్న పోరాటం స్ఫూర్తిదాయకమని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ డి.నాగన్న, ఏపీ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఓర్సు రామసుబ్బయ్య అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని, బీసీ సంఘం కార్యాలయంలో రేనాటి వీరుడు, తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏపీ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఓర్సు రామసుబ్బయ్య, ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగుల తిమ్మయ్య, ఏపీ వడ్డెర యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు మౌలాలి, సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు ఒ సామాజిక వేత్త డాక్టర్ డి.నాగన్న, రామకృష్ణ, వీరన్న, వెంకటస్వామి గౌడ్, ఈ.శివన్న గౌడ్, రమణ, శివ తదితరులు వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, వడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు ఒ సామజిక వేత్త డాక్టర్ డి.నాగన్న మాట్లాడుతూ రేనాటి వీరుడు, తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న స్ఫూర్తిని బీసీలు ఆదర్శంగా తీసుకొని తమ హక్కుల కోసం ఉద్యమించాలని అన్నారు. బీసీలు సంఘటితమై అందులోని కులాల హక్కులు ఐక్యమత్యంతో సాధించుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి బీసీలు బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏపీ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఓర్సు రామసుబ్బయ్య మాట్లాడుతూ వడ్డె ఓబన్న 1807, జనవరి-11న నంద్యాల జిల్లాలోని, సంజామల ప్రాంతంలో రేనాటి గడ్డపై జన్మించారని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి సైన్యానికి సైన్యాధ్యక్షునిగా ఉంటూ రైతు బట్వారీ వ్యవస్థపై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసి వీరమరణం పొందారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న బోయలను, చెంచులను, అణగారిన వర్గాలను సమన్వయం చేసుకొని బ్రిటీష్ పాలకులపై పోరాటాల చేసి ధీటుగా బదులిచ్చిన వీరుడని కొనియాడారు. వడ్డె ఓబన్నను ఆదర్శంగా తీసుకొని వడ్డెరులు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలని సూచించారు. అంతేకాకుండా స్వాతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న జీవిత చరిత్రను ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరారు. వడ్డెరులు ఐక్యమత్యంతో మెలగాలని, వడ్డె ఓబన్న విగ్రహాలను ప్రధాన కూడళ్ళలో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు చంద్రగిరి మల్లేష్, పల్లపు హుశేనయ్య, బీసీ సంఘం నాయకులు లక్ష్మణ్ సింగ్, శ్రీహరి, పెద్దన్న, శ్రీరామ్, శివపాములేటి, వెంకటేశ్వర నాయక్, ఆత్మకూరు డివిజనల్ ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దూదేకుల మీరాసాహెబ్, మరాఠి సంఘం జిల్లా అధ్యక్షులు రేకంధర్ సాయికృష్ణ, వైసీపీ నాయకులు మాబాష, తదితరులు పాల్గొన్నారు.

# పండుగకు ఊరెళుతున్నారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి

విలువైన వస్తువుల జరభద్రం..

సీసీ కెమెరాలను పెట్టుకోగలరు..

ఇంటిపై నిఘా ఎప్పటికప్పుడు సీసీ కెమెరాతో చూసుకోవాలి..

సీసీ కెమెరాలు ఏమైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలి..

సోషల్ మీడియాలో స్టేటస్ లో పోస్ట్ చేయొద్దు..

ఖరీదైన వస్తువులు బ్యాంక్ లాకర్ లో పెట్టుకోవాలి..

ఎస్సై నాగన్న

**దేవరకద్ర జనవరి 11 అఖండ భూమి న్యూస్:** జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సెలవులకు ఊరు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని ఎస్సై నాగన్న కోరారు. ఆదివారం అఖండ భూమి న్యూస్ తో మాట్లాడుతూ వివిధ గ్రామాలతో పాటు పట్టణలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రా మాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తప్పకుండా పాటించాలని ఎస్సై నాగన్న, ప్రజలకు ముందస్తుగానే సూచించారు. ప్రజలకు సూచనలు చేస్తూ జిల్లా పోలీస్ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకొని పట్టణంతో పాటు మండలంలోని వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, ఒంటరిగా ఉన్న ఇళ్ల పరిసరాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి, అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**విలువైన వస్తువులు జరభద్రం..**

ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటి వాటిని ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్ లో భద్రపరచాలని ప్రజలకు సూచించారు.అలాగే పొరు గువారికి, గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడంతో పాటు, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్ కు ముందుగానే తెలపడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని ప్రజలకుఆయన తెలిపారు.

**ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల పనితీరు చెక్ చేసుకోండి..**

గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో సరైన వీధి లైటింగ్ ఉండేలా ప్రజలు చూసుకోవాలని, సీసీటీవీ కెమెరాలు ఉన్నవారు అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలనిఆయన సూచించారు. అపరిచిత వ్యక్తులు ఇళ్ల చుట్టూ తిరుగుతూ సమాచారం సేకరిస్తున్నట్లు అనిపిస్తే వెంటనే 100 పోలీసులకు సమాచారం ఇవ్వాలనిఆయన కోరారు.



**అత్యవసర పరిస్థితుల్లో 100కు సమాచారం ఇవ్వాలి..**

సంక్రాంతి పండుగల సమయంలో పోలీస్ శాఖ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏవైనా అత్యవసర పరిస్థితులు, లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ప్రజల అప్రమత్తత, పోలీస్ శాఖ సహకారంతోనే మండల వ్యాప్తంగా నేర రహిత వాతావరణంలో శాంతియుతంగా, సురక్షితంగా సంక్రాంతి పండుగలను జరుపుకోవాలని ఆయన ప్రజలకు సూచించడం జరిగింది.

## దేవరకద్ర మున్సిపాలిటీకి సొంత భవనం ఏర్పాటు చేయండి

సీఎం ను కోరిన ఎమ్మెల్యే



**దేవరకద్ర జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** దేవరకద్ర మున్సిపాలిటీకి కొత్త భవనాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి శనివారం రాత్రి హైదరాబాద్లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. అలాగే నూతనంగా మున్సిపాలిగా ఏర్పాటు అయిన మున్సిపాలిటీకి అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. అందుకు సీఎం స్పందిస్తూ మున్సిపాలిటీలో కొత్త భవనం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.తదుపరి ముఖ్యమంత్రిని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే అంట కౌ కుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాజముద్రతో కొత్త పట్టాదార పాస్ పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా

రౌతులపూడి మండలంలో పలు గ్రామాలు పర్యటించిన ఎమ్మెల్యే







**రౌతులపూడి (అఖండభూమి న్యూస్ జనవరి 10 ):** రౌతులపూడి మండలం, బలరాంపురం గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల యొక్క పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ ముద్రించి ఇవ్వడంతో అనేక విమర్శలు వచ్చాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల బొమ్మలు తొలగించి ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తామని మా అధినాయకుడు చంద్రబాబు నాయుడు చెప్పారని, అన్నమాట ప్రకారం జగన్ బొమ్మ తొలగించి ప్రభుత్వ రాజముద్రతో రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎన్డీయే కూటమి శ్రేణులు అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## భజన బృందం సభ్యులకు అల్పాహారం ఏర్పాటు



**దేవరకద్ర జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** దేవరకద్ర మండల కేంద్రంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు తెల్లవారుజామున ఈశ్వర వీరప్పయ్య స్వామి భజన మండలి సభ్యుల కు గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణులు ఆలయ ప్రాంగణం వద్ద ఆదివారము అల్పారాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నాగేషు, మైబు, చెన్నయ్య, శేఖర్, రమేష్ గౌడ్, కృష్ణయ్య, రఘు, చంద్రశేఖ ర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బి.ఆర్.ఎస్ పార్టీ సర్పంచులను సన్మానం చేయనున్న కేటీఆర్



**దేవరకద్ర జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచులకు వార్డు మెంబర్లకు ఈనెల 12న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లా కేంద్రంలో సన్మానం చేయడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లను సన్మానించనున్నర ఆయన చెప్పారు. ఉదయం 9 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చేరుకుంటారు అని ఆయన తెలిపారు.జిల్లా కేంద్రంలో పిస్తా హౌస్ నుండి ఎంబిసి గ్రౌండ్ వరకు రోడ్ షో,బైక్ ర్యాలీ ఉంటుంది.అనంతరం ఎంబిసి చర్చ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సభ లో పాల్గొంటారు అని ఆయన చెప్పారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా గెలిచిన నూతన సర్పంచ్ లను సన్మానిస్తారు. దేవరకద్ర నియోజకవర్గం బీఆర్ఎస్ సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్ లు,సర్పంచ్ ,వార్డు సభ్యులుగా పోటీ చేసిన అభ్యర్థులు, దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు,నాయకులు,విద్యార్థి విభాగం,సోషల్ మీడియా కార్యకర్తలు, హాజరుకావాలని ఆయన కోరుతున్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన క్యామ





**హైదరాబాద్ జనవరి 11.(అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్ కు చెందిన బీరలింగేశ్వర సేన (కురుమ సంఘం) ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను కురుమ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేషంతో కలిసి కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెల గూడెంలో రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఆద్వర్యంలో ముద్రించిన నూతన క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ముఖ్యమంత్రి సహాయ నిధి, కల్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల





**యాదగిరిగుట్ట జనవరి 11. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఎందరో పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించి, ప్రాణాలను కాపాడిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యలయంలో ఆయన ముఖ్యమంత్రి సహాయనిది, కల్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన సుమారు 200 మందికి ముఖ్యమంత్రి సహాయ అనేది పథకం చెక్కులు, 100 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం, కల్యాణ లక్ష్మీ వంటి పథకాల ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వ పథకాలు పేద, కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కీలకంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా అందుతున్న ఆర్థిక సాయం వల్ల ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వేధింపులు తగ్గుతున్నాయని చెప్పారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు స్వీకరించే యువతులకు ఇది పెళ్లిళ్ల ఖర్చులు, కుటుంబ పరిరక్షణకు చాలా ఉపకారపడుతుందని తెలిపారు. పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అయిలయ్య....



**యాదగిరిగుట్ట జనవరి 11.(అఖండభూమి న్యూస్):** స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న పోరాటస్ఫూర్తితో నేడు దేశంలో కులాలు, మతాల ఆధారంగా నిర్వహిస్తున్న రాజకీయాలను తిప్పికొట్టేందుకు దేశ యువత, ప్రజలు ముందుకు రావాలని ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న సమాజ హితానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## కిడ్నీ బాధితుడికి బీర్ల ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల....



**యాదగిరిగుట్ట జనవరి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని మురిపిరాల గ్రామానికి చెందిన శ్రీను కిడ్నీ సంబంధిత వ్యాధితో తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన చికిత్స చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య స్పందించి, బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీనుకు డయాలిసిస్ చికిత్స కోసం రూ.50,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సహాయం వల్ల బాధిత కుటుంబానికి కొంత ఉపశమనం కలుగుతుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి శ్రీను విషయాన్ని తెలిపి శ్రీనుకు మరో అదనంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. బీర్ల అయిలయ్య మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఇలాంటి సహాయాలు అందించడం అభినందనీయమని స్థానికులు అన్నారు. ఆయన చేస్తున్న సేవా దృక్పథన్ని కొనియాడారు....

## డిటిడిసి కొరియర్ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ అయిలయ్య





**యాదగిరిగుట్ట జనవరి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిటిడిసి కొరియర్ కార్యాలయాన్ని ఆదివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆధునిక కొరియర్, లాజిస్టిక్ సేవలు అందుబాటులోకి రావడం వలన వ్యాపారులు, యువత, సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు. స్థానిక వ్యాపారాలు విస్తరించేందుకు, ఆన్‌లైన్ వాణిజ్యానికి ఈ సేవలు దోహదపడతాయని తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణం అభివృద్ధి దిశగా మరిన్ని సేవా సంస్థలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిటిడిసి నిర్వాహకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## చిన్న మేడారం సమ్మక్క--సారాలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే అయిలయ్య....



**యాదగిరిగుట్ట జనవరి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని కుర్రారం గ్రామంలోని చిన్న మేడారంలో నిర్వహించనున్న శ్రీ సమ్మక్క--సారాలమ్మ జాతర సందర్భంగా ముద్రించిన గోడప్రతులను ఆదివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క--సారాలమ్మ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహత్తర పండుగ అని అన్నారు. జాతరను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ప్రభుత్వం తరపున జాతర నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.....

# అవోపా అభివృద్ధికి కృషి చేస్తాం





-ఫిబ్రవరి 1న ఆర్యవైశ్య వివాహ పరిచయ వేదిక..

-ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు టీజీ వెంకటేష్..



**దేవరకద్ర జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** అవోపా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం మాజీ మంత్రివర్యులు టీజీ వెంకటేష్ సూచించారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి గార్డెన్లో ఆర్యవైశ్య వివాహ పరిచయ వేదిక కరపత్రం విడుదల కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు టీజీ వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలోని ఆర్యవైశ్యులు అందరూ భారీ ఎత్తున మాజీ మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు మాట్లాడుతూ పాలమూరు జిల్లా అవోపా ఆధ్వర్యంలో ఆర్యవైశ్య వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని చేపట్టడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్రంలో అవోపా ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలను చేపడుతున్న అవోపా లో చేరెందుకు యువత ముందుకు రావాలని సూచించారు. ఈ వివాహ పరిచయ వేదికను ఫిబ్రవరి 1న జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్లో నిర్వహిస్తున్నారని ఆసక్తి ఉన్న వధూవరులు ఆన్లైన్ మరియు ఆఫ్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పరిచయ వేదికలో దరఖాస్తు చేసుకునే వారికి వధువుకు 18 ఏళ్ళు, సంవత్సరాలు వరుడుకు 21 ఏళ్లు నిండి ఉండాలని సూచించారు. వివాహ పరిచయ వేదికలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు ,ఆఝుజశీజ్ఞుఎఎఅతీ.షీఎ వెబ్సైట్ ద్వారా తమ వివరాలను నమోదు చేసి రూ 500 ఫీజును చెల్లించాలని సూచించారు. అనంతరం ఆర్యవైశ్యుల సమక్షంలో వివాహ పరిచయ వేదిక కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అవోపా అధ్యక్షులు మలిపెద్ది శంకర్, జిల్లా అవోపా పాపి శెట్టి మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి భాస్కర్ కోశాధికారి నర్సింలు ఉపాధ్యక్షులు చెరుకుపల్లి రాజేశ్వర్ సంఘం సభ్యులు గూండా వెంకటేష్ చక్రధర్ గుప్త ప్రమోద్ కుమార్ తలకొండ సూర్యనారాయణ కన్నయ్య మిర్యాల వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయాన్నే ఈ 3 లక్షణాలు కనిపిస్తున్నాయా..?

# వామ్మో.. పెను ప్రమాదంలో పడుతున్నట్లే..

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం అనేది ఒక సాధారణ సమస్య.. అయితే దాని లక్షణాలు చాలా బాధాకరంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, నడుము దిగువ భాగంలో లేదా పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, అవరోధం, వాంతులు, వికారం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో, దాని కొన్ని లక్షణాలు ఉదయం కూడా కనిపిస్తాయి, వీటిని పొరపాటున కూడా విస్మరించకూడదు. శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో.. మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. ఇవి ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి.. రక్తాన్ని ఫిల్టర్ చేయడం ద్వారా శరీరం నుండి విషాన్ని తొలగించడంలో మూత్రపిండాలు సహాయపడతాయి. కానీ కొన్నిసార్లు కొన్ని రసాయనాలు పేరుకుపోవడం వల్ల, చిన్న స్ఫటికాలు ఏర్పడటం.. అంటే మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.. ఇది చాలా తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. మూత్రపిండాలలో రాయి ఉన్నప్పుడు, దాని లక్షణాలు మన శరీరంపై కనిపిస్తాయి. ముఖ్యంగా ఉదయం, మన శరీరం మూత్రపిండాల్లో రాళ్లకు సంబంధించిన అనేక లక్షణాలను చూపుతుంది. అయితే.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే.. ఉదయం పూట కొన్ని లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఎక్కువగా కనిపించే 3 లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..

**ఉదయం నిద్ర లేచినప్పుడు తీవ్రమైన వెన్ను నొప్పి లేదా నడుము నొప్పి..**

మూత్రపిండాల్లో రాళ్లకు అత్యంత సాధారణమైన.. ప్రారంభ లక్షణం నడుము లేదా వీపులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి. సాధారణంగా ఈ నొప్పి ఒక వైపు, కుడి లేదా ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది.. కొన్నిసార్లు ఇది కడుపు నుంచి తొడల వరకు వ్యాపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే ఈ నొప్పి ఎక్కువగా అనిపిస్తుంది, ఎందుకంటే ఉదయం శరీరం చాలా సేపు ఒకే స్థితిలో ఉంటుంది.. మూత్రాశయం నిండి ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎంతగా అంటే ఆ వ్యక్తికి త్వరగా ఉపశమనం లభించదు..

**ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం**

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం అనిపించవచ్చు. మూత్రపిండాల్లో రాయి మూత్ర నాళంలో ఇరుక్కుపోయినప్పుడు ఇది జరుగుతుంది. దీనివల్ల మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు తీవ్రమైన మంట, అడపాదడపా మూత్ర విసర్జన లేదా మూత్రాశయాన్ని పూర్తిగా ఖాళీ చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, కొన్నిసార్లు మూత్రంలో స్వల్ప రక్తం లేదా దుర్వాసన రావచ్చు. దీనివల్ల ఇన్ఫెక్షన్ కూడా రావచ్చు. మీరు రోజూ ఇలాంటి సమస్యను ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించడం**



ఉదయం, కిడ్నీలో రాళ్ల కారణంగా వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించవచ్చు. కిడ్నీలో రాళ్లు శరీర డీటాక్స్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.. దీని కారణంగా ఉదయం నిద్రలేచిన వెంటనే వాంతులు లేదా వికారం అనిపిస్తుంది. ఇది సాధారణంగా నొప్పి లేదా ఇతర లక్షణాలతో జరుగుతుంది. చాలా మందికి శరీరంలో తల తిరగడం, అలసట, భారంగా అనిపించవచ్చు.

**ఇలా అనిపిస్తే ఏమి చేయాలి..**

ఇది సాధారణమే కావచ్చు. కానీ మీరు తెల్లవారుజామున 2 నుండి 3 రోజులు నిరంతరం అలాంటి లక్షణాలను చూస్తుంటే, దానిని విస్మరించవద్దు. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోండి. వారు చెప్పిన సలహాలు సూచనలను పాటించండి..

# థైరాయిడ్ రోగులు తప్పక తీసుకోవల్సిన ఆహారాలు ఇవే..!




థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది.. థైరాయిడ్.. ఇదొక ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్య. సకాలంలో గుర్తిస్తే వైద్యపరంగా చికిత్స చేయవచ్చు. కానీ ఆలసత్వం చేస్తే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం లేకపోలేదు. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి.

థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది 6 ఆహారాలు తప్పక తీసుకోవాలి..

**థైరాయిడ్ ఉన్నవారు ఏమి తినాలి?**

**సాల్టెడ్ నట్స్**

బ్రెజిల్ నట్స్, మకాడమియా నట్స్, హాజెల్ నట్స్.. వీటిల్లో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి రోజంతా స్నాక్స్ మాదిరి ప్యాకెట్‌లో నిల్వ చేసి.. అప్పుడప్పుడు తీసుకోవచ్చు.

**కాల్చిన చేపలు**

చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్ఫ్లమేటర్ తగ్గించడంలో సహాయపడతాయి. కాల్చిన సాల్మన్, కాడ్, సీ బాస్, హాడాక్, పెర్చ్‌లను భోజనంలో తినవచ్చు. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. రోడ్డు ఇంజనీర్ అరెస్ట్! స్టార్టప్ కంపెనీలో %జనూ%గా 'శునకం' నియామకం.. సీటు కూడా కావాలట!

**పాల ఉత్పత్తులు**

పెరుగు, ఐస్ క్రీం, పాలు వంటి పాల ఉత్పత్తులలో మంచి మొత్తంలో అయోడిన్ ఉంటుంది. థైరాయిడ్ గ్రంథులు పెరగకుండా నిరోధించడానికి అయోడిన్ అవసరం.

**గుడ్లుజి**

గుడ్లలో సెలీనియం, అయోడిన్ రెండూ మంచి మొత్తంలో ఉంటాయి. గరిష్ట ఆరోగ్య ప్రయోజనాల కోసం మొత్తం గుడ్డును తీసుకోవడం మంచిది. ఎందుకంటే పచ్చసొనలో ఎక్కువ పోషకాలు ఉంటాయి.

**క్యాబేజీ, బ్రోకలీ**

బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, చైనీస్ క్యాబేజీ వంటి మొదలైన కూరగాయలు థైరాయిడ్ సమతుల్యతకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**పండ్లు**

థైరాయిడ్‌ను సమతుల్యంగా ఉంచడానికి అయోడిన్‌తో పాటు సెలీనియం, విటమిన్ డి కూడా అవసరం. దీనితో పాటు పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కూడా చాలా ముఖ్యమైనవి. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## చికెన్ బిర్యానీ ఇష్టమా.. లేజీ గర్ల్ రెసిపీని ట్రై చేయండి.. తక్కువ సమయంలోనే రెడీ..



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే తయారవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు . కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఈ రుచికరమైన బిర్యానీని ఆస్వాదించవచ్చు వంటగదిలో గంటల తరబడి గడపడం ఇష్టపడని వారిలో మీరు కూడా ఒకరా? అయినా సరే బిర్యానీ తినడం అంటే ఇష్టమా.. అయితే ఇది మీ కోసమే.. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే సిద్ధమవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ టేస్టీ టేస్టీ బిర్యనీని హ్యాపీగా ఆస్వాదించవచ్చు. ఈ వైరల్ అవుతున్న వీడియో ప్రకారం ఈ చికెన్ బిర్యానీ రెసిపీ ఆరుగురికి సరిపోతుంది. కనుక బిర్యానీ తినాలనిపిస్తే ఈ చికెన్ బిర్యనీని ట్రై చేయండి.. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఈ బిర్యానీ రుచిని ఆనందించండి.

**చికెన్ బిర్యానీకి కావలసిన పదార్థాలు:**

చికెన్ బ్రెస్ట్- 2 వర్కింగ్ ఉమెన్ కోసమే ఈ సింపుల్ టిప్స్ .. ఈజీగా వంట చేసుకోండి.. లేటుగా అయినా లేటెస్ట్‌గా.. అరుదైన ఆ అతిథులను చూసేందుకు క్యూ..! ఎక్కువ సేపు కూర్చుంటున్నారా ఎన్ని వ్యాధులకు వెల్కమ్ చెబుతున్నారా ఈ యోగాసనాలతో వెర్టిగో (తలతిరగడం) సమస్యకు చెక్ పెట్టండి.. బాస్మతి బియ్యం- 3 కప్పులు బంగాళాదుంప- 2 టమోటా- 2 అల్లం-వెల్లుల్లి పేస్ట్- 1 టేబుల్ స్పూన పచ్చి మిరపకాయలు- 5 బిర్యానీ మసాలా (మీకు నచ్చినది)- 1 ప్యాకెట ఉప్పు- రుచికి సరిపడా కారం- 1 స్పూన్ పసుపు 1/2 స్పూన్ దాల్చిన చెక్క- కొంచెం యాలకులు- 4 వెన్న- 1 టేబుల్ స్పూన పెరుగు- 2 టేబుల్ స్పూన్ పుదీనా- కొంచెం కొత్తిమీర- కట్ట వేయించిన ఉల్లిపాయలు- 1 కప్పు మసాలా దినుసులు- 1 టేబుల్ స్పూన్ బిర్యానీ ఆకు- 1

**తయారీ విధానం:**

1. ముందుగా ఉల్లిపాయలను సన్నగా నిలువుగా కోసి.. అవి క్రిస్పీగా, ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించి పక్కన పెట్టుకోండి.
2. ఇప్పుడు బియ్యాన్ని శుభ్రంగా కడిగి.. మసాలా దినులుసులు, బిర్యానీ ఆకు వేసి నానబెట్టండి. తర్వాత చికెన్ బ్రెస్ట్, బంగాళాదుంపలు ,టమోటాలను ముక్కలుగా కోయండి.
3. మందపాటి పాన్ తీసుకుని స్టవ్ మీద పెట్టి దానిపై నూనె రాసి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, మిరపకాయలు వేసి, టమోటాలు వేసి మెత్తబడే వరకు వేయించాలి.
4. ఇప్పుడు చి ె న్ ,



బంగాళాదుంపలు, పెరుగు, బిర్యానీ మసాలా, సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు వేసి బాగా కలిపి కనీసం 15 నిమిషాలు వేయించాలి. ఇలా చేయడం వలన పదార్థాలు పూర్తిగా కలిసిపోతాయి.

5. ఇప్పుడు మరిగించిన బియ్యం మీద బిర్యానీ మసాలా చల్లి వేడి నీరు పోసి బియ్యం 80 శాతం ఉడికిన తర్వాత దింపేయ్యండి.
6. ఇప్పుడు పాన్ లో చికెన్ టొమాటో మసాలా మిశ్రమం వేసి పచ్చి మిరపకాయలు, వేయించిన ఉల్లిపాయల ముక్కలు చల్లి.. పైన ఉడికించిన అన్నం వేయండి.
7. ఆపై ఈ మిశ్రమంపై బిర్యానీ మసాలా, ఫుడ్ కలర్, వెన్న మిశ్రమాన్ని వేసి దానిమీద బటర్ పేపర్ వేసి కవర్ చేయండి. దాదాపు 15 నిమిషాలు ఉడికించండి. అంతే సింపుల్ గా చికెన్ బిర్యానీ రెడీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా యూజర్స్ ని ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. ముఖ్యంగా బిర్యానీ లవర్స్ ని తెగ ఆకట్టుకుంటుంది



## మీరూ మామిడి పండు తిన్నాక టెంక పడేస్తున్నారా? ఆగండాగండీ..

పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ మామిడి పండ్లు తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. మామిడి పండ్లలో రాజు. పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ దీన్ని తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం మామిడి పండు విత్తనాలను ఆరోగ్యానికి ప్రభావవంతమైన మూలికగా భావిస్తున్నారు. ఆరోగ్యానికి ఈ విత్తనాలు ఎలా ఉపయోగపడతాయో ఇక్కడ తెలుసుకుందాం.. మనం సాధారణంగా మామిడి గుజ్జును తినేసి, దాని టెంకను పారేస్తాం. కానీ దాని నుంచి తయారుచేసిన పొడికి చాలా వ్యాధులను నయం చేసే శక్తి ఉందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే వీటిని చెత్తబుట్టలో వేసే ముందు కాస్త ఆలోచించడం మంచిది. మామిడి పండు లోపల ఉండే విత్తనం ఎండబెట్టి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, అధిక రక్తపోటు ప్రమాదం తగ్గుతుంది. మామిడి పొడిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. ఇది మధుమేహంతో బాధపడేవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మామిడి పొడిలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వైరస్లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. మామిడి పొడిలోని క్రియాశీల సమ్మేళనాలు కాలేయాన్ని శుభ్రపరుస్తాయి. దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫలితంగా కాలేయం మరింత శక్తివంతంగా పనిచేస్తుంది. వ్యర్థాలను సులభంగా తొలగిస్తుంది. మామిడి పొడిలో కాల్షియం, భాస్వరం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ఖనిజాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఈ పొడి పిల్లలతో పాటు పెద్దల అభివృద్ధికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పొడి శరీరంలో మంటను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటుందని పరిశోధనల్లో తేలింది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి మామిడి విత్తనాల పొడి ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పొడిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఈ పొడిలోని ఫైబర్ కంటెంట్ అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మామిడి పొడి నుంచి తీసిన నూనె చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఇది పొడి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇందులో తేనె లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయడం వల్ల చర్మం కాంతివంతంగా ఉంటుంది.

# ఘనంగా కలశ పూజ



**దేవరకద్ర జనవరి 11 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామంలో ఆదివారం కోళ్ల శేఖర్ గృహంలో జంగం పరమేష్ శాస్త్రి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కలశ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సక్కెరి రామాంజనేయులు, ఉప సర్పంచ్ పింజరి మోహన్, భక్తిశ్రద్ధలతో శివలింగానికి పూజలు చేశారు. తదుపరి వాళ్ళని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కుర్వరాములు,గురు బీరప్ప,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.